# ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమం చరిత్ర

# (1917 నుండి 2020 వరకు)



జననం : 21-1-1895 మహాసమాధి: 10-6-1982

శ్రీ శాంతి ఆశ్రమ వ్యవస్థాపకులు

## బ్రహ్మలీన పరమ పూజ్యశ్రీ స్వామి ఓంకార్

### ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమము

శ్రీ శాంతి ఆశ్రమం - 533 446

# ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమం చరిత్ర

**(1917 నుండి 2020 వరకు)**

ప్రథమ ముద్రణ : 21-1-2021

**(పూజ్యశ్రీ ఓంకార్‌స్వామీజీ 127వ జన్మదిన కానుక)**

కాపీలు : 1000

సర్వహక్కులు : **శ్రీ శాంతి ఆశ్రమము**

**ప్రచురణ :**

**ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమము**

**శాంతి ఆశ్రమం పోస్టు - 533 446**

**(వయా) శంఖవరం**

**తూ॥గో॥జిల్లా. ఆంధ్రప్రదేశ్**

**ఫోన్ : 7382009962**

email:srisanthiashram@gmail.com
website : srisantiashram.org.in

**ముద్రణ:**
**శ్రీ వరాహలక్ష్మీ నరసింహ ఆఫ్‌సెట్ ప్రింటర్స్,**
**రాజమహేంద్రవరం**

## కృతజ్ఞతాభివందనములు

**శ్రీ ఆర్. నరసింహరాజుగారు, శ్రీమతి రాజేశ్వరి గారు భాగ్యనగరం వాస్తవ్యులు, ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయం అందించిరి. వారికి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులతోపాటు పరమ పూజ్యశ్రీ స్వామి ఓంకార్, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి ఆశీస్సులు లభించాలని ప్రార్థిస్తూ...**

**-ఆశ్రమ యాజమాన్యం**

**సూచన : పూజ్యశ్రీ స్వామి ఓంకార్ వ్యాసములు శ్రీ శాంతి ఆశ్రమ వెబ్‌సైట్‌లో లభ్యమగును.**



## ప్రకాశకుల మనవి

ద మిషన్ ఆఫ్ పీస్–శ్రీ శాంతి ఆశ్రమం 1917వ సంవత్సరంలో బ్రహ్మలీన పరమ పూజ్యశ్రీ ఓంకార్ స్వామీజీ వారిచే ప్రారంభించబడినది. కాని ఓంకార్ స్వామీజీ అంటారు, "ఈ ఆశ్రమాన్ని నేను స్థాపించలేదు. భగవంతుడే స్థాపింపజేసెను." స్వామీజీ వారి సాహిత్యాన్ని, వారు శాంతి ఆశ్రమాన్ని నడిపించిన తీరును మనము పరిశీలిస్తే వారు చెప్పిన వాక్యాలు ఎంత సత్యమో మనకు అవగతం అవుతుంది. ఒకప్పుడు అడవి మృగాలు పట్టపగలే స్వేచ్ఛగా విహరిస్తూ మానవ నివాసయోగ్యంకాని ఈ అటవీ ప్రాంతాన్ని, నేడు ఎంతో ప్రకృతి శోభతో వెల్లివిరుస్తూ సన్యాస ఆశ్రమం, గృహస్థ ఆశ్రమం, వానప్రస్థ ఆశ్రమంవారు చక్కగావారి ఆశ్రమధర్మాలను అనుసరిస్తూ జీవించే విధంగా ఎంతో శ్రమపడి, దైవ ప్రేరణతో, శాంతి యుతంగా తీర్చిదిద్దారు పూజ్య స్వామీజీ. 'శాంతిస్థాపన' అన్న వారి 'లక్ష్యం' కోసం వంద సంవత్సరాలకు పైగా ఎంతోమంది మహనీయుల, మహాత్ముల పాదసన్నిధి ఈ ఆశ్రమంలో వున్నది. వారి పవిత్ర ఆశీర్వాదాలు ఈ ఆశ్రమానికి ఉన్నవి. పూజ్య స్వామీజీతోపాటు అహర్నిశలు ఆశ్రమాభివృద్ధికి కృషిచేసిన సాధువులు, సన్యాసులు, బ్రహ్మచారులు, ఆశ్రమాభిమానులు, శ్రేయోభిలాషులు, భక్తులు మరియు దాతలు అందరి స్మరణే ఈ పుస్తకరూపంలో ప్రకటితం అవుతోంది.

"స్వామి మరణించెను. ఓంకారము మీ అందరిలోను ఉన్నది." అన్న స్వామి వాక్యాలు సత్యదూరం కానేరవు. వారు నిరంతరము శాంతి యాత్రలలోను, దేశ విదేశీయ పర్యటనలలోను, అమెరికాలో ఎముకలు విరిగి 6 నెలలు మంచం దిగకున్నను, 6 సం॥ మౌనంలో కైలాసగిరి దిగకుండా వున్నను, 40రోజులు ఉపవాసంలో వున్నను, శ్రీశాంతి ఆశ్రమ

కార్యం నిర్విఘ్నంగా కొనసాగినది. ఎన్నో ఉపాధుల ద్వారా ఆ పరమశక్తి పనిచేసి మాతృఆశ్రమాన్ని, ఆశ్రమశాఖలను అభివృద్ధిపథంలో నేటికీ నడుపుతోంది.

ఆశ్రమ ప్రారంభకాలము 1917 నుండి 2020 వరకు సంభవించిన అనేక ఘటనలు, విషయాలు శాంతి, పీస్ పత్రికలలో ప్రచురించబడినవి. వాటి ఆధారంగా పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీవారి, మరియు స్వామిని వినమ్రానందవారి పూర్తి నేతృత్వంలో, సేకరించబడిన విషయాలను ఈ పుస్తకంలో ప్రచురిస్తున్నాము. అందుబాటులో వున్నవి మాత్రమే ప్రచురిస్తున్నాము. కాలగర్భంలో కలసిపోయినవి మరెన్నో ఆ భగంతునికే ఎరుక!

'ద మిషన్ ఆఫ్ పీస్ – శ్రీ శాంతి ఆశ్రమం చరిత్ర,' అన్న ఈ పుస్తక సంకలనంలో కృషిచేసిన ఆశ్రమవాసులు సోదరి వాసవి, సహకరించిన శ్రీమతి పందిరి లక్ష్మీగారు, శ్రీమతి డా॥ గరిగిపాటి నాగకన్యాకుమారిగారు, శ్రీమతి వాడ్రేవు శారదగారు, మరియు అజ్ఞాతంగా సహకరించిన అందరి మీద ఆ పరమేశ్వరుని, పూజ్యశ్రీ ఓంకార్ స్వామీజీ, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య ఆశీస్సులు వర్షించుగాక!

–ప్రకాశకులు

# ప్రేమతో మీకు నేను అందజేయు ఆస్తి

**స్వామి ఓంకార్**

ఏ యొక వ్యక్తికిగాని, ఏ యొక జాతికిగాని ప్రత్యేకముగ జెందక ప్రాక్పశ్చిమదేశములందు, అఖిల ప్రపంచమునందుండు దేవుని బిడ్డలందరికిని సమానముగజెందు ఆస్తియొకటి యుండుటెంత అద్భుత విషయము; అఖిల జగముల భాసించు ఆదిత్యుడెవ్వరి సొమ్ము? జూడ గండ్లు గలిగి ఆ సూర్యభగవానుని దర్శనమును, తేజస్సును పొందగలుగు అందరికిని ఆయన చెందకుండునా? చంద్రుడెవ్వరివాడు? ఆకాశమున వెలయు తారాగణమెవ్వరి ధనము? వాయువెవ్వరిసొత్తు? ఆకాశమెవ్వరి సంపాదనము? ఇవన్నియు మనలో ప్రతివ్యక్తికిని అందరికిని సమానముగ జెంద కుండునా?

అందరికిని సమాన హక్కుగా చెందు నీ వస్తుపరిగణములో భూమిని, సముద్రమునుజేర్ప సందేహించుచున్నాను. ఏలనందురా, స్వార్థపరుడగు మానవునిచే కల్పితమైన 'నాది' 'నీది' అనుహద్దులచే భూమి విభజింపబడి నది. హిందూమహాసముద్రము హిందువులదే అనియు, అట్లాంటిక్ మహాసము ద్రము అమెరికావారిదే అనియు జెప్ప సాహసించు కొందురు బయలుదేరుటచే సముద్రమునకు కూడ ఆ గతియే పట్టినది.

అజ్ఞుడగు మానవుడు ప్రత్యేక స్వామిత్వమునందును, ఐహికవస్తు జాలముపై ప్రత్యేక హక్కును బడయుటయందును ఆనందము నందగోరును. నిజముగ, ప్రపంచ మెవ్వరికి జెందును? మానవునకా? మహేశ్వరునకా? ఈ క్లిష్ట సమస్యలను వారి గొప్ప మేధాశక్తితో సాధింప తత్వవేత్తలకు వదలి పెట్టెదము.

ప్రియమిత్రమా! నీ వెవ్వరవైనను, ఎచటనుండినను, ఆస్తికుడవైనను, నాస్తికుడవైనను, భగవద్విశ్వాసము కలవాడవైనను, కాకున్నను, దీని స్థాపకులమై, సభ్యులమై, ఇందు కార్మికులమైయుండు మాకెల్లరకిది చెందినట్లే నీకును ఇది చెందును. ఏలయన ప్రపంచమున శాంత్యన్వేషకులకందరికి సమానముగ జెందు ఆస్తి యిది. అలసట జెందినప్పుడు విశ్రాంతి

పొందుటకు, శ్రమపడి యున్నప్పుడా శ్రమ దీర్చికొనుటకు, ఉద్యోగ విరామ కాలమును సుఖముగ గడుపుటకు, తాత్కాలికముగ కొంతకాలముగాని, ఎంతకాలమైననుగాని నీ జీవితమునే ఇటు ప్రశాంతముగ గడపగల్గుటకు నీ స్వంతమనదగు శాంతి ఆశ్రమమొకటి ఈ ప్రపంచమున నీకు గలదనుభావము నీకానందము నొసగకుండునా!

నిజముగ నీవు శాంతికై పరితపించెదవేని–నీ జన్మహక్కైన ఆ శాంతి, ప్రతిమానవునకు సమానవారసత్వపు హక్కైన శాంతి, ఏ వస్తువిక్రయశాల యందును ఎట్టి మూల్యమునకేని లభింపని ఆ శాంతి, నీకిట నెట్టి వ్యయ ప్రయాసలక్కరలేకనే లభించును. నీవు నిజముగ శాంతి కావలెనని కోరుదువా?

నీ యాత్మ, శాంతిని తీవ్రముగ కాంక్షించునా? శాంతికై నీ ఆక్రందనము నీ హృదయాంతరాళమునుండి, ప్రగాఢమై వెలువడునా? శాంతిలేక జీవిత మేమి? మానవవాసితమైన ఈ ప్రపంచమునకు భక్తితో నే నర్పించునది యీ శాంతి ఆశ్రమమే! నీకు హృదయపూర్వకాహ్వానము నీయ మేమిట వేచియున్నాము. సర్వమతములవారికిని, సర్వజాతులవారికి అందరికిని మేమిట మా హృదయపూర్వకాహ్వానమిచ్చెదము. మీ యందిరితో పంచుకొన గల్గు ఒకానొక వస్తువు నాకడ నున్న కారణమున నేనానంద పారవశ్యు డనైయున్నాను. ఈ శాంతి ఆశ్రమమును మీలాభముకొరకు, సర్వ మానవుల క్షేమముకొరకు సృజియింప సాధనముగ నన్నుపయోగించు చున్నందులకు పరాత్పరునకు నేనెంతయు కృతజ్ఞుడను.

ప్రియపాఠకా! ఇదియే ప్రేమతో నేను నీకు అందజేయు ఆస్తి. భౌతికముగ నీకు నాతో పరిచయమున్నను లేకున్నను ఒక్కటే. మనమంద రము ఏకేశ్వర పుత్రులమై, ఏకాంశసంభూతులమై, ఏకైకసత్యమునందే మనుచు, తిరిగి సత్యమునందే తప్పక లయము జెందుదుమనియు, అది అవిభాజ్యమగు మహాతేజస్సనియు తెలియగల్గుట ఒక్కటే కావలసినది. వ్యక్తిగతమైన శాంతియే విశ్వగతమైన శాంతికి మార్గమును కల్పించును. కాన, భక్తిపూరితమగు నీ హృదయమున శాంతిని నెలకొల్పుట మూలమున ప్రియమిత్రమా! నాకు నీ విప్పుడు సహాయమొనర్చుము. నీ హృదయమున

ప్రతిష్ఠితమైన శాంతి నీ గృహములో అనుభవనీయమగును. నీ గృహమున వెలయు శాంతి సంఘమున సమాక్రమణ మొనర్చును. ఆ సాంఘిక శాంతి జాతీయ శాంతిగా విస్తరించును. ఆ జాతీయశాంతి అఖిల ప్రపంచశాంతిగా పరిణమించును. అప్పుడది సర్వజాతులకు అనుభోజ్యమైనెగడును. శాంతికై విశేషవాగ్వ్యయ మక్కరలేదు. నిజముగ అందు నిమిత్తమే వాక్కులు అవసరములేదు. ఇదిగో ఇట నేను మీకు ప్రేమతో జెందజేయు ఆస్తి. నేను మీకు భక్తిపూర్వకముగ అర్పించు కానుక – ఈ శాంతి ఆశ్రమరూపమున వెలయుచున్నది.

రండు ! వచ్చి మీరిప్పుడే ఈ ఆశ్రమమును స్వాధీన మొనర్చుకొనుడు. అనంత శాంతిని, శాశ్వత శాంతిని సదా అనుభవించు నిమిత్తమిందు మీరు ప్రవేశింపుడు. ప్రవేశించి, ఆ శాంతి ననుభవించుచు, తన్మూలమున సర్వ ప్రపంచమునకు కళ్యాణమును గూర్చువారుకండు. ఇదియే మీ సోదరుడైన ఓంకారస్వామి జేయు ప్రార్థనము.

సర్వేజనా స్సుఖినో భవంతు.

ఓం ఓం ఓం

(శాంతి అక్టోబర్ & నవంబర్ 1956)

Estd.- 1917 OM Regd. 8/1953-54
PAN No.: AAA TT 2390 J

**THE MISSION OF PEACE
(SRI SANTI ASHRAM)**

Santi Ashram P.O. ( Ph : 7382009962) (Via) Sankhavaram, E.G.Dt., A.P. Pin : 533 446
*Founder*: **H.H. SWAMI OMKAR** *Spiritual Head*: **JNANESWARI MATHA**

Branches:Lawson's Bay Colony, **VISAKHAPATNAM**- 530 017. (Ph: 0891-2538689), Ashoknagar, **KAKINADA** -533004
Stuvartpeta, **PITHAPURAM**. E.G.Dt. A.P., Peace Centre, **KOTAGIRI** - 643 217, T.N. (Ph : 04266-271945)

## భగవంతుని అనుగ్రహము

దైవాజ్ఞలేనిదే గడ్డి పరకైనా కదలదని మన పెద్దలవాక్కు గదా! ఎప్పుడు, ఎవరి ద్వారా ఏ ఏ కార్యములు జరుగనున్నవో అంతా ఆ భగవంతుని అనుగ్రహమే!

పూజ్యశ్రీ స్వామీజీ తరుచూజెప్పుచుండెడివారు. ఈ శరీరములో వుండి జేసే సేవకన్నా శరీరము చాలించిన తరువాత హెచ్చు సేవ జేయుట జరుగును. ఆ విధముగానే ఆశ్రమము వృద్ధిఅవుచుండుట శ్రీ స్వామీజీ పూర్ణ ఆశీస్సులే కారణము.

ఆశ్రమవాసులు, ముఖ్యముగ సోదరి వాసవి శాంతి ఆశ్రమ చరిత్ర సంకలనము చేయుటకు సంకల్పించుట చాల ఆనందకరమైన విషయము. వంద సంవత్సరముల చరిత్ర సంకలనముచేయుట అనిన సామాన్యమైన విషయముగాదు. ఎంతో ఓపిక, సహనము, పట్టుదల వున్నవారే ఆ కార్యము దైవశక్తిచే జేయగలరు.

శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర పూర్తి అవ్వుటకు శ్రీ స్వామీజీ అనుగ్రహము, ఆశీస్సులు అందరి యందు వుండుగాక యనియే మీ జ్ఞానేశ్వరిప్రార్థన.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు.
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ
ఆధ్యాత్మిక అధిపతి

Contributions may be made to the Ashram for its services of SASWATH ANNADANAM, VIDYANIDHI, GOSAMRAKSHANA, WELFARE OF CHILDREN AND THE AGED, PUBLICATIONS, BUILDING FUNDS Etc., apart from the General Fund.
DONATIONS ARE EXEMPTED FROM. I.T. U/S 80 G.
Ph. No. 7382009962 E-mail : srisanthiashram@gmail.com www.srisantiashram.org.in

ॐ


# THE DIVINE LIFE SOCIETY (REGD.)

**(ESTABLISHED: 1936)**

Propagates Yoga and Vedanta and the Ethical and Spiritual Culture of India. Promotes Universal Love, the Unity of Religions, the Ideal of Brotherhood, and the Spirit of Service among Mankind.

(*Founder:* **H.H. SRI SWAMI SIVANANDA**)

P.O. SHIVANANDANAGAR–249 192, DISTT. TEHRI-GARHWAL, UTTARAKHAND, HIMALAYAS, INDIA

*Phone:* (0135) 2430040, (0135) 2431190, *Rly. Stn.:* RISHIKESH

**website:** www.sivanandaonline.org **E-mail:** generalsecretary@sivanandaonline.org


## Preface

I consider it a great honour to write a Preface to the Telugu book 'The Mission of Peace – Sri Santi Ashram (1917-2020) compiled by Revered Vasavi Mataji. I am also immensely delighted to know that this book will be offered at the sacred feet of Param Pujya Sri Swami Omkarji Maharaj on the auspicious occasion of his 127th Birthday on 21st January 2021.

Param Pujya Sri Swami Omkarji Maharaj is one of greatest spiritual luminaries of Twentieth Century. This apostle of love and peace established 'The Mission of Peace – Sri Santi Ashram in 1917 to propagate the message of spiritual oneness and thereby to promote world peace.

The seed sown by Param Pujya Swamiji Maharaj has now grown into a huge tree by the loving and self-sacrificing service of Pujya Jnaneshwari Mataji. Revered Vasaviji has put in her best efforts to compile all the necessary information to present the growth of a seedling into a huge tree, under the able guidance of Pujya Mataji and Swamini Vinamrananda. Her painstaking efforts are indeed commendable.

I pray to the Lord Almighty and Param Pujya Sri Swami Omkarji Maharaj to bless this book with success and widest circulation.

With best wishes and warm regards,

Swami Padmanabhananda

(Swami Padmanabhananda)
General Secretary

# దివ్యతేజమే - స్వామి ఓంకార్

**స్వామిని వినమ్రానంద సరస్వతి**

దివ్యకాంతి పుంజమే స్వామి ఓంకార్‌గా 21-1-1895వ తేదీ (తిథి ప్రకారము పుష్యబహుళ ఏకాదశి) పిఠాపురమునందు అవతరించిరి.

వారు అతి బాల్యమునందే ఉపనిషద్ సారాంశమైన జ్ఞానమును సరళమైన భాషద్వారా విశ్వకళ్యాణార్థమై అవ్యాజకరుణతో 'శాంతిప్రార్థనను' అశాంతితో ఉన్న మానవాళికి అందించిరి. తిరునల్వేలి కళాశాల సైకాలజీ ప్రొఫెసర్ అయిన ఎడిటర్ రామస్వామిగారు ఒక ప్రముఖ పత్రికలో శాంతి ప్రార్థనను ప్రచురించిరి. శాంతిప్రార్థన జిజ్ఞాసువులను విశేషముగా ఆకర్షించి నది. ఈ ప్రార్థన కేవలము గ్రంథములు చదివి వ్రాసినదికాదు. వారి హృదయాంతరాళమునుండి జాలువారిన ప్రార్థన. సరళరేఖ ఎలా అనంత ముగా వ్యాపిస్తుందో అదేవిధముగా జాతి, మత, కులభేదము లేకుండా దివ్యప్రేమతో ఐకమత్యముతో విశ్వమంతా శాంతియుతంగా జీవించే విధానమే శాంతిప్రార్థన లక్ష్యము.

భగవత్స ఎర్శచే కలిగిన దివ్యజ్ఞానము ద్వారా ధృవుడు భగవంతుని ఈ విధముగా ప్రార్థించాడు. "ఓ భగవాన్ ! నీవు సకల శక్తులను ధరించియున్న పూర్ణపురుషుడవు. నీవే హృదయములో ప్రవేశించి, అంతర్యామివై గాఢంగా నిద్రించియున్న ఈ నా వాక్కును మరియు చేతులు, కాళ్ళు, చెవులు, చర్మము మొదలగు ఇతర ఇంద్రియములను నీ దివ్యకాంతి శక్తిచే ప్రకాశింపజేయు చున్నావు. నీకు నమస్కారము."

శాంతి ప్రార్థనలో ఇదే భావాన్ని స్వామి ఓంకార్ వ్యక్తం చేశారు. చక్షుషోః-చక్షుః (నేత్రములకు నేత్రము) సర్వజీవరాశి నేత్రముల ద్వారా చూసే శక్తి ఆయనే. సర్వకర్ణముల ద్వారా వినేశక్తి ఆయనే. ఆ దివ్యతేజస్సును అందరూ గ్రహించాలని స్వామీజీ ఆశయం.

వారు బాల్యమునందే స్వామి రామతీర్థ బోధనలచే ఉత్తేజమును పొంది హిమాలయ పర్వత గుహలలో ఓంకారనాదమును అనుసంధానము చేస్తూ

అహర్నిశలు అంతర్ముఖులై ధ్యాన సమాధులలో నిమగ్నులై వుండెడివారు. అందుచే అందరును ఓంకార స్వామిగా పిలిచెడివారు.

హిమాలయాల నుండి తిరిగివచ్చిన పిమ్మట స్వామివారు సామర్లకోట భీమేశ్వరాలయ ప్రాంగణములో ధ్యాననిమగ్నులై ఉండెడివారు. చింతలూరు వాస్తవ్యులైన యెలుగుల లక్ష్మణస్వామి స్వామీజీని చూడడానికి వస్తూ చింతలూరు వచ్చి చూడమని ఆహ్వానించిరి. కానీ కొత్తబంధాలు,బాధలకు సిద్ధంగా లేనని ఆశ్రమం నిర్మించాలనే సంకల్పంలేదని నిరాకరించారు. కానీ వారి పట్టుదలతో ఈ ప్రదేశమును వచ్చి చూచిరి. భగవత్సంకల్పముచే శ్రీ లక్ష్మణస్వామి గారు యిచ్చిన పది ఎకరముల స్థలములో 1917వ సంవత్సరమున శాంతిఆశ్రమము స్థాపించిరి. అప్పటికి స్వామీజీ వయస్సు 22 సం॥లు మాత్రమే. ఇక్కడ క్రూర మృగములు, పాములు అన్నిటితోపాటు శాంతియుతముగా జీవించుటకు కారణము స్వామీజీ తపశ్శక్తియే! వ్యక్తి శాంతియే విశ్వశాంతి అనే ఆశయముతోనే ఆశ్రమమును స్థాపించిరి. వారు అనేకమార్లు అమెరికా మరియు అనేక దేశములలో శాంతిసభలలో సాధకులకు ధ్యానతరగతులను నిర్వహించి శాంతిని నెలకొల్పిరి.

నీ హృదయాన్ని శాంతితో నింపు. నీ యింటిని శాంతిమయంచేసుకో. శాంతిని నీ ప్రాంతీయులందరికి ప్రసారము చేయి. ఆ విధముగా శాంతి తరంగములు హృదయము నుండి హృదయమునకు ప్రసారమవుతాయి. అది యావత్తు ప్రపంచమునకు శాంతిని ప్రసాదిస్తుంది. పవిత్రమైన ఆశ్రమ ప్రధాన ఆశయము ఇదే.

ఆశ్రమమునకు దరిచేరిన గ్రామస్థులనుద్దేశించి మనోవికాసాన్ని, బుద్ధిని వికసింపజేసే,శీల సంపదను కలిగించే నైతిక విలువలతో కూడిన విద్యాభ్యాస మును అందించుటకు గురుకులమును తోటపల్లియందు, విశాఖపట్నము, కోటగిరి, నీలగిరిహిల్స్(తమిళనాడు)యందు విద్యాలయములను స్థాపించిరి.

విద్యనభ్యసించుటకు విద్యాలయమును, శరీర పోషణార్థము అన్నపూర్ణ క్షేత్రము, వైద్యాలయమును, మూగజీవులకు పశు వైద్యాలయమును స్థాపించిరి. స్వామీజీవారు “కలియుగ దధీచి”అని పలువురు (స్వామి

రామదాసు, స్వామి శివానంద, పరమహంస యోగానంద) మహాత్ములచే శ్లాఘింపబడిన మహామనీషి! కలియుగ దధీచి అని ఎందుకు అన్నారో తెలుసుకుందాము.

నిర్మల అనే బాలికకు కాలి ఎముక అవసరమైనప్పుడు ఎవ్వరును యిచ్చుటకు సిద్ధపడలేదు. కానీ స్వామీజీ ఎటువంటి మత్తు మందులేకుండా ధ్యాననిమగ్నులై వుండగా 10-8-1950వ తేదీన విశాఖపట్నం కింగ్‌జార్జ్ ఆసుపత్రియందు వారి (8 అంగుళముల) కాలి ఎముకను ఆనందముగా త్యాగముచేసి నిర్మలకు యిచ్చిరి. అందుచే వారిని "కలియుగ దధీచి" అని పేర్కొనిరి.

స్వామీజీ! ఏవిధమున దేహతాదాత్మ్యమును విడనాడిరో ఆస్థితి పొందుటకు మార్గమును నిర్దేశించిరి.

| | |
|---|---|
| నేను తేజస్సులో ఉన్నాను | I am in the Light |
| తేజస్సు నాలో ఉన్నది | The Light is in Me |
| నేనే తేజస్సును | I am the Light |

నిరంతరము స్వామీజీ ఓంకారనాదము అనుసంధానము చేస్తూ దివ్య తేజస్సు అనుభవించెడివారు. గురువు బ్రహ్మనిష్ఠుడు, కరుణాసింధు, శాస్త్ర జ్ఞానము కలిగి ఉన్ననాడే ఇతరులకు మార్గాన్ని చూపించగలరు. ఓంకార స్వామి అపారమైన కరుణా స్వభావముకలవారు. ఎల్లప్పుడు దివ్యతేజముతో మూర్తీభవించిన మహాజ్ఞాని, శాస్త్రజ్ఞానము కలవారు. ఆశ్రమమునకు విచ్చేసిన సాధకులచే వారి బుద్ధిస్థాయికి అనుగుణముగా నిష్కామకర్మ, జపము, సంకీర్తన చేయిస్తుండెడివారు. సూక్ష్మబుద్ధిస్థాయి కలవారికి ఓంకారాది నాలుగు విధములైన ధ్యానపద్ధతులు అందించెడివారు.

"నేను తేజస్సును" అనే అనుభవము ఎలా వస్తుంది? "నేనేతేజస్సు" అని జపము చేస్తే వచ్చేదికాదు. వీణలో సప్తస్వరములు కలిసి వుంటాయి. కానీ సాధన చెయ్యనిదే సప్తస్వరములు రాగములు వాటంతట అవి పలుకవు. అదేవిధముగా శరీరము అనే వీణ ద్వారా ఓంకారము నిత్యము అనుసంధానము చేస్తూ ఉచ్ఛ్వాస-నిశ్వాసలలో "సోహం" ఆ పరమాత్మను నేనే అని

గమనించినప్పుడు నేనే దివ్యతేజస్సును అని అనుభవములోనికి వచ్చినపుడు, శరీర తాదాత్మ్యము తొలగి, అజ్ఞానమనే మేఘములు తొలగి, జ్ఞానజ్యోతి వెలిగి–శాంత్యానందములో మునిగి కోట్లాది సూర్యులతేజస్సును మనలో నింపుతుంది. ఆ దివ్యతేజస్సు రంగు, రూపము, గుణములేని సచ్చిదానంద స్వరూపము. ఆ కాంతి పుంజము నుండే అనేక బ్రహ్మాండములు కలుగుచున్నవి.

నిష్కామకర్మ – జప – ధ్యానముల ద్వారా శుద్ధ సాత్వికమనే మనస్సు దివ్యతేజములో విలీనమవుతుంది. జనన మరణముల భ్రాంతి తొలగు తుంది. పరమశాంతిని పొందగలుగుతాము.

పూజ్య ఓంకారస్వామి అవ్యాజకరుణతో తాను పొందిన దివ్యతేజస్సును అందరునూ పొందుటకు మార్గమును అందించిరి. పూజ్య జ్ఞానేశ్వరీ మాతాజీ వారు స్వామీజీవారు అనుసరించిన బాటలో నడుస్తూ అందరికీ మార్గదర్శకు లుగా ఆశ్రమాన్ని శాంతియుతముగా నిర్వహిస్తున్నారు.

ఓం తత్సత్

## విషయసూచిక


అ. ప్రకాశకుల మనవి 04

ఆ. ప్రేమతో మీకు నేనుఅందజేయుఆస్తి

–స్వామిఓంకార్ 06

ఇ. భగవంతుని అనుగ్రహము

–పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీమాతాజీ 09

ఈ. Preface

-Pujyasri Swami Padmanabhananda Maharaj 10

ఉ. దివ్యతేజమే – స్వామి ఓంకార్

–స్వామిని వినమ్రానంద సరస్వతి 11


## అధ్యాయము - 1


1. ప్రస్తావన 17
2. స్వామి ఓంకార్ బాల్యము మరియు యౌవనము 20
3. తీవ్రమైన తపస్సు–విద్వత్ సన్యాస స్వీకరణ 22
4. ద మిషన్ ఆఫ్ పీస్ – శ్రీ శాంతి ఆశ్రమం 24
5. ట్రస్ట్‌బోర్డ్ మరియు కార్యవర్గ సభ్యుల వివరములు 1917–2020 52


## అధ్యాయము - 2


1. కాలక్రమానుసారం శ్రీశాంతి ఆశ్రమ సంఘటనలు 60
2. కాలక్రమానుసారం ఆశ్రమం సందర్శించిన మహాత్ములు, శ్రేయోభిలాషులు, సేవించినవారు 66
3. ఆశ్రమాభిమానుల హృదయ స్పందన 98

## అధ్యాయము - 3


| | | |
|---|---|---|
| 1. | శాంతి ప్రచారంలో శాంతి, పీస్ (ఆంగ్లం), FRIEDE (జర్మని), విశ్వకల్యాణ్ (హిందీ) పత్రికలు | 131 |
| 2. | గురుకులం – మాతృ ఆశ్రమం | 132 |
| 3. | శాంతి సభలు | 134 |
| 4. | స్వామీజీ జన్మదినోత్సవాలు | 136 |
| 5. | స్వామీజీ దీక్షా ప్రక్రియ | 137 |
| 6. | ఆశ్రమాన్ని సేవించిన సాధువులు, సన్యాసులు | 140 |
| 7. | జ్ఞానేశ్వరి మాతాజీ | 142 |
| 8. | స్వామీజీ శాంతి ప్రచారయాత్రలు | 143 |
| 9. | శ్రీ స్వామి రామతీర్థశాంతి సంస్థ (శిక్షణాకేంద్రం) | 148 |


## అధ్యాయము - 4


| | | |
|---|---|---|
| 1. | విశాఖపట్నం శాఖ | 150 |
| 2. | విశ్వశాంతి క్షేత్రం – కైలాసగిరి | 154 |
| 3. | కోటగిరి శాఖ | 157 |
| 4. | కాకినాడ శాఖ | 162 |
| 5. | పిఠాపురం శాఖ | 163 |


## అధ్యాయము - 5


| | | |
|---|---|---|
| 1. | స్వామీజీ స్వదస్తూరి | 164 |
| 2. | వివిధ భాషలలో స్వామీజీ సాహిత్యం అనువాదం | 168 |

# అధ్యాయము – 1

## 1. ప్రస్తావన

భగవత్సాక్షాత్కారమే మానవ జీవిత లక్ష్యం. భగవంతుణ్ణి నేను చూస్తున్నాను. అలాగే మీరు కూడచూడవచ్చు. నేను చూస్తున్నట్లే మీకు కూడా చూపిస్తాను. ముందుగా నువ్వు సత్యాన్ని సాక్షాత్కరింపజేసుకో, అనంతరం నువ్వు ఆ సత్యాన్ని అనేకులకు ప్రబోధించవచ్చు. వాళ్ళందరూ నీ దగ్గరకు వస్తారు. 'యతోమత్ తతోఫథ్' మార్గాలెన్ని వున్నాయో మతాలన్ని వున్నాయి. భగవద్దర్శనం అయిన వ్యక్తి ఎలాంటి మతశాఖలను ప్రారంభించడు. శాఖా భేదాలకు అతీతమైన విశ్వజనీన మతాన్ని ప్రబోధిస్తాడు. ఆత్మయొక్క దివ్యత్వం, విశ్వంలోని ఏకత్వం రూపాలు వేరైనా దైవం ఒక్కటే. సర్వమత సమన్వయం. నదులు ఎక్కడెక్కడో ప్రారంభం అవుతాయి. వాటి మూలాలు ఎక్కడెక్కడో వుంటాయి. అవి వేరు వేరు ప్రవాహాలుగా వివిధ మార్గాలలో ప్రయాణంచేస్తూ సముద్రంలో కలసిపోతాయి. కొన్నిచోట్ల ఆ మార్గాలు వంకరటింకరగా కనిపిస్తాయి. కొన్నిచోట్ల సూటిగా వెళుతున్నట్లు కనిపిస్తాయి. కాని అవన్ని సముద్రాన్నిచేరుకుంటూ వుంటాయి.అలాగే వివిధ మతాలు వివిధ మార్గాల ద్వారా ప్రయాణించి భగవంతుడు అనే సముద్రంలో కలసిపోతాయి. ఆ విశ్వజనీన మతంలోని ముఖ్యాంశం ఇదే. శ్రీరామకృష్ణ పరమహంస వారు పై విధంగా చాలా సరళంగా మానవజన్మ మరియు దాని గమ్యాన్ని లోకమంతటికి వెల్లడించారు.

శ్రీరామతీర్థులు అన్నిమతముల సారాంశమునేగాక వారి జీవితానుభవమునంతనూ చక్కనైన, శక్తివంతమైన చాల క్లుప్తమైన ఒకచిన్న మాటలో చెప్పినారు. అదియే స్వావలంబన. అంటే ఇతరులమీద ఆధారపడ కుండా, తనమీద తన ఆంతర్యశక్తిమీదనే ఆధారపడుట, అదియే ఆత్మశక్తి. అదియే నిజమైనశక్తి, ఆత్మబలమే నిజమైన బలము.

దేనికై భయమందుచున్నావు సఖుడా?<br>
దేవుని గూర్చియా? బుద్ధిహీనతయే;<br>
మర్త్యుని జూచియా? పిరికితనంబు;

పంచభూతములకా? యెదురించవోయి;
నిన్ను నీవు చూచియా? తెలుసుకో నిన్ను;
గర్జించుమా అహం బ్రహ్మాస్మి యనుచు

**శ్రీస్వామి రామతీర్థుల వేదాంతపాంచజన్యము–**

"అనుష్ఠాన వేదాంతమును ప్రతిష్ఠించుకో! 'అహం బ్రహ్మాస్మి' అన్న మహా వాక్యధ్యానం. వ్యక్తిత్వాల మీద, సంఘాలమీద, బాహ్యదృశ్యాల మీద విభ్రాంతి రాహిత్యం, దానికదే శక్తిగా, స్వాతంత్ర్యంగా, ప్రేమగా మారుతుంది. మీ అణువు అణువులో స్పందిస్తున్న ఆ అఖండ బ్రహ్మతేజమే ఆ వీర్యవంత మైన అద్వైతమే. ఈ శక్తిమంతమైన భక్తియే, ఈ ప్రజ్జ్వలజ్యోతే శాస్త్రాలచేత అమోఘమైన బ్రహ్మాకార వృత్తిగా పేర్కొనబడినది....."

"దేశమంతయు, లోకమంతయు సంస్కర్తలతోనే నిండియున్నది. అందరకూ అందరినీ మార్చవలెననే యుండును. ఇతరులను మార్చెడివారే గాని, తమ్ముతాము మార్చుకొనేవారు అరుదు. "సంఘసంస్కర్తలు కావలెను. ఇతరులను మార్చుటకుగాదు. తమ్ముతాము మార్చుకొనుటకే ఎవరంతట వారు మార్చుకొని స్వార్థరహితంగా జీవించుచున్న వ్యక్తుల శాంతియే గృహ ముల శాంతికి, సంఘశాంతికి, దేశశాంతికి, లోక కళ్యాణమునకు తోడ్పడును."

"......అతి అసాధారణమైన భగవల్లక్షణాలు గల మహాత్ములలో అగ్రగణ్యుడు శ్రీరామతీర్థస్వామి. ఆయన మధుర తన్మయత్వం ఆయన సొమ్మే. అట్టి బ్రహ్మానందోన్మత్తులైన మహాపురుషుల క్షణకాల సాంగత్యం చాలు. ఒక్క ఊపు ఊపి నిత్యశాంతి శిఖరాలకు ఎగిరిపోయేలాగు చేస్తుంది. ఎప్పుడో ఆకస్మికంగా ఆకాశం నుంచిరాలే మహాతారల్లాగా ఇట్టి మహాత్ములు జగద్రంగంమీదకి పంపబడతారు. పని అవుతుంది, అదృశ్యులౌతారు. రాముని ఉద్యమం నెరవేరడం లేదని ఎవరు చెప్పగలరు?"

–పూజ్యశ్రీ స్వామి రామానందతీర్థ

శ్రీరామకృష్ణులు తమ జీవితకాలమంతయు ధారపోసి ఏదైతే ఆచరించి చూపారో, రాముని ఉద్యమం నెరవేరడం లేదని ఎవరు చెప్పగలరు? అని స్వామి రామానందతీర్థులు అన్నారో, దానిప్రతీకయే పూజ్యశ్రీ స్వామి ఓంకార్

జననము జీవితము. మరియు వారి జీవిత కార్యము ద మిషన్ ఆఫ్‌పీస్–శ్రీశాంతి ఆశ్రమం స్థాపించడములో ముఖ్య ఉద్దేశ్యము. స్వామి ఓంకార్ తమ 'గురుదర్శనం' అన్న వ్యాసంలో నుడివినట్లు "గురుమూర్తులందరికి గురువైనవాడు అంతర్యామిగా ఎల్లప్పుడు, పవిత్రమైన అంతరంగంలో కొలువై వుంటాడు. ఆయనని దర్శించడానికి మనము బహిర్ముఖులమై దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో లేదా హిమాలయ పర్వత సానువుల్లో వెతకవలసిన పనిలేదు. నిజమైన గురువును మౌనంగా అంతర్ముఖులై దర్శించాలి." ప్రతిఒక్కరికి భగవత్ సాక్షాత్కారము ఇప్పుడే, ఈక్షణమే, ఇక్కడే అంటే వున్న స్థానంలోనే, మనము భగవంతునిలో జీవిస్తూ ఇతరులు కూడ భగవంతునిలో జీవించునట్లు తోడ్పడుట. అపుడే మన ఉచ్ఛ్వాస నిశ్వాసలలో వ్యక్తి జన్మహక్కైన 'శాంతి'ని అనుభవించగలం.

**మీ శాంతియే నా శాంతి :** మీ హృదయములలో శాంతి నెలకొల్పుకొని ఆ శాంతిని మీ గృహములలో వ్యాపింపజేసి మీ గృహములను స్వర్గధామములుగా జేయుటలో మీకు సహకరించుటకు నన్ను తోడ్పడనిండు. మీరు మనోవాక్కాయ కర్మలయందు శాంతినే వ్యక్తపరచెదరుగాక! మీ యొక్క శాంతియుతమైన ఆదర్శ జీవితముల వలన, మీరు శాంతిని ప్రతి హృదయమునకును, ప్రతి జాతికిని, ప్రపంచమంతటను వ్యాపింపజేసినపుడే విశ్వమందు ప్రత్యణువునందును శాంతి నెలకొల్పబడును, గాన ఇప్పుడే ఇచ్చటనే శాంతి మీ హృదయములలో స్థిరము జేయుదురుగాక! ఇదియే మీ సోదరుడైన ఓంకారుని హృదయపూర్వకమయిన ప్రార్థన. ఓంఓంఓం.

ఆకసంబున శాంతి వెలుగుగాక!
స్వర్గధామమున శాంతి ప్రతిష్ఠితమగుగాక !
జలములందు శాంతి సుస్థిరంబగుగాక!
పృథ్వియందున శాంతి కీర్తింపబడునుగాక!
సకల వృక్షలతా గుల్మములయందు శాంతి సతతము ప్రవహించుగాక!
సమస్త చరాచరములు శాంతితో నింపబడునుగాక!
సర్వ గృహముల శాంతి వ్యాపింపబడుగాక!

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

# 2. స్వామి ఓంకార్ బాల్యము మరియు యౌవ్వనము

చిన్న మట్టివిత్తనం అనుకూల వాతావరణంలో పొటమరించి కాలక్రమాన చుట్టూవున్న అననుకూలతలను తొలగించుకుంటూ పెరిగి శాఖోపశాఖలతో వ్యాపించి బాటసారులకు నీడను, ఆశ్రిత జీవకోటికి గూడు సమకూర్చుతుంది. అట్లాగే పూర్వజన్మ సంస్కార బీజముతో పుట్టిన ఒక సాధారణ బాలుడు పరిస్థితులకెదురీది కాలక్రమంలో విశ్వశాంతిదూతగా, మహాపురుషుడుగా పరిణమించి భగవదాదేశాన్ని నిర్వర్తించాడు. ఓం (తస్య వాచక ప్రణవః), ఓంకారమే, సాక్షాత్తు ఆ భగవంతుడే, అవ్యాజకరుణా మూర్తిగా స్వామి ఓంకార్‌గా అవతరించారు. ఆయన సకల జీవుల సమస్త మానవులలోని అశాంతిని పోగొట్టి శాంతిని నింపి, మానవుల దృష్టిని దేహభ్రాంతి నుండి విడిపడి, దైవ సాక్షాత్కారంవైపు నడిపించారు.

ప్రాచీన ఆంధ్రచారిత్రక, సాంస్కృతిక పట్టణం, అష్టాదశశక్తి పీఠాల్లో ఒకటి, శ్రీ గురు శ్రీపాదవల్లభ స్వామి జన్మస్థలము అయిన పిఠాపురములో తేది 21, జనవరి 1895న శ్రీ మలిశెట్టి వెంకటాచలం, శ్రీమతి వెంకాయమ్మ దంపతులకు స్వామి ఓంకార్ జన్మించారు. ఆయన బాల్యనామము వెంకటేశ్వరరావు, దైవభక్తి సదాచార సంపన్నులైన శ్రీ వెంకటాచలం దంపతులకు సంతానములేని కారణమున అనేక నోములు వ్రతాలు చేస్తూ అనేక ఆలయాలను దర్శిస్తూ కాలం గడుపుతున్నారు. వీరు పిఠాపురము వాసులు. వీరి పూర్వీకులు ప్రక్కనేవున్న కొత్తపల్లి, ఉప్పాడవారు మిక్కిలి సంపన్న కుటుంబం. ఒక శుభదినాన ఒక పొడవైన సాధుమహాత్ముడు వారి ఇంటిముందు ప్రత్యక్షమై వారికి మంత్రజలాన్ని ప్రసాదించారు. ఆ దంపతులు ఎంతో పవిత్రభావనతో, భక్తితో ఆ మంత్రజలాన్ని స్వీకరించారు. ఆ మహాత్ముని పూజిద్దాము అనుకునే లోపలే అంతర్ధానం అయ్యారు. ఆ తర్వాత వారి ప్రథమ సంతానముగా వెంకటేశ్వరరావు, ద్వితీయ సంతానముగా బాపనమ్మ కలిగారు. వీరి ఆరాధ్యదైవము తిరుపతి వెంకటేశ్వరస్వామి. వెంకటేశ్వరరావు బాల్యంలో సుమారు మూడు, నాలుగేండ్ల ప్రాయములో వారి తండ్రిగారు ప్రతిరోజు పూజ, ప్రార్థనలు, భగవద్గీత పఠనం చేసేంత సేపూ పద్మాసనం వేసుకొని, ప్రతిమవలె కదలకుండా కూర్చుండిపోయే

వాడు. భక్తిపరాయణులైన అటువంటి తల్లిదండ్రుల వలనే బాల్యంలోనే ఆధ్యాత్మికపునాది ఏర్పడింది. వారి బాల్యంలో జరిగిన సంఘటనలు సహనం, ఓర్పు, భూతదయ వారియొక్క సహజగుణాలుగా మనకు తెలియజేస్తాయి.

బాల్యంలోనే తల్లిన కోల్పోయిన వెంకటేశ్వరరావు తండ్రిపోషణలో వుంటూ రంగయ్యగారి వీధిబడిలోను తరువాత రావుచెల్లాయమ్మ ఉన్నత పాఠశాలలోను, తర్వాత విశాఖపట్నం బాప్టిస్టు మిషన్ పాఠశాలలోను, శ్రీమతి ఏ.వి.ఎన్ కళాశాలలోను చదివాడు. విద్యార్థి దశలోనే భగవద్గీత, బైబిలు సారము ఒక్కటేనని గ్రహించాడు. శ్రీమతి ఏ.వి.ఎన్. కళాశాలలో మానసిక తత్త్వశాస్త్ర గ్రంథాలు, శ్రీరామతీర్థుల వేదాంత గ్రంథాలు చదువు చున్నపుడు ఉత్తరాల ద్వారా డా॥ రామస్వామి, తిరునల్వేలి (తమిళనాడు) వారు స్థాపించిన అతీంద్రియ, మానసిక శక్తులను గురించి తెలియజేస్తున్న కళాశాలతో పరిచయం ఏర్పడి అవి అభ్యసించారు.

ఆ సమయంలోనే స్వామీజీ వ్రాసిన 'విశ్వశాంతి ప్రార్థన' యొక్క మహత్వాన్ని మొట్టమొదటసారిగా డా॥ రామస్వామి గుర్తించి వీరిని అమెరికా లోని నెవాడా సైకిక్ కాలేజ్‌కి చదువు నిమిత్తం వెళ్లే ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో సుమారు 15 ఏండ్ల ప్రాయం అంటే 1910లో "ద అకాడమి ఆఫ్ రిలిజియన్స్" స్థాపించి విశాఖ సముద్రతీరంలో అలల సవ్వడి, వెన్నెల రాత్రులలో ప్రార్థన, ధ్యానాదులను అభ్యసించేవారు. డా॥ సి.కె.ప్రసాద్‌గారు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, విప్లవ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుగారు ఆ అకాడమిలో సభ్యులుగా చేరారు. అంతేకాకుండా అప్పటి మరికొందరు సభ్యులు, నేడు మంచి వైద్యులుగాను, న్యాయవాదులుగాను ఇంకా అనేక వృత్తులలో గొప్పవారుగా రాణిస్తున్నారు. వారందరిచేత "ఆధ్యాత్మిక దినచర్య" వ్రాయించి వాటిని సరిచూచి వారియొక్క వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవితానికి మార్గం చూపేవారు.

సుమారు 1912వ సంవత్సరములో వారి తండ్రిగారు, శ్రీ కక్కిరాల రామారావు, శ్రీమతి రత్నం దంపతులు, వారి సోదరి రెడ్నం వెంకాయమ్మతో పాటు అనేక బంధుమిత్రుల సహాయంతో, డా॥ రామస్వామి సహాయంతో మొదటిసారిగా ఒంటరిగా అమెరికా ప్రయాణం చేశారు. కలకత్తానుండి

ఓడలో ప్రయాణం చేశారు. పిన్నవయస్సు, సరిపడ ధనము లేకపోవడం వలన అమెరికాలోకి ప్రవేశం లభించక తిరుగు ప్రయాణంలో లండన్ మీదుగా తమ బంధువుల యొక్కయు, మరియు ముఖ్యంగా శ్రీ వి.వి.గిరిగారి ఆర్థికసహాయంతో భారతదేశం తిరిగి వచ్చేశారు. భగవద్గీత, శ్రీరామతీర్థ ప్రబోధాలను, అబ్రహాం లింకన్ చెప్పిన వాక్యాలు–

**"హృదయపు లోతుల్లోంచి క్రొత్తబలంతో, చీకటిలో నుండి క్రొత్తకాంతి లోనికి, మసక చీకటిలో కూడా మార్గం తప్పకుండా ప్రయాణించాలి."**

మొదలగునవి నెమరవేసుకుంటూ తిరిగి వచ్చిన తర్వాత హోమియో వైద్యం చదవాలని కలకత్తా వెళ్ళారు. అక్కడ మలేరియా బారినపడి తిరిగి ఆంధ్రరాష్ట్రం వచ్చివేశారు.

## 3. తీవ్రమైన తపస్సు-విద్వత్ సన్యాస స్వీకరణ

స్వామి ఓంకార్ బాల్యము, యౌవ్వనములో తపస్సు, ఆయన జీవిత కార్యం (ద మిషన్ ఆఫ్ పీస్) అంతా సమ్మిళితమే. 15 ఏండ్ల ప్రాయంలోనే అకాడమీ ఆఫ్ రెలిజియన్స్ స్థాపించుట, నాయకత్వం వహించి సభ్యులకు ఆధ్యాత్మిక మార్గదర్శన చేయుట, డా॥ రామస్వామి పరిచయం తర్వాత హిప్నాటిజం, మెస్మరిజం, ఆటో-సజషన్, ఆర్ట్ ఆఫ్ స్పిరిచ్యువల్ హీలింగ్ వంటి విద్యల ద్వారా అనారోగ్యంగా వున్న ప్రజలను బాగుచేసి స్వస్థతను చేకూర్చుట తన సేవగా ప్రారంభించారు.

భగవద్గీత, అష్టావక్రగీత, అవధూతగీత, ద ఇమిటేషన్ ఆఫ్ క్రీస్తు, స్వామి రామతీర్థ సంపూర్ణ సాహిత్యము మొదలగునవి లోతుగా అధ్యయనం చేయుట వలన భౌతిక ప్రపంచము నుండి ఆధ్యాత్మిక ప్రపంచంలోనికి, బాహ్యం నుండి అంతరంగంలోని లోతులను చేరుకోవాలన్న తీవ్రమైన ఆలోచనలు ప్రారంభంఅయ్యాయి. నాటినుండి ఎవ్వరి సహాయం తీసుకో కుండా, భగవంతుడి మీదనే పూర్తిగా ఆధారపడి ఒక సాధుజీవనము, సన్యాస జీవనము అదీ రామతీర్థులవలె బాహ్య గురువులు లేకుండా లోపల వున్న ఆత్మ జ్యోతియే గురువుగా భావించి తమ సాధన ప్రారంభించారు.

ఒక పవిత్రమైన దినమున నిజమైన భగవదన్వేషిగా చేతిలో చిల్లిగవ్వ కూడ లేకుండా కాళ్ళకు చెప్పులు లేకుండా కమండలము, తన నిత్యపారాయణ గ్రంథాలను తీసుకొని కాలిబాటలో ప్రయాణం ప్రారంభించారు. ముందు, వెనక భగవంతుడు తనకు తోడుగా వున్నాడన్న భావన, ప్రకృతి అంతా తనకు తోడుగా వున్నదన్న భావనతో దారి మధ్యలో అక్కడక్కడ ఆయాచితంగా వచ్చిన ఆహారాన్ని స్వీకరిస్తూ 300 మైళ్ళు నడచిన తర్వాత పరివ్రాజక జీవితంలోని సుఖదుఃఖాలను అనుభవిస్తూ పూరీ జగన్నాథుని దర్శించారు. తర్వాత విశాఖపట్నం తిరిగివచ్చి సీతమ్మధార దగ్గర రాత్రి పగలు అనక దీర్ఘసమయము మౌనము, ధ్యానములో ఒంటరిగాను, అప్పుడప్పుడు మిత్రులతోను గడిపేవారు.

భగవదన్వేషకులందరికి హృదయస్థానము, దేవభూమి, భూతల స్వర్గమైన హిమాలయాలలో సాధన చేయాలని నిర్ణయించుకొని ముందుగా, శ్రీరామకృష్ణ పరమహంసవారు సాధన చేసిన దక్షిణేశ్వరం కాళికాలయం (భవతారిణి), బేలూరు శ్రీరామకృష్ణమఠం, బెనారస్‌లో కాశీవిశ్వేశ్వరుణ్ణి, హరిశ్చంద్రఘాట్ స్మశాన వాటికను సందర్శించి తీవ్ర వైరాగ్యంతో హరిద్వార్, ఋషికేష్‌లోని స్వర్గాశ్రమంలో పాడుబడ్డ చిన్నకుటీరంలో భగవంతుడి సన్నిధిలో ఆనందంగా గడపడం ప్రారంభించారు. అతి పిన్నవయస్సులోనే స్వామీజీయొక్క సాధనకు స్వర్గాశ్రమం మహంతుగారు, తోటి సాధువులు, స్వర్గాశ్రమం దర్శించే భక్తులు ఆశ్చర్యపడి, ఆయన్ను అనుసరించడం ప్రారంభించారు. వారిలో కొందరు తర్వాత శ్రీశాంతి ఆశ్రమానికి కూడ సహాయపడ్డారు.

సృష్టి, స్థితి లయలలో నిత్యం ఉండే ఓంకారంలో, తానే అదై అదే తానై మిళితమైపోయిన స్వామినిచూచి సాధుభాయిలు ఓం స్వామి, ఓంకార్ స్వామి అని పిలుస్తూంటే గంగామాత ఒడిలో తన పాతదుస్తులను వదలి కాషాయవస్త్రములను ధరించి ఓంకార్‌స్వామిగా తన సాధనను మరింత తీవ్రతరం చేసే నేపథ్యంలో హరిద్వార్ కుంభమేళాలో భగవంతుడి విరాట రూపమైన అన్నిరకాల సాధుమహాత్ములను దర్శించి, ఏకాంత సాధనకు బ్రహ్మపురి అడవులు, బదరినాథ్ యాత్రచేసి తిరుగు ప్రయాణంలో బుద్ధ

గయ, సారనాథ్, మోక్షపురి కాశీ దర్శనం తర్వాత రాజమండ్రివచ్చి, సామర్ల కోటలో వుంటూ భీమేశ్వరాలయంలో సాధన చేసుకుంటూ వున్నారు. చింతలూరు నుండి యెలుగుల లక్ష్మయ్య పదేపదే స్వామి దగ్గరకు వచ్చి మావూరికిరండి, మా వూరిలో ఆశ్రమము పెట్టండి అన్న అభ్యర్థన త్రోసిపుచ్చ లేక ఒకనాడు అతనితో కలసి తోటపల్లి కొండలలోని మల్లిఖార్జున ధారకు వచ్చారు స్వామీజీ. అద్భుతమైన ఆ అడవి ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుడై స్వామీజీ అక్కడే నిలచిపోయారు. అదే శ్రీశాంతి ఆశ్రమంగా వెలసినది.

## 4. ద మిషన్ ఆఫ్ పీస్ – శ్రీ శాంతి ఆశ్రమము

**"శ్రీ శాంతి ఆశ్రమం స్వామి ఓంకార్ వేర్వేరు కాదు ఒక్కటే."**

డా॥ ఫ్రిస్ హోల్మ్

1917లో చింతలూరు గ్రామస్థుడు యెలుగుల లక్ష్మణస్వామి పది ఎకరాల భూమిని ఆశ్రమానికి ఇచ్చారు. అక్కడ ఒక్క మామిడిచెట్టు మాత్రమే వుండేది. అంతా అరణ్యమువలె తుప్పలు, ముళ్ళు, పెద్దపెద్ద రాళ్ళతోనిండి వుండేది. స్వామీజీ స్వయంగా, ఆ ప్రదేశాన్ని నివాసయోగ్యం చేయడానికి శ్రమించడం ప్రారంభించారు. చుట్టూ కంచె కట్టారు. లక్ష్మణస్వామి, రామ మూర్తి మరియు వారియొక్క ఇద్దరు సోదరులు ఆ ప్రదేశాన్ని నివాసయోగ్యం చేయడానికి ఏ విధమైన ఫలాపేక్ష లేకుండా తమ తోడ్పాటు నిచ్చారు. పులులు, చిరుతలు పాములువంటి వన్యమృగాలు సర్వసాధారణంగా ఇక్కడ సంచరించేవి. భక్తులకోసం మామిడిచెట్టు దగ్గర ఒక చిన్న గుడిసె వేశారు. చెందుర్తి అనేగ్రామం నుండి ఒక బ్రాహ్మణ వృద్ధ మహిళ ఇక్కడ నివసించడం ప్రారంభించినది. దానికి దగ్గరనే ఒకపాముపుట్ట వెలసినది. సుబ్రహ్మణ్యం స్వామి వచ్చి వెలసినట్లు భావించి సూరమ్మ పూజచేయడం ప్రారంభించారు. తరువాత శాంతి గుహను నిర్మించారు. తరువాత కౌలుదారైన లక్ష్మణస్వామి పది ఎకరాలు ఇచ్చారని తెలుసు కొన్న వెంకటనగరం మొకాసాదారు మరికొన్ని ఎకరాలు ఎక్కువగా ఆయన పేరుతో ఆశ్రమానికి దానంచేశారు. లక్ష్మణయ్య కుటుంబ సభ్యులు ఆశ్రమంకోసం మిక్కిలి శ్రమించేవారు. చింతలూరు నుండి వెంకటేసు అనే చర్మకారుడు మిక్కిలి భక్తితో స్వామీజీని

సేవించి భగవంతుణ్ణి ధ్యానించేవాడు. తర్వాత కాలంలో సోదరి సుశీల వచ్చిన తర్వాత కారుకు క్లీనరుగా కూడ వుండినాడు. ఆశ్రమంలో అతనుచేయని పనిలేదు జీవిత చివరిదశవరకు ఆశ్రమానికి సేవ చేశాడు.

శాంతి ఆశ్రమం ప్రారంభించినపుడు, చుట్టుప్రక్కల గ్రామస్థులు చాలా అమాయకులు, నిరక్షరాస్యులు. వీర్ని పల్లెల్లో ధనికులూ, జమీందారులూ, మానవులుగా కాక నీచాతి నీచంగా చూస్తూ తమ ధనదాహంతో ప్రజల్ని అణగద్రొక్కేవారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నట్లు, వాళ్ళు ఓంకార్ స్వామిని ఆశ్రయించేవారు. సర్వసంగపరిత్యాగి, సన్యాసి అయివున్నా ఆ నిరపరాధుల దుఃఖాన్ని మాపడానికి స్వామి ఎంతో కృషిచేశారు. సమస్యలు వచ్చినపుడు నేరుగా సాక్ష్యాధారాలతో పోలీస్ సూపరిండెంట్, డిప్యూటీ కలెక్టర్ దగ్గరకువెళ్ళి మాట్లాడి చివరికి పేదలకు న్యాయం కలిగేట్లు చేసేవారు. అలా అనుకోకుండా బీదలకు, అనాథలకు స్నేహితుడు, ధనికులకు, జమీందారులకు శత్రువు అయ్యారు స్వామి ఓంకార్. తీవ్రవాదుల హింసాత్మక చర్యలకు గురి అయిన గ్రామస్థులు స్వామీజీ శరణుజొచ్చేవారు.

పరివ్రాజక సన్యాసిగా ఆయాచితంగా వచ్చినదాన్ని స్వీకరించి ఆనందంగా జీవిస్తున్న స్వామీజీకి ఆశ్రమ అవసరాలు తీర్చడంకోసం ఇంటి ఇంటికి వూరు వూరుకి వెళ్ళి విరాళాలు అడిగి సేకరించి, ఆశ్రమాన్ని పోషించడం ఒక్కొక్కసారి ఎంతో దుఃఖానికి గురిచేసేది. రెండవపూట భోజనానికి బియ్యంలేని రోజుల్లో భగవంతుడే ఏర్పాటు చేస్తాడు అనేవారు. అలాగే మరోపూటకి ఆహారం సమకూరేది.

కుటీరాల నిర్మాణం, బావులు త్రవ్వడం, మొక్కలు పెంచడం, గ్రంథాలయం అంటూ పనులు పెరుగుట ప్రారంభించాయి. భగవంతుడికి దూరం అవుతున్నానేమో అన్న ఆలోచనలు ఎక్కువై మరలా ఋషికేష్ వెళ్ళారు సాధనకు. అక్కడ గురుకులాలను చూచి అలాగే తోటపల్లిలోను ఒక గురుకులము రావాలన్న సంకల్పము ఏర్పడింది. తిరిగి వచ్చేటప్పుడు స్వర్గాశ్రమం నుండి నలుగురు బాలురను తీసుకొచ్చారు.

ప్రారంభదశలో చింతలూరు గ్రామంనుండి సింహాద్రి అప్పన్న, సింహాద్రి సత్యం, తటపర్తి తమ్మయ్య, నల్లల రామయ్య, మానం వెంకటరాజు, తూము

కొండయ్య (ఒమ్మంగి) వెల్గుల నారాయణ, మాచిరాజు సీతాపతిరావు మాచిరాజు అప్పారావు, నల్లల నూకరాజు మొ॥లగు భక్తులు హరేరామ పాడుకుంటూ చుట్టుప్రక్కల గ్రామాలైన ఒమ్మంగి, ఉత్తరకంచి, లంపకలోవ, పెద్దిపాలెం, మొదలగు గ్రామాలకు వెళ్ళి బియ్యం అడిగి సేకరించి ఆశ్రమానికి అందజేసేవారు. ఆయా గ్రామాలలో ప్రజలు స్వామి భక్తులకు భోజన సదుపాయాలు చేసేవారు.

బాల్యం నుండి స్వామీజీకి తల్లిదండ్రులవలె వ్యవహరిస్తున్న కక్కిరాల రామారావు, రత్నమ్మ దంపతుల పుత్రుడు ఆత్మారామ్ స్వామీజీని ఎప్పుడూ అంటిపెట్టుకొని వుండేవారు. ఆశ్రమంలో కొంతకాలం బ్రహ్మచారిగా మరో ముగ్గురితో కలసి వుండేవారు. స్వామీజీ వాళ్ళకు క్రమం తప్పకుండా ధ్యానము, సత్సంగము, డైరీ వ్రాయుట అలవాటు చేసారు.

1923వ సం॥లో ఫిలడెల్ఫియానుండి మదర్ మరియ (సరస్వతిదేవి) శ్రీరాల్ఫ్ఎంట్రికన్ (సూర్యానంద) స్వామీజీ మరియు 12 ఏండ్ల ఆత్మారామ్ లను అమెరికా పిలిపించారు. ఆ పుణ్యదంపతుల దివ్యప్రేమకు స్వామీజీ ముగ్ధులయ్యారు. వారు రూపొందించిన 'విశ్వశాంతి చిహ్నం, వారు స్థాపించిన మరియ ఆశ్రమం యొక్క ధ్యేయం, 'విశ్వమంతా మన ఇల్లే. అందులోని ప్రజలందరూ మన సోదర సోదరీమణులే', స్వామీజీని ఆకట్టుకొన్నది. తోటపల్లి శాంతి ఆశ్రమ అనుబంధ సంస్థగా మరియా ఆశ్రమాన్ని పేర్కొన్నారు. ఆ దంపతులు కంటికి రెప్పవలే స్వామీజీని కాపాడుకుంటూ స్వామీజీ యొక్క కార్యానికి బీజాలువేసి, పెంచి పోషించారు. స్వామీజీకి సభలు, సత్సంగాల ఏర్పాటు, అక్కడి ప్రముఖుల పరిచయాలు, వారితో ఎలా మెలగాలి అన్న మెళుకువలు, ఒక్కటేంటి క్షణక్షణం స్వామీజీని కనిపెట్టుకొని, ఆయన ఉజ్వల భవిషత్‌కు మార్గం వేశారు మదర్ మరియా. ఆత్మారామ్ కూడ శ్లోకాలు, చిన్న చిన్న సందేశాలు ఇవ్వడంలో తర్ఫీదు పొందాడు.

ప్రార్థనలు, ధ్యానము, ఆధ్యాత్మిక దినచర్య వ్రాయించుట, ప్రతిఒక్కరి యొక్క ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం స్వామీజీ కృషిచేయడం ప్రారంభించారు. విరామంలేకుండా అమెరికా వాసులకు సేవచేస్తున్న స్వామీజీ పట్ల ఆకర్షితులై

కొన్నివందల మైళ్ళనుండి, ఇతర రాష్ట్రాలనుండి కూడ భక్తులు రావడం మొదలైంది. స్వామీజీ, ఆత్మారామ్ రాకపోకలకు దారిచేతి ఖర్చులకు మాత్రమే కాకుండా స్వామీజీకి దక్షిణగా వచ్చిన ధనమంతయు వారి పేరుతో బ్యాంకులో వేసి, తిరిగి భారతదేశం వచ్చేటప్పుడు అనేక వస్తువులను ఆశ్రమానికి పంపి తనయొక్క ఉదారత్వాన్ని, దివ్యత్వాన్ని చాటుకున్నారు మదర్ మరియ.

తిరుగు ప్రయాణంలో మద్రాసుచేరిన తర్వాత మాతృమూర్తి కమలాదేవి టోంబేట్, శ్రీ ఆనందరావుగారు (కొంకిణి పూర్వీకం) మరియు వారి ముగ్గురు కుమార్తెలు మనోరమదేవి, సుశీలారాణి, సుమతి వారికి స్వాగతం పలికారు. మద్రాసులో స్వామీజీ కార్యక్రమం ఈ పుణ్యదంపతుల ప్రేమ, వాత్సల్యము తోనే ప్రారంభం అయినది. స్వామీజీ సందేశాలను వ్యాప్తి చేయడానికి అనువుగా వుంటుందని మద్రాసు భక్తుల ద్వారా మొట్ట మొదటిసారిగా ప్రింటింగ్ మిషన్ కొన్నారు. ఆశ్రమ అభివృద్ధి నిమిత్తం స్వామీజీ ఇద్దరు గురుకుల బాలురను కూడ తీసుకొని భక్తులను కలుస్తున్నప్పుడు వ్యాపారస్థులైన దుబాషి, నమ్మాళ్వార్, అతని తండ్రిగారు, స్వామీజీ బాల్యస్నేహితులు సహకరించుట ప్రారంభించారు. బొబ్బిలి మహారాజావారు మరియు వారి కుమారుడు ఆశ్రమానికి ఎప్పుడూ రాలేదు. కాని నిశ్శబ్దంగా ఎంతో సహాయసహకారాలను అందించారు. ఆ తరువాత వారి మనుమలు మనుమరాండ్రు ఆశ్రమానికి అతిసన్నిహితులై, ఆశ్రమంలో కుటీరం కట్టించి నేటికి వారి సత్సంబంధాలను కొనసాగిస్తున్నారు.

## పూజ్యశ్రీ స్వామి రాజేశ్వరానంద, చెన్నై

సుమారు 1917సం॥ నుండి శ్రీ రాజేశ్వరానందస్వామి, మద్రాసునుండి వచ్చి ఆశ్రమంలో వుంటూ స్వామీజీకి అన్నివిధాల సహకారిగా వున్నారు. ఆత్మారామ్‌కు ఆంగ్లము చదువుట వ్రాయుట నేర్పారు. ఆయనతోపాటు బ్రహ్మచారి టి.ఎమ్.పి. మహాదేవన్‌ని కూడ తీసుకొచ్చారు. వీరు ఆదిశంకరాచార్యుల వారి అద్వైత వేదాంతాన్ని ఆచరిస్తూ బోధించారు. స్వామీజీ అమెరికా వెళ్ళిన సమయంలో వీరు, ఆశ్రమ భక్తుల మరియు ఆశ్రమాభివృద్ధికి, తమశక్తివంచన లేకుండా కృషిచేశారని స్వయంగా ఓంకార్

స్వామే వ్రాశారు. వరదల సమయంలో జరిగిన నష్టాన్ని స్వయంగాచూచి సహాయకార్యక్రమాలు చేపట్టారు. వీరు 32 సం॥లు ఆశ్రమ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. తరువాత కాలంలో చెన్నైలో వారు స్థాపించిన ఉపనిషత్ విహార్‌లో స్వామీజీ కోటగిరి రాకపోకలలో తప్పకుండా వారిని దర్శించేవారు.

మదర్ మరియ మరియు కాలిఫోర్నియా, న్యూయార్క్‌ల నుండి భక్తులు స్వామీజీని అమెరికా రమ్మన్న విన్నపానికి సమాధానంగా మూడవసారి 1928వ సం॥లో ప్రయాణం అయ్యారు. అప్పటికే మాతృఆశ్రమంలో విద్య వైద్య, ముద్రణాలయం, పత్రికల ముద్రణ, తపాలా సౌకర్యం, ఆశ్రమ రోడ్డు నిర్మాణం మొ॥లగు సేవలతో శాంతియుతంగా ఆశ్రమం సాగుతోంది. మరియా ఆశ్రమం కేంద్రంగా చేసుకొని స్వామీజీ శాంతి సందేశాలు అమెరికన్లకు అందిస్తున్నారు. మరియా మాత, రాల్ఫ్ ఎంట్రికన్‌లు స్వామికి ఇరువైపులా కూర్చొని ఆయన్ను అందరికి పరిచయం చేస్తూ, తమ ఆధ్యాత్మిక పుత్రుని కార్యం కోసం అహరహం కృషిచేశారు. తత్ఫలితంగా ఎందరో భక్తులు అమెరికనులే కాదు అనేక దేశస్థులు స్వామీజీపట్ల ఆకర్షితులైనారు. ఆయన్ను "పీస్ స్వామి" అని సంభోదించడం ప్రారంభించారు. ఆయన ప్రబోధాలకన్నా ఆయన ఓంకార ఉచ్ఛారణ, ఆయన సన్నిధి ప్రజలకు ఎంతో శాంతిని ఆనందాన్ని కలిగించినది.

రోసిక్రూషియన్ సభలు, ప్రసిద్ధమైన చర్చ్‌లు, యూనిటి సెంటర్లు, న్యూథాట్ సొసైటీలు, బహాయి గ్రూపులు, సూఫీమీటింగ్‌లు, థియోసాఫికల్ సొసైటీలు, గృహాలు ఎక్కడ అవకాశం లభిస్తే అక్కడ స్వామీజీ తమ జీవిత ధ్యేయాన్ని వ్యాపింపచేశారు. అమెరికాలోని న్యూజెర్సీ, వాషింగ్‌టన్ డి.సి. ఫ్లోరిడా, కాలిఫోర్నియా, హాలీవుడ్, లాస్‌ఏంజల్స్, పోర్టులాండ్ మొదలగు ఎన్నోప్రదేశాలలో శాంతిసభలు జరిగాయి. శ్రీరామతీర్థులతోపాటు, శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద వారి ప్రేరణ కూడ స్వామి ఓంకార్‌కు కలదు. స్వామి తురియానందవారు శాన్‌ఫ్రాన్సిస్కోలో స్థాపించిన శ్రీశాంతి ఆశ్రమం, (అద్వైత ఆశ్రమం) స్వామీజీ దర్శించారు. న్యూయార్క్ రామకృష్ణమఠం అధ్యక్షులు శ్రీ బోధానంద వారు కూడా స్వామి శాంతిసభకు వచ్చారు. శ్రీ రామకృష్ణ పరమహంసవారి ప్రత్యక్ష శిష్యులు శ్రీ స్వామి

శివానందవారి శిష్యులైన శ్రీధనగోపాల్ ముఖర్జీ, స్వామి ఓంకార్ పరస్పర ప్రేరణాదాయకులుగా వ్యవహరించేవారు. అమెరికా అధ్యక్షుడుగా పోటీచేసిన శ్రీ ఎడ్‌గర్టన్, లియో టాల్‌స్టాయ్ కుమారుడు కౌంట్ ఇలియా టాల్‌స్టాయ్ వంటివారు శాంతిసభలలో పాల్గొని ప్రేరణ పొందారు. న్యూయార్క్ పీస్ సెంటర్ ప్రారంభించిన శ్రీమతి జె.డి.లిల్లీ, లాస్‌ఏంజెల్స్ సెంటర్ ప్రారంభించిన డా॥ హెన్రీగ్రోస్ మాత్రమే కాకుండా ఎందరో భక్తులు స్వామికార్యానికి, మాతృ ఆశ్రమ అభివృద్ధికి ఎంతో సహాయం చేశారు. తర్వాత కాలంలో విదేశాల నుండి ఎందరో భక్తులు మాతృ ఆశ్రమానికి వచ్చారు. ఇక్కడ నివసించారు. స్వామీజీ సాహిత్యాన్ని వారి వారి భాషల్లోకి స్వేచ్ఛగా అనువాదం చేసుకొని వారి వారి దేశాల్లో ప్రాంతాల్లో స్వామి లక్ష్యాన్ని ప్రచారం చేసారు.

స్వామీజీ ఆశయసిద్ధికోసం అమెరికా భారతదేశానికి ఇచ్చిన ఒక బహుమతి న్యూజెర్సీవాసి సిస్టర్ ఎలెన్ సెయింట్ క్లేయర్ నోవాల్టు, సోదరి సుశీలాదేవి. ఆమె స్వామీజీ కార్యసిద్ధికోసం తనను తాను సంపూర్ణంగా సమర్పించుకొన్నది. ఆమె 1931వ సంవత్సరంలో మాతృఆశ్రమం వచ్చారు. స్వామీజీ ఆమెకు భారతదేశాన్ని పరిచయం చేయాలన్న దృష్టితో, మరియు విదేశీయులు వుండగలిగే చల్లటి ప్రకృతిపరమైన ప్రదేశములో ఒక శాంతి ఆశ్రమ శాఖవస్తే బాగుంటుందని భావించి స్వామీజీ, సోదరి సుశీల, ఆత్మారామ్, మాతృశ్రీరత్నం, రామారావు మొదలగువారు ఉత్తరదేశ యాత్ర సుమారు 1932 మార్చిలో ప్రారంభించారు. ఆ యాత్ర గురించి “సోయింగ్ సీడ్స్ ఎలాంగ్ ఇండియన్ రోడ్స్” అన్న వ్యాసాలలో సోదరి సుశీల వివరించారు. మద్రాసు, బరోడా, ఆగ్రా, కాశ్మీరు, మథుర, బృందావనం, సియాల్‌కోట, శ్రీనగర్, రావల్‌పిండి, ఋషికేష్, అమృత్‌సర్, లక్నో, కాశీ మొ॥ ప్రదేశాలను సందర్శించారు. అనేకమంది పాతభక్తులను, క్రొత్త భక్తులను దేశ విదేశీయులను కలుస్తూ శాంతిసందేశాలు ఇస్తూ, భజన, ధ్యానము చేసుకుంటూ ఆ యాత్ర సాగించారు. “స్వామీజీ సాధారణంగా తన అంతః ప్రేరణతోనే బోధచేయుట, ప్రయాణం కొనసాగించుట చేసేవారు. అప్పుడప్పుడు బైబిలు, భగవద్గీత, ఇమిటేషన్స్ ఆఫ్ క్రీస్తు, జీవన్ముక్తి

వివేకము వంటి గ్రంథాలను పరిశీలించేవారు. స్వామీజీకి బహిరంగ సభలలో ప్రసంగించుట ఇష్టములేదు. తమవద్దకు భక్తితో వచ్చి,చెప్పినది మననము చేసి ఆచరణలో పెట్టేవారంటేనే ఇష్టము. అందుకే ఆయన జీవితకాలంలో జనసందోహాలు, పెద్ద పెద్ద బహిరంగ సభలకు ఆయన వీలైనంతవరకు దూరంగా వుండేవారు" అని సోదరి సుశీల వ్రాశారు.

తేది 9-11-1952 సోదరి సుశీలగారి జన్మదిన సందర్భంగా జ్ఞానేశ్వరి మాతాజీ ఒక సందేశము ఇచ్చారు. "నా చిన్నవయస్సులోనే నేను వినయ పూర్వకంగా ఆమెను సేవించాను. ఇతరులపట్ల ఆమె చూపించే ప్రేమ సముద్రంవలె అంతులేనిది. ఆమెను ఒక్కసారి కలిస్తే జీవితంలో మరి మరిచిపోలేరు. ఆమెనుండి స్వచ్ఛత, శుభ్రత వంటి ఎన్నో గుణాలను మనం నేర్చుకోవచ్చు. ముఖ్యంగా రోగపీడితులు, మూగజీవులపట్ల ఆమెకు అనంతమైన కరుణ వుండేది. ఆమెకు జన్మనిచ్చిన దేశం గొప్పది. ఆమె నివసించిన మన మాతృదేశం ముఖ్యంగా శాంతి ఆశ్రమం ఎంతో గొప్పది. ఎంతోసుఖవంతమైన జీవితాన్ని త్యజించి అన్ని బాధలు, కష్టనష్టాల మధ్య ఆమె ఒక విదేశీయురాలిగా కాకుండా ఈ దేశస్థురాలి లాగానే ఉండేది. ఆమె వస్త్రధారణ, ఆహారము ఎంతో సరళంగా ఉండేవి."

శ్రీశాంతి ఆశ్రమము చుట్టును కొండలుగలిగి కడు విశాలమైయొప్పు సమప్రదేశమున, వివిధఫలవృక్షములతో అలరారు చక్కని తోటనడుమ నిర్మింపబడియున్నది. ఇది ప్రపంచమునగల మానవులందరకును శాంతికైవల్యమై సర్వమతములవారును తమ తమ ధర్మముల ననుసరించి పరమార్థ సాధన చేసికొనుటకు అనువుగా ఉన్నది. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, బౌద్ధులు మరియు ఇతరులును దేశజాతిమత వివక్షతలేక స్వేచ్ఛగా తమతమ అనుష్ఠానములను జరుపుకొనవచ్చును. ఎల్లరకును ప్రీతిపూర్వకమగు స్వాగతము. ఈ ఆశ్రమం ప్రాచ్య పాశ్చాత్య పద్ధతులతో గూడియున్నది. ఇది ఆంధ్ర ప్రదేశ్‌లో సుప్రసిద్ధమైన ఆశ్రమము. ఇందెందరో ఆచార్యులు, స్వాములు, తమ ప్రథమపాఠములనంది ప్రపంచఖ్యాతి బడసిరి.

స్వామి ఓంకార్, శాంతిఆశ్రమ సంఘ సభ్యులకు అంతఃప్రేరణను కలిగిస్తూ నాటి నుండి నేటివరకు తమ కార్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు వుంటుంది.

అందుకే ఈ భగవత్ కార్యంలో లెక్కింపలేనంత మంది తమ జీవితాన్ని సాఫల్యం, సార్థకత చేసుకున్నారు అనుటలో అతిశయోక్తి ఎంతమాత్రము లేదు. తేది. 13–5–1929 నుండి 18–5–29 వరకు మాతృ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి నుండి ఉప్పల సత్యనారాయణగారు, కక్కిరాల రామారావుగారు పాల్గొనుటేకాక వారి జీవిత పర్యంతం ఆశ్రమానికి అన్నిరకాల సేవలను అందించిన ధన్యజీవులు. సుమారు 1928వ సం॥ నుండి డా॥ జి.గ్రిఫిస్‌హాలం (మదర్ సేవాదేవి) యం.డి. ఆశ్రమంవచ్చి వెళుతూ సుమారు 25 సం॥ సేవ చేశారు. నాడు ఆశ్రమాన్ని భారతదేశంలోని వివిధ ప్రాంతాలవారే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, డెన్మార్క్, చైనా, సిలోన్, ఆఫ్రికా, జపాన్ మరియు ఇంకా అనేక దేశస్థులు సందర్శించారు.

**తునిశాఖ :** 1935లో డా॥ గైనేడి వెంకట అప్పారావు & శ్రీమతి లక్ష్మీ నరసమ్మ దంపతుల ప్రేరణతో తునిలో శాంతిఆశ్రమ శాఖ వెలసినది. ప్రత్యేకంగా హరిజనుల శ్రేయస్సు కొరకు. తేది 25–3–1935న 60మంది హరిజనులు తుని నుండి 40 మైళ్ళు నడచి నామసంకీర్తనచేస్తూ మాతృ ఆశ్రమానికి వచ్చారు. స్వామీజీ స్వయంగా హరిజన వాడలో వారి సామాజిక ఆధ్యాత్మిక అభివృద్ధికోసం తరగతులు నిర్వహించేవారు. 1959 జనవరి తునిలో, శ్రీ సమయమంతుల గున్నయ్యగారు (మంచి సేవా తత్పరులు) అచట శాంతి సభ ఏర్పాటుచేసి స్వామీజీని ఆహ్వానించిరి.

## పిఠాపురం రాజవంశస్తులు

శ్రీ ఆర్.వి.కె.ఎమ్ సూర్యారావు బహదూర్‌గారు సుమారు 1928వ సంవత్సరములో మొదటిసారిగా స్వామీజీని హాలివుడ్‌లో కలసినప్పటినుండి ఆకర్షితులై తమ సేవలు అందించటం ప్రారంభించారు. 1944–1949 వరకు ఆశ్రమానికి గౌరవ అధ్యక్షులుగా వున్నారు. సకుటుంబముగా బంధుమిత్రులతో తేది 11–10–1951న ఆశ్రమం సందర్శించి శాంతిని పొంది వెళ్ళారు. స్వామీజీ వీరిని ప్రేమతో శ్రీతమ్ము అని పిలిచేవారు. రాజ్‌కుమార్‌గారు చెన్నైలో తమ భవనానికి ఓంకార్ అని, తమ వేలి ఉంగరంలో, పూజామందిరంలో ఓంకార్ ఛాయాచిత్రాన్ని వుంచుకొని వున్నారు. వారికి శాంతిప్రార్థన అంటే మిక్కిలి ప్రియం. అప్పటి పుదుక్కోట్టై

రాజుగారిని శాంతి ఆశ్రమ జీవిత పోషకులుగా చేశారు. స్వామీజీని కేరళప్రాంతంలోని తిరువాన్కూరు మహారాజావారి వద్దకు తీసుకొని వెళ్ళిరి.

- **సత్యలింగం నాయకర్ ధర్మనిధి** ద్వారా శ్రీ సత్యలింగం నాయకరు గారు, కాకినాడ మరియు డా॥ లక్కరాజు సుబ్బారావుగారు ఆశ్రమానికి ఎనలేని సేవచేసిరి.
- **శ్రీ యన్.జి.రంగాగారు** మరియు వారి సతీమణి ఆశ్రమమునకు చేస్తున్న సేవలను స్వయంగా చూచిన నాటి నుండి ఆంధ్రరాజకీయ నాయకులు శ్రీ కళా వెంకట్రావు, యం. తిరుమలరావు, కల్లూరి చంద్రమౌళిగారు ఆశ్రమమును పలుమారులు దర్శించి ఎంతో గౌరవ భావముతో వుండేవారు.
- **1953 అక్టోబరు : శ్రీ పిక్ హెూవరు,** ఆస్ట్రేలియా ఆకాశవాణిలో స్వామీజీ సందేశాలను ప్రసారము చేశారు. హాంకాంగ్ మలయాలలో కూడ స్వామీజీ భక్తులు విలసిల్లినారు.
- **1952 ఆగస్టు: పీస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండిక్ స్టడీస్,** శాంతి భారతీ సదస్, వాల్తేరు శాఖలో శ్రీ కె. సచ్చిదానందమూర్తి గారి ప్రోత్సాహము, ప్రోద్బలముతోడను ఈ సదస్సు ప్రారంభించబడినది.
- **శ్రీమతి స్ఘల్ట్జ్** అను స్త్రీ రత్నము స్వామీజీ రచనలను జర్మన్ భాష లోనికి అనువదించి DIE WEISSE FAHNE (White Flag) అను పత్రికయందు 1953వ సం॥ సమయములో ప్రకటించారు.
- **శ్రీరామ్ పదార్థలాలాజీ,అడ్వొకేట్ పాట్నా హైకోర్టు,** చాప్రా, బీహారు ఆశ్రమానికి మిక్కిలి సేవచేసిరి. (అక్టోబరు 1953)
- **1954 జనవరి :** మరికొందరు విదేశీభక్తులు స్మరణీయులు–మిస్ ఎలిజబెత్ అచిలీన్, శ్రీ&శ్రీమతి టెర్రిసన్, మిస్ రుత్, శ్రీమతి ఇ.బి. హొగన్ (జగదంబ) స్థాపకురాలు–హాలీవుడ్ శాంతిఆశ్రమశాఖ. స్విట్జర్లాండ్ నుండి శ్రీ ఆత్మానందజీ, శ్రీమతి గంగామాయి & బ్రదర్ వ్యాస, హాంకాంగ్ నుండి బి.ఒ.ఫోర్స్టర్, శ్రీమతి ప్రేమాదేవి మొ॥వారు.

- **1954 జనవరి :** మాతృ ఆశ్రమంలో ఎక్కువకాలం నివసించినవారు– రష్యానుండి శ్రీ పీటర్ జెవెట్ స్కై, కోలాలంపూర్ నుండి బ్రదర్ చిన్నయ్య, హాలండ్ నుండి డా॥ ఫ్రిస్ హోల్క్.
- **1954 జనవరి :** స్వామి రామతీర్థవారి ప్రత్యక్ష శిష్యులు **పూజ్యశ్రీ స్వామి నారాయణతీర్థ** రెండుసార్లు మాతృ ఆశ్రమాన్ని దర్శించి స్వామీజీ మరియు సోదరి సుశీల యొక్క సేవానిరతిని కొనియాడారు.
- **1954 జనవరి :** స్వామి ఓంకార్ యొక్క ప్రగతినిచూచి ఓర్వలేక ఆయన మీద అపవాదులువేస్తే శ్రీ కేశవతీర్థస్వామి పత్రికాముఖంగా తీవ్రంగాఖండించారు. ప్రతి మహాత్ముడికి ఇలాంటి కష్టాలు తప్పట్లేదని వ్యాఖ్యానించారు.
- **సోదరి శార్వాణిదేవిగారు,** హరికథాగాయని. అనేక సంవత్సరాలు స్వామీజీ భక్తురాలిగా ఆశ్రమం వస్తూవుండేవారు. సాధన సేవలో తమ జీవితం సఫలీకృతం చేసుకున్నారు.
- **1954 మే : శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు,** శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు (పులిమేరు) గయలో అఖిల భారత సర్వోదయ సభలలో పాల్గొని తర్వాత శాంతి ఆశ్రమభక్తులు శ్రీరామపదార్థలాల్, ఛాప్రా (బీహార్)లో ఏర్పాటుచేసిన పౌరసభలోను, సారనాథ్ శ్రీరామతీర్థ ఆశ్రమములోను, అలహాబాద్‌లో నివసిస్తున్న శ్రీమహాత్మా శాంతి ప్రకాశ్‌జీ వారు రామతీర్థ ప్రతిష్ఠాన్ అధ్యక్షులు వారితోను, శ్రీ యస్. పాపారావుగారు జంషెడ్‌పూర్‌లో ఏర్పాటుచేసిన సభలోను, ఖరగ్‌పూర్‌లోని కొందరు ఆశ్రమ భక్తులకు స్వామీజీ సందేశము, శాంతి ఆశ్రమ కార్యక్రమాలను వ్యాపింపజేసి వచ్చారు.
- **1954 మే : మాతృ ఆశ్రమంలో శ్రీ షిరిడిసాయిబాబా** నిదర్శన స్మృతి చిహ్నంగా 'సాయితటాకము' (ప్రస్తుతం బాలురవసతి గృహం) బాటసారులకు పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో వుండేటట్లు అమర్చినారు స్వామీజీ. ఈ తటాక నిర్మాణానికి తమ ఆశీర్వాదంగా ఋషికేష్ శ్రీ శివానందస్వామివారు రూ.పది విరాళము పంపినారు.

- **1954 ఆగస్టు (ఏకాహములు, తోటపల్లి ఆశ్రమము):** ఒకదానికంటె మరియొకటి ఎక్కువ ఉత్సాహముగను, జయప్రదముగను నిర్వహించారు. ఇరుగు పొరుగు గ్రామాలేకాకుండా తుని, పెద్దాపురం, కాకినాడ, రాజమండ్రి నుండి కూడ భక్తులు వచ్చారు. ఆ తర్వాత తోటపల్లి ఆశ్రమవాసులు ప్రతిపౌర్ణమికి ఏకాహము చేయుట చివర్న స్వామీజీ సందేశము ఇచ్చుట రివాజు.
- **విజయవాడ సాయిభక్తులు శ్రీ మాజేటి రామమోహనరావుగారు,** శ్రీ చింతా సర్వారావుగారు, శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు, తూ.గో.జిల్లా హైవేస్ ఇంజనీరు, విశాఖపట్నం నుండి కాంట్రాక్టర్ శ్రీ మండపల్లి సత్యనారాయణగారు ఆశ్రమానికి ఎనలేని సేవ చేశారు.
- **1954 : సుమారు 1954 నుండి బొంబాయి వాస్తవ్యులు** మంచి గాయకులు శ్రీ దాదాబాయిగారు, మరియు 1956లో మాతృశ్రీ కమలా తొంబేట్, రిటైర్డు క్వీన్ మేరీ గవర్నమెంట్‌కాలేజ్ ఫర్ ఉమెన్, చెన్నై వారు స్వామీజీ సన్నిధిలో మాతృఆశ్రమ సేవలో తరించినారు.

## ప్రేమ సమాజము, విశాఖపట్నం

1940వ సంవత్సరములో స్వామి ఓంకార్ ఆశీర్వాదబలముచే శ్రీ మారెడ్ల సత్యనారాయణగారు దీన్ని ప్రారంభించారు. శ్రీ రమణగారు దీని కోసం తమజీవిత సర్వస్వం త్యాగం చేశారు. అనాధ ప్రేత సంస్కారము, అనాధలు, నిస్సహాయులు, కుష్ఠరోగులు, మొదలగు వారికి సేవచేయుట అనేది అంతసామాన్య విషయంకాదు. ఎంతో ఆత్మబలం, ప్రేమ, దయ, కరుణ వుండాలి. అందుకే స్వామీజీ వారు అనేవారు, "శ్రీ రమణగారు ఏ విధంగా ప్రేమ సమాజములో సేవచేస్తున్నారో చూచిన, నేర్చుకొనిన, మనము కూడ అందరిని దైవతుల్యులుగ నెంచి సోదర మానవులకు ఉత్తమరీతిన సేవచేయ గలుగుదుము." స్వామీజీ వాల్తేరు శాఖకు వెళ్ళినపుడు తరచూ అక్కడికి వెళ్ళేవారు. ప్రేమసమాజం బాలికలకు శాంతి ఆశ్రమంలో శిక్షణా తరగతులు నిర్వహించేవారు.

✦ **21-1-1955 : విశ్వశాంతి చిహ్నం** (12అడుగులు) ప్రారంభోత్సవం మహన్యాసపూర్వకమగు అభిషేకముతో, సహస్రనామయుత లక్షపత్రి పూజతో, ప్రణవనాదముతో, వేద పఠనముతో ప్రతిష్ఠించబడెను. తరువాత శ్రీగరిమెళ్ళ కృష్ణమూర్తిగారు (మాజీ జిల్లాజడ్జి), వారి సతీమణి సహస్రనామాలతో లలితాదేవిని ఆరాధించి, విశ్వచిహ్నము ఎదుట భగవద్ధ్యానము చేసిరి. మరునాడు శ్రీ సాయీ సహస్రనామ పూజచేసిరి. స్వామీజీ ఎవరు ఏ పూజ చేయాలని వచ్చినా, తనకు పాదపూజ చేయాలని వచ్చినా, ఆ విశ్వశాంతి చిహ్నమునకే చేయమని బోధించే వారు.

## స్వామీజి షష్టిపూర్తి మహోత్సవాలు (21.1.1956 - 30.1.1956)

1956వ సంవత్సరంలో జనవరి 21 నుండి 31వ తేదీ వరకు స్వామి ఓంకార్ షష్టిపూర్తి మహోత్సవాలను స్వామీజీ మాతృ ఆశ్రమంలో లేకపోయినప్పటికి భక్తులు గొప్పగా జరుపుకున్నారు. "స్వామి మరణించెను ఓంకారం మాత్రమే సజీవంగా వుంది" అని అంటారు స్వామి ఓంకార్. కాబట్టి ఇలాంటి ఉత్సవాలు లోకకళ్యాణంకోసమే జరుపబడతాయి. ఈ సందర్భంగా ఆశ్రమంలో పెద్ద ఎత్తున అన్నదానం, వస్త్రదానం, అఖండ నామసంకీర్తనం, భజనలు, హరికథలు, బుర్రకథలు, యజ్ఞాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఎందరో మహాత్ములు, సన్యాసులు, విద్యావంతులు, పామరులు ఆ కార్యక్రమాలల్లో పాల్గొనిరి. కోటి పత్రిపూజ కూడా జరిగెను.

✦ **1956 ఆగస్టు : ఆశ్రమ మేనేజరు శ్రీ రాజా వై.బెన్నయ్య దొరగారు** వెంకటనగరం వాస్తవ్యులు. 1968లో ఆశ్రమ మేనేజింగ్ కమిటి మెంబరు, పంచాయతి సమితి అధ్యక్షులు, ఆశ్రమ ట్రస్టుబోర్డు మెంబరుగా వున్నారు. పశువుల ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేశారు. వీరి తాతగారైన శ్రీ వీరయ్యదొరగారు సుమారు 20 ఎకరాల భూమిని ప్రప్రథమముగ ఆశ్రమానికి దానం చేశారు. వీరిజీవితకాలం అంతా ఆశ్రమానికి ఎనలేని సేవచేసిన ధన్యజీవి.

- **19-11-1956 : డాక్టరు శ్రీ మాధవరావుగారు,** హైదరాబాద్, తోటపల్లి చుట్టుప్రక్కల గ్రామాలలో సంచారవైద్య సేవాదళములో మిక్కిలి సేవచేశారు. చిరంజీవి ఝాన్సీలక్ష్మి, శ్రీ మిత్రాణీగారు. శ్రీ గుంటక నరసయ్య పంతులుగారు, హైదరాబాద్, ఆశ్రమానికి ఎనలేని సేవ చేసిరి.

- **శ్రీ దర్భావేంకట శివరామదాసుగారు, కాకినాడ.** పిఠాపుర సంస్థాన న్యాయవాదిగా పేరుపొందిరి. ఆశ్రమంలో ఎట్టి చిక్కులు సంభవించి నను తమ చివరి వరకు అండగా నిలిచి స్వామీజీ భక్తులలో అగ్రస్థానము పొందిరి.
- **శాంతి ఆశ్రమంలో ఒక అద్భుతమైన విషయం–** 100 ఎకరాల భూమి అంతటికి ప్రతీమూలకు నీటిని అందిస్తున్న చాలా వెడల్పైన పెద్దపెద్ద బావులు వున్నాయి. అందులో ఐదుబావులు సుమారు 25–30 అడుగుల లోతు, నిర్వాణమందిరానికి దగ్గరగా వున్న బావి మాత్రం 55–60 అడుగుల లోతులో వున్నవి.
- **1960 జనవరి : ఫ్రాన్స్‌నుండి వచ్చిన శ్రీ లీక్వీసు వీసు** శాంతిప్రార్థనను ఫ్రెంచ్ భాషలోకి తర్జుమాచేసి వ్యాప్తిచేశారు.
- **1960 జనవరి :** శ్రీ ముత్తంగి అయ్యన్నగారు, శ్రీగాది రామయ్యగారు, ఆశ్రమ నివాసులు పార్శీ సోదరీమణులు సోదరి ఫిరోజ్‌గాంధీ, సోదరి మోతిమెనక్షీ (బొంబాయి) కాశ్మీరు నుండి వచ్చిన డాక్టరు జి.వి.యస్ మూర్తిగారు, శ్రీమతి కమలాంబగారు, రాజమండ్రి వాసులు శ్రీ భీమ రాజుగారు, కక్కిరాల ఆత్మారాంగారు, శ్రీ ఆదివరాహంగారు, శ్రీ డా॥ నాగేశ్వరరావుగారు, డా॥ మల్లికార్జునరావుగారు, శ్రీమతి వేపా కామేశ్వరమ్మగారు, శ్రీమండపల్లి అరవిందంగారు, శ్రీ తటవర్తి వెంకట స్వామిగారు, డా॥ మార్కండేయులుగారు, (సుశీలా సంచార వైద్య సేవాదళం) మొ॥వారు ఆశ్రమాన్ని సేవించారు.
- **12-9-1960 :** మాతృ ఆశ్రమంలో సెంట్రల్ సోషల్ వెల్‌ఫేర్ బోర్డు వారి సహాయమున స్త్రీ వయోజన విద్యాలయం ప్రారంభించారు. సభలో సోదరి ఫిరోజ్‌గాంధీ మాట్లాడారు.

- **1962 ఫిబ్రవరి :** కర్నల్ రాజుగారు, శ్రీ రావు సీతారామస్వామిగారు, హెడ్‌మాస్టర్, పిఠాపురం, డా॥ జార్విస్‌గారు, వారి కుమారుడు శ్రీ దేవరముగారు, పిఠాపురం, శ్రీ మిత్రాణి బ్రదర్స్ వారు, హాజీ జమాల్ వారు, హెచ్.ఎమ్.ఎస్. జమాల్‌గారు ఆశ్రమానికి ఎనలేని సేవచేసిరి.

- **1962 జూలై : డా॥ (సాధు) నారాయణస్వామిగారు,** చందవరం, గుంటూరు, పరమభక్తులు, సేవాపరులు. ఆశ్రమానికి వైద్యసేవను చేశారు. వారు మరణించిన తర్వాత వారి కుటీరంలో స్వామీజీ కౌపీన ధారియై ధ్యానములో వున్న ఫోటోను చూసి స్వామీజీ మిక్కిలి ఆశ్చర్యానికిలోనైనారు. ఆ ఫోటో తప్ప ఆ కుటీరంలో మరే ఇతర దైవ పటములు లేవు.

- **శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారు** (మినిష్టరు) వీరు ఆశ్రమమునకు, శ్రీ స్వామీజీ హృదయమునకు చాల సన్నిహితులు.

- **1967 మార్చి : శ్రీ రాజవత్సవాయి శ్రీ వెంకట సూర్యనారాయణ జగపతిరాజు బహదూర్, తుని.** వారు అనారోగ్యంగా ఉన్నారని చూడడానికి స్వామీజీ వెళ్లారు. రాజాస్థానములో వారు కూర్చొనెడి సింహాసనముపై స్వామి ఓంకార్‌ను కూర్చోబెట్టి, గౌరవించి వేదాంతగోష్ఠి, ప్రార్థన ధ్యానాదులు సలిపి వారి నిత్యప్రార్థన మందిరంలో స్వామీజీచే ప్రార్థన చేయించిరి.

- **25–1–1967 :** అగరవత్తులు, సబ్బులు తయారీచేయుటకు భవన నిర్మాణానికి పునాది వేశారు.

- **1969 ఫిబ్రవరి :** మాతృఆశ్రమంలో **శ్రీ వాసవి సదన్ భవన నిర్మాణము**నకు మొట్టమొదట నడుంకట్టిన వారు సమయమంతుల శ్రీ పెద గున్నయ్యగారు–తుని, శ్రీ కేదారశెట్టి సుబ్బారాయుడుగారు మరియు శ్రీ చిట్టూరి స్వామిగారు. ఆ కాలంలో భవన నిర్మాణాలకు కృషిచేసిన మరికొందరు భక్తులు, సోదరి వెంటకనరసమ్మగారు, కన్నాపురం శ్రీ తిరుపతిరావుగారు, లక్కవరం, శ్రీ గాది రామయ్యగారు, శ్రీ పొట్నూరి స్వామిబాబుగారు నరసన్నపేట, శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావుగారు శ్రీ

ఎమ్.వి. నారాయణమూర్తిగారు, నల్లంవారు, శ్రీరామకృష్ణగారు, శ్రీ రమణ నాయుడు గారు–వాల్తేరు ఆశ్రమం మేనేజరు, వారి కుమార్తెలు శ్రీయుతులు జగదంబ, సరోజినిగారు, శ్రీ నాగుబాయమ్మగారు, మదరాసు మొ॥వారు.

✧ **7-4-1970 :** రాజమండ్రిశాఖ శ్రీ నాళం రాజారావుగారి గృహం లోను, చివటంశాఖ (తణుకుతాలూకా) శ్రీ బాల బ్రహ్మానందస్వాముల వారిచే మరియు లక్కవరంశాఖ (రాజోలు తాలూకా) శ్రీ మంగిన తిరుపతిరావుగారి గృహంలోను ఏర్పరచబడినవి.

✧ మాతృ ఆశ్రమ మేనేజరు శ్రీరావు లక్ష్మణరావుగారు చక్కటి సేవ ఆశ్రమానికి అందించారు.

✧ అమెరికా సోదరుడు జాన్ రెనాల్డు, కాలిఫోర్నియా సోదరి సుశేనా మరల కొంతకాలము మాతృ ఆశ్రమంలో సేవచేయుటకు విచ్చేసిరి. ఆశ్రమ సేవలో 3 సం॥ వారి జీవితం సార్థకమొనర్చుకొనిరి.

## ఉప్పాడ శాఖ - మౌనాశ్రమం

తేది 31-1-1971; స్వామీజీ ఉప్పాడ శాంతి సభలో ప్రసంగించిరి. సోదరి సుశేనా కూడ వెళ్ళినారు. తేది. 6-3-1976 శ్రీ జ్యోతుల కాశీస్వామి, శ్రీ రావు వెంకట్రావుగార్ల కృషితో మౌనాశ్రమము పేరుతో ఉప్పాడశాఖ వెలసినది. 1977 మార్చి ఉప్పాడలో స్వామి చిదానంద గారిని “చిదానంద పాఠశాల” నడుపుటకు స్వామీజీ నియమించారు. 1984 మే స్వామి రామానందతీర్థ వారి (ఉప్పాడస్వామి) ఆధ్వర్యంలో నిత్యప్రార్థనలు భజనలు జరిగాయి. 21-1-1985 స్వామీజీ జయంతి సందర్భంగా వెయ్యి మందికి అన్నదానము, 21-1-1986లో 3000 మందికి అన్నదానము జరిగినది. స్వామీజీ పలుమార్లు దూరప్రాంతాల భక్తులు వచ్చినపుడు ఈ ఆశ్రమానికి స్వయంగా తీసుకొని వెళ్ళేవారు. మరియు జ్ఞానేశ్వరిమాతాజీవారు వారి జన్మదినము సమయంలో ఇక్కడ పలుమార్లు మౌనము, ధ్యానము, ప్రార్థనతో గడిపేవారు. ఆ తరువాత సముద్రతీరమునకు దగ్గరలో వుండుట వలన ఉప్పెనలో అది కొట్టుకొని పోయినది. సముద్రుడు ఆ ఆశ్రమమును తనలో లయం చేసుకొనెను.

- **1972 అక్టోబరు :** శ్రీ రామారావుగారు, శ్రీ రాజాజీ, శ్రీ కేదారశెట్టి సుబ్బారాయుడుగారు, జ్ఞానేశ్వరి, శాంతి, శేషమాంబ, రావు సీతాదేవి, లక్ష్మి, సీతవంటి వారల స్వార్థరహితమైన జీవితాల అహర్నిశల కృషి ఆశ్రమానికి సంపద అని స్వామీజీ వ్రాశారు.
- **శ్రీమతి సి. అమ్మన్నరాజా (మాజీ లోక్‌సభ సభ్యురాలు)** ఆశ్రమంలో కొన్నాళ్ళుండి సేవచేశారు. మాతృశ్రీ రుత్తోంజీ, హాంకాంగ్ ఆశ్రమ అభివృద్ధికి సుమారు 40 సం॥ సేవచేసి దైవసాయుజ్యం పొందారు.
- **18–7–1974 :** శ్రీమతి చెన్న ఘంటమ్మగారు చెన్నైలో స్థాపించిన "స్త్రీసేవాసదన్" భవన ప్రారంభోత్సవం స్వామీజీ చేశారు. నాటినుండి మాతృఆశ్రమంతో సత్సంబంధాలు కలిగివున్నారు. మాతృ ఆశ్రమ గురుకుల బాలికలకు అక్కడ శిక్షణ గరిపేవారు.
- **1976 అక్టోబరు :** శాంతి ఆశ్రమభక్తులు భారతదేశమునకే పరిమితము గాక, అమెరికా, జర్మనీ, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, జపాన్, చైనా, బర్మా, సిలోన్, ఇంగ్లాండు, బ్రెజిల్ మొ॥ దేశములందు కూడ కలరు. ఆశ్రమ సభ్యులు శ్రీ వి. విశ్వేశ్వరరావుగారు–అడ్వకేట్,తణుకు, శ్రీ యన్. తిరుపతి రాజుగారు, వర్ధనమ్మగారు–రేలంగి, శ్రీపర్వతనేని నరసింహారావుగారు (శంఖవరము శాఖ) మొదలగువారు ఆశ్రమ కార్యనిర్వహణలో ఉత్సాహంగా సేవచేసిరి.

## శాంతి సత్సంగ మండలి, విజయవాడ

శాంతి సత్సంగమండలి, ఓంకార్ తపోట్రస్టు విజయవాడలో శాంతి శ్రీ నేరళ్ళ రఘునాధరావుగారు తేది 12–9–1977న ప్రారంభించారు. సుమారు 1975లో వీరు వీరి బృందం 11 ఎకరాల స్థలం ఇచ్చి ఇక్కడ శాంతిఆశ్రమ శాఖను ప్రారంభించండి అని స్వామీజీని అడిగితే అక్కడికి వచ్చి కాసేపు ధ్యానించి, పిదప ఈ స్థలం ఇలాగే వదిలెయ్యండి భవిష్యత్‌లో ఇక్కడ గొప్పగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది అని చెప్పారు. వారు చెప్పిన భవిష్యత్ వాక్కు 1995లో మాతా శివచైతన్యవారు, చైతన్య తపోవన్ అని అక్కడ ప్రారంభించారు. విజయవాడ శాంతి సత్సంగ మండలి

ద్వారా అనేకరకాల కార్యక్రమాలు విరామంలేకుండా సాగినాయి. 27-1-1985న ఏకాత్మతా మందిర ప్రారంభోత్సవము జరిగినది. స్వామీజీ శతజయంతి ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తేది. 1-3-1996న స్వామి చిదానందవారు, మాతాజీవారు యూనివర్సల్ సింబల్, శాంతిప్రార్థన స్థాపనకు శాంతి సత్సంగమండలి, విజయవాడ వెళ్ళారు. తేది 12-5-2007న శాంతి సత్సంగమండలి 30వ వార్షికోత్సవము జరుపకున్నది. నేటికి శ్రీ నేరెళ్ళ రఘునాధరావుగారు దంపతులు స్వామీజీ స్మరణతో వారి శేషజీవితము గడుపుచున్నారు.

- **1982 కోటగిరి : శ్రీ జూటూరు వేమయ్యగారు**–ప్రొద్దుటూరు చిన్మయా మిషన్ భక్తులు. మాతృ ఆశ్రమం అనేకసార్లు వచ్చారు. రామతీర్థ శిక్షణా శిబిరములలో కూడ పాల్గొని ప్రవచనాలు ఇచ్చివున్నారు. స్వామీజీ చివరిదశలో కోటగిరిలో వారిని దర్శించుకొని పాదపూజ చేయుటకు అనుమతికోరారు. స్వామీజీ ఎవరికీ అప్పటివరకు అనుమతించలేదు. కాని ఆ రోజు వేమయ్యగారిని అనుమతించారు. వారు మహదానందంతో స్వామీజీకి పాదుకాపూజచేసిరి.

- **13-10-1982 :** వయోవృద్ధులు, జ్ఞానవృద్ధులు, మహాఋషి శ్రీ శుద్ధానంద భారతీస్వామి, స్వామీజీ సమాధి దగ్గర కీర్తనలతోపాటు సూర్య హెూమం కూడ జరిపారు.

- **1983 నవంబరు :** ఆశ్రమ లక్ష్యసాధనలో శ్రీ కె. గంగిరెడ్డిగారు, శ్రీ యన్.వి. లక్ష్మీపతిరావుగారు, శ్రీ యమ్. వరహాలరాజుగారు, శ్రీ దివాకర్ల రామమూర్తిగారు, డా. సి.వి. రమణిగారు, శ్రీ రాపర్తి రామా రావుగారు, శ్రీ & శ్రీమతి యమ్.యల్. నారాయణగారు శ్రీ కె.వి. రామారావుగారు, శ్రీ పి. లక్ష్మయ్యగారు వంటివారు ఎందరో తమ జీవితములను సార్థకమొనరించుకొనిరి.

- **డా॥ గవరసాన సత్యనారాయణగారు, గొల్లప్రోలు :** 1985 ఏప్రిల్ ఉచిత నేత్రచికిత్సా శిబిరము (10రోజులు) మాతృ ఆశ్రమంలో నిర్వ హించారు. వీరు దంపతులు అమెరికాలో నివాసమున్నప్పటికి, మాతృ

దేశం పట్ల వున్న మమకారంతో భారతదేశం రావడం అనేక సేవలు చేయుట పరిపాటి. ఆశ్రమానికి వైద్యము, సాహిత్యము, గురుకులము, కట్టడాలు అంటూ, వారు సహాయం చేయని అంశము లేదనుటలో అతిశయోక్తిలేదు. నేటికి వారు ఆశ్రమంతో సత్సంబంధాలు కలిగి వున్నారు.

- **1985 ఆగస్టు :** శ్రీ ఎ.సోమసుందరంగారు, శ్రీశాంతి ఆశ్రమ వర్కింగ్ కమిటి అధ్యక్షులు శాంతి ఆశ్రమ శాఖలను వివిధ జిల్లాకేంద్రాలలో స్థాపిస్తూ రాష్ట్రమంతా పర్యటించారు. శాంతిఆశ్రమ చుట్టుప్రక్కల మండల కేంద్రాలలో కూడ శాంతి శాఖలను నెలకొల్పారు. వీరి ప్రచార ఫలితంగా శ్రీ జి.రామారావుగారు–నెల్లూరుశాఖకు బాధ్యత వహించారు. తేది 10–3–1984 శ్రీరామా శాంతి సత్సంగ మండలి అధ్యక్షులు శ్రీ రాయసం పట్టాభిరామయ్యగారు (రిటైర్డ్‌జడ్జి) ఒంగోలులో శాంతి శాఖను నిర్వహించారు.

- **సోదరి సుశీల, ఫ్రాన్స్ నివాసి** (GRODZISK NICOLE) **:** తమ దేశంలో వున్నపుడు జాక్వీస్ వెయిస్ (Jacques weiss) అన్న ఫ్రెంచి రచయిత తన పుస్తకంలో స్వామి ఓంకార్ గురించి వ్రాసినది చదివి ఆ ప్రేరణతో 1988 సెప్టెంబర్ నెలలో మాతృ ఆశ్రమానికి వచ్చినది. ఒంటరిగా మాతాజీగారిని కలుసుకున్న తర్వాత సోదరి సుశీలదేవి, న్యూజెర్సీ నుండి స్వామీజీ ప్రేరణతో వచ్చి 1931–1957 ఆశ్రమాన్ని సేవించిన ఆమె కుటీరంలోకి వెళ్ళి (సుశీలామందిరం) ఆమె ఫోటో అవిచూచిన తరువాత ఈ ఫ్రాన్స్ సోదరికి, ఆ సుశీలాదేవి ఇప్పుడు తానే అన్న ఆత్మభావనతో మిక్కిలి సంతోషంగా మాతాజీవారికి అతి సన్నిహితంగా ఆశ్రమ సేవలో చురుగ్గా పాల్గొంటూ వున్నది. 1991 మాతాజీ వారు కొడియాలాలో మౌనం వున్నపుడు ఈ సోదరి సుశీలకూడ వారితో వున్నారు. 1999లో మాతాజీ వారితో ఋషికేష్ యాత్రలోవున్నప్పుడు ఆమెకు హఠాన్మరణం సంభవించింది. మాతాజీవారే ఆమెకు అంతిమ సంస్కారము ఋషికేష్‌లో చేశారు.

## స్వామిని వినమ్రానంద సరస్వతి (1989)

వీరి తండ్రి గారు పూజ్యశ్రీ శివానందమహరాజ్ ఋషికేష్ వారి వద్ద తమ యుక్తవయుస్సులోనే మంత్రదీక్ష తీసుకొని తమ గృహస్థ జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక పథంలో నడిపించారు. వీరి సంతానం అందరూ కూడ పూజ్యశ్రీ చిదానంద మహరాజ్ వద్ద మంత్రదీక్ష తీసుకొన్నవారే. తండ్రిగారి సహాయము, గురువు గారు పూజ్యశ్రీ చిదానందస్వామి వారి ఆశీర్వాదముతో 1989లో మొదటిసారిగా శాంతి ఆశ్రమానికి వచ్చారు. వినమ్రమ్మ గారు ఆశ్రమ జీవితంపట్ల గల మక్కువతో ఆకర్షితులై మాతాజీ వారిని ఆశ్రయించగా, మాతాజీవారు వేదాంత అభ్యాసం కోసం పూజ్యశ్రీ శారదా ప్రియానంద మాతాజీ వారి చెంతకు పంపారు. 1992–1996లో వేదాంత అభ్యాసం చిన్మయారణ్యంలో పూర్తిచేసుకొని తిరిగి మాతాజీ వారిచెంతకు, మాతృ ఆశ్రమం వచ్చారు. తేది 31–10–1999 మాతాజీ వారి ఆధ్వర్యంలో పూజ్యశ్రీ చిదానందస్వామి, దివ్యజీవన సంఘం, ఋషికేష్‌లో సన్యాసదీక్ష ఇచ్చారు. తేది 31–3–2002 నుండి ఆశ్రమ ఉత్తరాధికారిణిగా మాతాజీ వారిచే నియమించబడ్డారు.

## లోకశాంతి కార్యక్రమములు

తేది 7–3–1993 శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావుగారి ప్రయత్నంతో గొల్లప్రోలు శ్రీ సీతారామస్వామివారి ఆలయంలో 108 దంపతులతో సామూహిక శ్రీ లక్ష్మీనారాయణపూజ, సుందరకాండ పారాయణ జరిగినవి. శాంతిసభ శ్రీ భాటం శ్రీరామమూర్తిగారి అధ్యక్షతన, హనుమకొండ వాస్తవ్యులు శ్రీమాన్ కల్వపూడి శరణ్యాచార్యస్వామి, పిఠాపురం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ వేదుల లక్ష్మీగణపతి శాస్త్రిగారు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగరామానుజ జీయరుస్వామివారలు ప్రవచనములు చేసిరి. అదే విధంగా తేది 9–3–1993 శ్రీ వేణుగోపాల స్వామిదేవాలయం కాకినాడలోను, తేది 24–3–1993 నుండి వసంతనవరాత్రులు మాతృ ఆశ్రమంలోను సుందరకాండ పారాయణం, శ్రీరామపట్టాభిషేకముచేసిరి. చుట్టుప్రక్కల గ్రామస్తులు గొప్పఉత్సాహంతో పాల్గొనిరి. తర్వాత కోటగిరి ఆశ్రమంలో44 రోజులపాటు సుమారు 5వేలమంది భక్తుల సహకారంతో 35 గ్రామములను

కలుపుకుంటూ సుమారు 14 లక్షల మంత్రజపంతో కార్యక్రమాలు జరిగినవి.

- **1993 ఆగస్టు :** ఆధ్యాత్మిక అధినేత పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో పూజ్యశ్రీ చిదానంద మహరాజ్‌వారి అధ్యక్షతలో శ్రీ స్వామి సహజానంద మహరాజ్ దివ్యజీవన సంఘం, సౌత్ ఆఫ్రికా, వారి భక్తులు స్వామిని నారాయణి, స్వామి ఆనంద్, శ్రీ ప్రేమ్‌సింగ్‌గారు, ప్రపంచ ధర్మ సంస్థలకు అపార నిధులను అందజేస్తున్న హాంకాంగ్ నివాసి శ్రీ లోకమల్ చెల్లారామ్‌గారు, వేదాంత తత్వము అలవరచుకొన్న శ్రీ డా. చెన్నారెడ్డిగారు, తమిళనాడు గవర్నర్, ఆశ్రమ పోషక సంఘ సభ్యులు శ్రీ పి.వెంకటేశ్వర్లుగారు వంటి ఎందరో మహాత్ములు దాతలు ఆశ్రమాభివృద్ధికోసం నిరంతరం కృషిచేసినారు.
- **1994 :** ఆశ్రమ ప్రహరీ జీయర్‌స్వామి ప్రత్యేక శ్రద్ధతో 3వంతులు పూర్తి అయినది.
- **2-8-1994 :** డబ్ల్యు. దివ్య అమెరికా సోదరి భగవాన్ శ్రీసత్యసాయి భక్తురాలు. శాంతి ఆశ్రమంలో దాదాపు 7 సం॥ మాతాజీ వారి దగ్గర సాధన చేసుకుంటూ ఆశ్రమ సేవలో వున్నారు.

## పూజ్యశ్రీ ఓంకార్‌స్వామి శతజయంతి ఉత్సవాలు

(తేది 14-12-1994 నుండి 21-1-1995 వరకు)

పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ చిదానంద స్వామివారి మార్గదర్శకత్వంలో, వారి పూజ్యశ్రీ త్రిదండి రంగరామానుజ జీయర్‌స్వామి వారి నిర్వహణలో సంవత్సరం పొడవునా అనేక ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవాకార్యక్రమములు నిర్వహించబడినవి. ఓంకార మందిరమున లోకశాంతి ప్రార్థన నిత్యము స్మరింపబడినది. పారాయణ ములు, మంత్రజపం, ఏకాహాలు ఎడతెరపిలేకుండా జరుపబడెను. ఉచిత వైద్య శిబిరములు నిర్వహించబడెను.

**తేది 21-12-1994 నుండి 21-1-1995 :**

ముగింపు ఉత్సవాలలో భాగంగా, స్వామీజీకి అత్యంత ప్రీతిపాత్రమైన రోగుల సేవాకార్యక్రమం వైద్యశిబిరము శ్రీమాన్ ఎక్కిరాల అనంత కృష్ణమాచార్యులు (అధ్యక్షులు మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవాసంస్థ, విశాఖపట్నం) వారి సహకారము, ప్రారంభోపన్యాసముతోను, పరమ పూజ్యశ్రీ మాధవానంద మహరాజ్, దివ్యజీవన సంఘం, ఋషికేష్ వారి ఆశీస్సులతో పూజ్య మాతాజీ వారి సమక్షమున ప్రారంభించబడినది. శ్రీ అల్లు రామలింగయ్య, హోమియోపతి గవర్నమెంటు కాలేజీ డాక్టర్ల బృందం, కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యుల వారి కాకినాడ శిష్యబృందం, డా॥ కంటి మొహంత్ జగన్నాథ గాంధీగారు, విశాఖ తమ అమూల్యమైన సేవలందించిరి. డా॥ పి.ఎస్.రామకృష్ణ–కాకినాడ, శ్రీ గోలి శ్రీరాములు–జగ్గంపేట, డా॥ బి.సూర్యనారాయణ, శాంతి ఆశ్రమం, డా॥ ఆర్.ఎ. నాయక్–విశాఖ, డా॥ ఇ.కె. శాస్త్రి–కొత్తపేట, డా॥ నాగలక్ష్మి మొ॥వారు అలోపతి వైద్యముతో సేవలందించిరి. వీరికి ఎమ్.వి. ఆంజనేయులు–నర్సారావుపేట, స్టేటస్‌ఫార్మా, హైదరాబాద్, ప్రేమసమాజం, విశాఖవారు మందులు పంపిణీ చేశారు.

తేది 6-1-1995న మల్లవరం, చేబ్రోలు, ఇతర గ్రామ భజన సంఘములతో అఖండ నామసంకీర్తన శ్రీ గోవింద మహరాజ్ కృష్ణచైతన్య మఠము, రాజమండ్రివారిచే ప్రారంభించబడినది.

**7-1-1995 :** విశ్వశాంతి క్షేత్రం నిర్మాణానికి శంకుస్థాపన, స్వామి చిదానందుల వారిచే జరిగినది.

**వివిధమార్గాలు, వివిధ సాంప్రదాయాల ద్వారా శాంతిసాధన అని అనేకుల ప్రవచనములు జరిగినవి.**

మానవసేవలో – శ్రీరమణబాబుగారు ప్రేమసమాజం, విశాఖ.
డా॥ పి. రంగారావు, పిఠాపురం

భాగవతము–భక్తి – శ్రీ గోవింద మహరాజ్
– శ్రీ బి.శేషగిరిరావు, డిప్యూటి జనరల్

మేనేజర్, సర్వారాయ టెక్స్‌టైల్స్,కాకినాడ
- స్వామి ప్రజ్ఞానంద సరస్వతి, అనకాపల్లి

అద్వైతం - శ్రీ స్వామి కృష్ణానంద
శ్రీ వి. గణపతిశాస్త్రి, పిఠాపురం

ద్వైతం - డా॥ వేముగంటి కృష్ణద్వైపాయన, కాకినాడ
శ్రీ ఎమ్. కామేశ్వరరావు,
గోదావరి ఫెర్టిలైజర్స్, కాకినాడ

భాగవతము-జ్ఞానము-శ్రీ యోగినీమాతగారు, చింతలపూడి

కన్ఫ్యూజియస్ - డా॥ కె.ఆర్.రజని, విశాఖ
డా॥ కొల్లూరి అవతారశర్మ, కాకినాడ

జోరాష్ట్రియన్ - శ్రీమతి వివేకానందదేవి, రాజమండ్రి

బ్రహ్మకుమారి - బ్రహ్మకుమారి రజనీగారు,కాకినాడ
శ్రీ కె. వీర్రాజు,కాకినాడ

బ్రహ్మసమాజం - డా॥ టి. రాజ్యలక్ష్మి, కాకినాడ
శ్రీ వై. వి. రమణ, హైద్రాబాదు

యోగద - శ్రీ ఎస్. గణపతిరావు, రాజమండ్రి
ఎ. ప్రభాకరరావు, కాకినాడ

మోహర్ సాంప్రదాయం-శ్రీరావుల వెంకన్న, కాకినాడ
-శ్రీ ఎమ్. సుబ్బారాయుడు,శ్రీశాంతిఆశ్రమం

శిక్కు - లెఫ్టనెంట్ లిట్ కమాండర్. పి.ఎస్. ఆనంద్ (రిటైర్డ్),విశాఖ
శ్రీ జి.ఎస్.రామకృష్ణ, శాంతిఆశ్రమం

విశిష్టాద్వైతం - శ్రీమాన్ భాష్యం అప్పలాచార్యులు, విశాఖ
శ్రీమాన్ ఎస్. తిరువేంగళ కృష్ణమాచార్యులు, కాకినాడ

ఇస్లాం - స్వామి చిదానంద మహరాజ్
శ్రీ సయ్యద్ మస్తాన్, విశాఖపట్నం; శ్రీ షా

క్రైస్తవం - ఫాదర్ పుష్పనాథం, ఏలేశ్వరం

జైన – పూజ్యశ్రీ కపాడియా, హైద్రాబాద్
బౌద్ధం – డా॥ రత్నఫాల్‌థెరో, మహాబోధికేంద్రం, మద్రాసు

"ఓంకారస్వామి వారి జీవితము సాధకులకు ఒక దివ్యజ్యోతి" అన్న అంశముపై పూజ్యశ్రీ చిదానంద మహరాజ్, "మౌనపు ఘడియలు"పై పూజ్యశ్రీ శారదాప్రియానంద మాతాజీ ప్రతిరోజు కొంతసేపు తమ సందేశాన్ని భక్తులకు అందించారు. మరియు అనేక ఎగ్జిబిషన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, వేదపఠనము, భజనలు మొ॥ జరిగినవి. చివరిగా పూజ్యశ్రీ మాతాజీవారు స్వామీజీ జన్మదిన సందేశము అందించగా, అధ్యక్షులు పూజ్యశ్రీ స్వామి చిదానందవారు హృషీకేష్, పూజ్యశ్రీ స్వామి విద్యానందగిరి వారు – ఏర్పేడు. అనేకప్రముఖుల ప్రవచనాల అనంతరం తేది 22–1–1995న ముగింపు అభినందన సభలో శ్రీస్వామి చిదానందుల వారు, శ్రీ సి.హెచ్.వి. రాజుగార్ల సందేశంతో శ్రీ స్వామీజీ శతజయంతి ఉత్సవాలు సంపూర్ణం అయినాయి.

- యోగాచార్యులు శ్రీ రాపర్తి రామారావుగారు, యోగచైతన్య ఆరామము, బ్రహ్మచారిణి శీలాచైతన్యగారు, చిన్మయారణ్యం, పూజ్యశ్రీ దేవానంద స్వామి, ఋషికేష్, శ్రీ కె. ప్రేమ్‌సింగ్, దర్బన్, శ్రీ జి.డి.శర్మ (పూనా), పూజ్య విఠలబాబా, మహారాష్ట్ర, శ్రీమతి ఆర్. సరస్వతీదేవి, చిక్కవరం జమీందారిణి, శ్రీ సాగర్‌లాల్, రతన్‌లాల్ కుటుంబ సభ్యులు, శ్రీ నిర్విషయానంద బ్రహ్మచారి వారు ఇంకా అనేకుల అద్భుతమైన భాగస్వామ్యం శత జయంతి వేడుకలలో చోటుచేసుకొన్నది. స్థలాభావం వలన వేయలేక పోతున్నాము.

- **10–6–1995 :** ఆశ్రమవాసులు స్వామి సర్వేశానంద, మాతా చిదానందగిరి, స్వామి ఓంకారానందగిరి, శ్రీరామ భక్తాశ్రమం, పెద్దాపురం, స్వామీ కృష్ణానంద, మేడపాడు మొదలగువారు తరచూ ఆశ్రమ కార్యక్రమాలలో పాల్గొనేవారు.

- **21–1–1998 :** స్వామీజీ జన్మదినము సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు సుమారు 3000 మందికి ఆశ్రమ పరిసరాలలోని ప్రజలకు అందించిరి.

- **20–9–1998 :** పూజ్యశ్రీ స్వామిని శారదాప్రియానందవారు చిన్మయారణ్యం స్వాముల కొరకు బ్రహ్మసదస్సు నిర్వహించిరి.
- **2000 : కుమారి ఎలోయిస్ దివ్యప్రకాశ :** కెనడా వాస్తవ్యరాలు. శివానందఆశ్రమం, ఋషికేష్ ద్వారా శాంతి ఆశ్రమంతో సత్సంబంధాలు పెంచుకున్నారు. సుమారు గత 20 సం॥లుగా ఆశ్రమంతో రాకపోకలు కలవు. ప్రారంభంలో కొంత సాహిత్యసేవ చేశారు. ప్రతిసారి భారతదేశం వచ్చినపుడు కొన్ని నెలలపాటు ఆశ్రమంలో వుంటారు. ముఖ్యమైన కార్యక్రమాలన్నింటిలోను పాల్గొంటున్నారు.
- **స్వామిని వినమ్రానంద సరస్వతివారు** 1996 నుండి నేటివరకు వివిధ సందర్భములలో మాతృ ఆశ్రమము, కోటగిరి, విశాఖ, కాకినాడ శాఖలలో వివిధ అంశాలపై వేదాంత ప్రవచనాలు, పారాయణలు, పూజలు నిరంతరాయంగా ఆశ్రమభక్తులకు అందజేస్తూవున్నారు. అర్థచాతుర్మాస్యవ్రతము, కార్తీక సాధనా సప్తాహాలు, శరన్నవరాత్రులు, వసంత నవరాత్రులు నేటి వరకు వారి కృషితో నిర్విఘ్నంగా సాగుతున్నాయి.
- **వైద్యశిబిరములు :** 2000 సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము మాతృ ఆశ్రమ చుట్టుప్రక్కల ప్రజలకోసం వైద్యశిబిరాలు జరుగుతున్నాయి. 20–2–2005 అకిరా కంటి హాస్పటల్‌వారి సహకారంతో నిర్వహించబడినది. డా॥ గవరసాన సత్యనారాయణ గారు ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. తేది 24–7–2016 స్నేహవైద్యశాల, కాకినాడ నుండి ఆశ్రమవాసులకు, గురుకుల బాల బాలికలకు వైద్య సహాయము అందించారు.
- **17–1–2000 :** ఆశ్రమ ఉపాధ్యక్షులు ప్రొ.బి.ప్రసాదరావు గారు ఇతర కమిటీ సభ్యులు, ఆశ్రమవాసులు, ఆశ్రమ సందర్శకులు ఆశ్రమాభివృద్ధికి అనుసరించవలసిన మార్గముల గురించి చర్చ, ఆశ్రమంలో పాటించవలసిన నియమ నిబంధనలు, ఆర్థిక పరిస్థితులపై సమీక్ష జరిగినది. 2002లో కూడ మరలా ఇలాంటి కార్యక్రమమే జరిగినది.

- **తేది 2002 :** చేబ్రోలు, మల్లవరం అవధూత భక్తమండలివారి ఏకాహములు వాల్తేరు, మాతృ ఆశ్రమంలో నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా అన్ని విశేష సందర్భాలలో జరుగుతూ వున్నాయి.

## మాతాజీ వారి అమృతోత్సవాలు

తేది 4-10-2005 నుండి 13-10-2005 వరకు పూజలు, పారాయణములు, హవనాలు, భజనలు వంటి అనేక కార్యక్రమాలు భక్తులు ఆనందోత్సాహముతో జరిపారు. బ్రహ్మశ్రీ కందుకూరి శివానందమూర్తిగారు, ఆనందవరం, భీమునిపట్నం, స్వామి పరిపూర్ణానందవారు శ్రీ పీఠం, కాకినాడ, డా॥ ఉమర్ ఆలీషాగారు, శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం, పూజ్యశ్రీ బ్రహ్మానంద తీర్థస్వామి, శ్రీ సత్యానంద ఆశ్రమం, ఇనమడుగు, పూజ్యశ్రీ స్వరూపానంద సరస్వతివారు శారదా పీఠం, విశాఖ, పూజ్యశ్రీ మాతా శివచైతన్యవారు, చైతన్య తపోవనం, విజయవాడ వంటి అనేకమంది మహాత్ములు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

- **21-1-2009 :** స్వామీజీ జయంతి ఉత్సవాలకు పూజ్యశ్రీ పూర్ణబోధానందస్వామి, శివానందాశ్రమం, ఋషికేష్ నుండి వచ్చి తమ దివ్య సందేశాన్ని ఇచ్చారు.
- **బ్రహ్మచారిణి సుహితచైతన్యగారు :** వీరు మాతృ ఆశ్రమ గురుకులంలో విద్యనభ్యసించారు. వీరి తండ్రి తరచూ ఆశ్రమానికి వచ్చి, వీరిని ఆశ్రమానికి అర్పించితిని అనెడివారు. ఆ చిన్నవయస్సులోనే మాతాజీ వారి చుట్టు తిరుగుతూ ఏదోఒక సేవజేయుచునే వుండెను. మాతాజీ వారి ప్రేరణతో పూజ్యులు, శ్రీ శారదాప్రియానందవారి దివ్య ఆశీస్సులతో పూజ్యశ్రీ శీలానంద మాతాజీ, చిన్మయారణ్యం వారి దగ్గర వేదాంతమును అభ్యసించి ఆశ్రమంలో బ్రహ్మచారిణిగా ఉంటున్నారు. తేది 2009 అక్టోబరు నుండి మాతృఆశ్రమం, కోటగిరి శాఖలలో భగవద్గీత, వేదాంతం మీద ప్రవచనాలు ఇస్తూ, మాతాజీ వారికి, వినమ్రానంద వారికి ఆశ్రమ నిర్వహణలో సహాయకారిగా నాటినుండి నేటి వరకు నిర్విఘ్నంగా తమ సేవలందించుచున్నారు.

## మాతాజీ వారి 80వ జయంతి వేడుకలు

తేది 4–10–2010 నుండి 13–10–2010 మాతాజీ వారి 80వ జయంతి వేడుకల సందర్భంగా పూజలు, సంకీర్తన, ప్రవచనాలు నిర్వహించబడినాయి. పూజ్యశ్రీ వాసుదేవానందగిరివారు, పెదపులిపాక, పూజ్యశ్రీ శీలానంద మాతాజీవారు, చిన్మయారణ్యం, పూజ్యశ్రీ భక్తి చైతన్యానందవారు, శివానందాశ్రమం, పూజ్యశ్రీ సంపూర్ణా నందగిరివారు, శుకబ్రహ్మాశ్రమం, పూజ్యశ్రీ శివచైతన్య మాతాజీవారు, చైతన్య తపోవనం, పూజ్యశ్రీ అక్షరాత్మా నందస్వామివారు రామకృష్ణమఠం, శ్రీభాట్టం శ్రీరామ మూర్తిగారు వంటి ఎందరో మహాత్ములు, ప్రముఖులు, తమ ప్రవచనాలు, ప్రసంగాలు చేసిరి.

## మాతాజీవారి సహస్రపూర్ణ చంద్ర దర్శన వేడుకలు

(తేది 11–10–2012 నుండి 13–10–2012 వరకు)

శ్రీ సీతారామ కళ్యాణము, శ్రీరామ పట్టాభిషేకము మరియు ఆయుష్ హోమము భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ధి ఉత్సవాలు

(21–1–2016 నుండి 21–1–2017)

ప్రతిరోజు ఉదయం గం॥ 5 గం॥ – 6 గం॥ వరకు ధ్యానము (ఓంకార్ మందిరం)

ప్రతిరోజు ఉదయం గం॥ 6 గం॥ – సా॥గం॥ 6 వరకు శాంతిప్రార్థన (ప్రార్థనామందిరం)

21–2–2016 నుండి 21–1–2017 వరకు జరుపబడినది. మరియు సంవత్సరం పొడవునా ప్రతినెల అనేక మంది మహాత్ములు, సాధువులు మరియు పండితులను పిలిపించి ఓంకార మందిరంలో వారిచే దివ్య సందేశములను ఇప్పించి, వారిని వారి పరివారమును సత్కరించి పంపడం జరిగినది. భజనలు, కీర్తనలు, ఏకాహములు జరిగినవి. అదే విధంగా శ్రీరామతీర్థ శిక్షణాలయంలో వివిధ సంస్థల భక్తులు, యోగ సప్తాహాలు, భాగవత సప్తాహము, ఆధ్యాత్మిక శిబిరములు జరిపిరి. ముగింపు ఉత్సవాలలో భాగంగా 17–1–2017 నుండి 21–1–2017 వరకు పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీవారి ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ స్వామి పద్మనాభానందవారి అధ్యక్షతన

అయిదురోజుల కార్యక్రమములు జరుపబడినవి. ఈ అయిదు దినములు హనుమాన్‌చాలీసా, రామనామ సంకీర్తన జరిగినది. పూజ్యశ్రీ కంభంపాటి పార్వతీకుమార్ గారు, జగద్గురు పీఠం, పూజ్యశ్రీ నిర్విశేషానందగిరి మాతాజీ వారు, వంగలపూడి, పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరివారు, వ్యాసాశ్రమం, ఏర్పేడు. పూజ్యశ్రీ శీలానంద మాతాజీవారు, చిన్మయారణ్యం, ఎల్లాయపల్లె. పూజ్యశ్రీ స్మరణానందవారు, ప్రధానకార్యదర్శి, యోగదా సత్సంగ సొసైటి, రాంచి. పూజ్యశ్రీ ముక్తానందవారు,ఆనందాశ్రమం,కేరళ. శ్రీ డబ్ల్యు.పి. వసందానిగారు, చెల్లారామ్ ట్రస్ట్, పూజ్యశ్రీ మాతా ప్రతిభానంద గిరివారు, శ్రీరామకృష్ణాశ్రమం, గండిక్షేత్రం. పూజ్యశ్రీ తత్వవిదానంద స్వామి వారు, ఆర్షవిద్యా గురుకులం మొ॥ పాల్గొనిరి. ఆశ్రమ వెబ్‌సైట్ ప్రారంభించ బడినది. శతాబ్ది సంచిక వెలువడినది. అనేక సాంస్కృతిక కార్యక్రమములు ఈ ఐదు రోజులు నిర్వహించబడినవి.

శ్రీ స్వామీజీ జయంతి ఉత్సవాలలో సుమారు 2002 నుండి పదివేల మంది భక్తులకు అన్నదానంతో ప్రారంభం అయ్యి 2020కి 30,000వేల మందికి చేరుకున్నది. ఏవిధమైన ఆహ్వానము ఆశ్రమము నుండి లేకనే వారంతట వారు కుటుంబ సమేతంగా, పిల్లా పాపలతో ఈ ఒక్కదినమున ఆశ్రమాన్ని దర్శించడం కేవలం ఓంకారస్వామి ప్రేరణ, కృప అని అవగత మౌతుంది. ఈ చుట్టుప్రక్కల గ్రామస్తులకు స్వామీజీ జన్మదినం ఒక తీర్థము, శ్రీశాంతి ఆశ్రమ తీర్థస్థానము అనుటలో అతిశయోక్తిలేదు. అదేవిధంగా ఈ భక్తుల సేవలో ఆశ్రమవాసులు, ఆశ్రమ కమిటి సభ్యులు, భక్తులు, ఆశ్రమసిబ్బంది, శ్రీ దుర్గాసోము ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు, శ్రీ శంకరావు బృందంవారు ఇన్నేండ్ల నుండి నిరాటంకంగా కొనసాగడానికి స్వామీజీ యొక్క కృపయే కారణం.

✦ మాతృ ఆశ్రమంలో బ్రహ్మశ్రీ శ్రీసాంబమూర్తిగారు, సుమారు 20 సంవత్సరములపాటు నిత్యపూజ, నిత్య సత్సంగములో సేవలను నిర్విఘ్నంగా శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ప్రస్తుతం అదే సేవలను ఆశ్రమవాసులు శ్రీ గణేష్ ఆచార్యగారును, శ్రీ గంగరాజు మాష్టారు గారును నిర్వహిస్తున్నారు.

## తోటపల్లి కొండలలోని మాతృ ఆశ్రమం

వంద ఎకరాల విస్తీర్ణంలో వాయు, శబ్దకాలుష్యాలకు అతీతంగా సుందరవనంలో ప్రాచీన ఋష్యాశ్రమాన్ని తలపింప చేస్తుంది. ఇక్కడ ఉచితవిద్య, వైద్య, అన్నదాన సేవలు, వానప్రస్థులకు వసతి సౌకర్యాలు లభిస్తున్నవి. జనకాశ్రమం, మైత్రేయి ఆశ్రమం, సుశీలామందిరం, సాయి మందిరం లాంటి పేర్లతో చిన్నవి, పెద్దవి 125 వరకు కుటీరాలున్నాయి. 60 కుటీరాలలో సాధువులు, బ్రహ్మచారులు, వానప్రస్థులుగా గృహస్థులు ఆశ్రమంలో ప్రశాంత జీవితం గడుపుచున్నారు. మందిరాలలో ఉదయం, సాయంత్రం, ధ్యానం సత్సంగ కార్యక్రమాలు జరుగుతున్నవి. 1954వ సం॥లో గురుకుల పాఠశాల ప్రారంభింపబడి, ప్రస్తుతం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పరిసర గ్రామాల నుండి వచ్చి 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో 140 మంది బాలబాలికలకు గురుకుల పద్ధతిలో ఆశ్రమంలోనే ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఆశ్రమ గోశాలలోని ఆవులకు పరిసర గ్రామాలలోని పశువుల వైద్యం నిమిత్తం ప్రభుత్వ పశువుల ఆసుపత్రి కూడా పనిచేస్తోంది. ప్రాథమిక చికిత్స నిమిత్తం ఉచిత వైద్యాలయం నిర్వహించబడుతున్నది. పోస్టాఫీసు సౌకర్యం కూడా ఉంది.

ఆశ్రమ గ్రంథాలయంలో సుమారు 5100కు పైగా గ్రంథములు తెలుగు, ఆంగ్ల భాషలలో, 55 మాసపత్రికలు వివిధ భాషలలో లభ్యంగా ఉన్నవి. స్వామీజీ సాహిత్యం 50 గ్రంథాలు తెలుగు, ఆంగ్లము, తమిళ భాషలలో లభ్యమవుతున్నాయి. ఆశ్రమ వెబ్‌సైట్‌లో కూడా ఈ సాహిత్యం అందుబాటులో ఉన్నది. ఈ ఆశ్రమం చేరుటకు కాకినాడ నుండి పిఠాపురం, కత్తిపూడి మీదుగా ఆశ్రమ బస్సు సౌకర్యం కలదు. కాకినాడ నుండి సామర్లకోట, ప్రత్తిపాడు మీదుగా శ్రీ శాంతి ఆశ్రమమునకు నేరుగా బస్సువసతి కలదు. అన్నిప్రాంతాల నుండి ఎల్లవేళలా కత్తిపూడి హైవేస్ వరకు బస్‌సౌకర్యం కలదు. అన్నవరం, పిఠాపురం, కాకినాడ, సామర్లకోట రైల్వేస్టేషన్‌లు దగ్గరగా ఉన్నవి. ఆశ్రమానికి సమీప ఎయిర్‌వేస్ సౌకర్యం రాజమండ్రి, విశాఖపట్నం నుండి కలదు.

## 5. ట్రస్ట్ బోర్డు మరియు కార్యవర్గ సభ్యుల వివరములు 1917-2020

### ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమము

(Registered under the societies Registration Act XXI of 1860 on 24 June 1953 by the Additional Joint Registrar of Assurances, Visakhapatnam, as Number 8/1953-54)

| స్థాపకులు | ఆధ్యాత్మిక అధిపతి | ఉత్తరాధికారిణి |
|---|---|---|
| బ్రహ్మలీన పరమ పూజ్యశ్రీ **స్వామీఓంకార్** (1917) | పూజ్యశ్రీ **జ్ఞానేశ్వరిమాతాజీ** (1982) | **స్వామిని వినమ్రానంద సరస్వతి** (31–3–2002) |

### గౌరవ ట్రస్ట్ బోర్డు సభ్యులు

**ఆయా సంవత్సరములలో ఉన్న గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారిని కలుపుకొని మిగతా సభ్యుల వివరములు**

1. కుమారి జ్ఞానేశ్వరి
2. శ్రీ రాజా వై. బెన్నయ్యదొర
3. శ్రీ పాలపర్తి అప్పారావు
4. శ్రీమతి ఆర్. సరస్వతిదేవి
5. శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ)
6. శ్రీమతి పందిరి లక్ష్మి
7. శ్రీమతి పి. రజని
8. శ్రీ స్వామిని వినమ్రానంద సరస్వతి
9. శ్రీ ఎస్. గణపతిరావు
10. శ్రీ ఆర్. నరసింహరాజు
11. శ్రీ ఎమ్.ఎన్. ఆదిత్య
12. శ్రీ జీ.వీ.ఎస్. సుబ్రహ్మణ్య శర్మ

13. సి. ఎస్.రంగనాయకులు
14. శ్రీ డా॥ పి.ఎస్. రామకృష్ణ
15. శ్రీ పి. సాయిబాబా
16. శ్రీ కోలా సుబ్బారావు
17. డా॥ గవరసాన సత్యనారాయణ
18. శ్రీమతి పి.వి. రమణి

## గౌరవ అధ్యక్షులు

| | | |
|---|---|---|
| 1. | పూజ్యశ్రీ ఓంకార్ స్వామి | 1917–1943 |
| 2. | శ్రీ కుమార్‌రాజా (తమ్ము) | 1944–1949 |
| 3. | సోదరి సుశీలాదేవి | 1950–1952 |
| 4. | శ్రీ తెన్నేటి విశ్వనాథం | 1953–1979 |
| 5. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ | 1980–1981 |
| 6. | పూజ్యశ్రీ స్వామి చిదానంద | 1982–2000 |
| 7. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ | 2001–2008 |
| 8. | శ్రీ ఎమ్.ఎన్. ఆదిత్య | 2009– |

## గౌరవ ఉపాధ్యక్షులు

| | | |
|---|---|---|
| 1. | పూజ్యశ్రీ స్వామి రాజేశ్వరానంద | 1917–1949 |
| 2. | శ్రీ వేదుల లక్ష్మీనరసింహమూర్తి | 1950–1952 |
| 3. | పూజ్యశ్రీ స్వామి రామానందతీర్థ | 1953–1954 |
| 4. | శ్రీ వేదుల లక్ష్మీనరసింహమూర్తి | 1955–1968 |
| 5. | పూజ్యశ్రీ స్వామి రామానందతీర్థ | 1969–1976 |
| 6. | శ్రీ సనకా రామారావు | 1977–1984 |
| 7. | శ్రీ గెడ్డం సన్యాసిరావు | 1985–1988 |

| | | |
|---|---|---|
| 8. | శ్రీ రాపర్తి రామారావు | 1989–1992 |
| 9. | శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ) | 1993–1999 |
| 10. | ప్రొఫెసర్ బి. ప్రసాదరావు | 2000–2004 |
| 11. | శ్రీ ఎమ్.ఎన్.ఆదిత్య | 2005–2008 |
| 12. | శ్రీ పి. సాయిబాబా | 2009 – |

## గౌరవ ప్రధాన కార్యదర్శి

| | | |
|---|---|---|
| 1. | శ్రీ సనకా రామారావు | 1950–1952 |
| 2. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ | 1953–1954 |
| 3. | శ్రీ కొత్త సచ్చిదానందమూర్తి | 1955–1957 |
| 4. | శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ) | 1958–1964 |
| 5. | శ్రీ జ్యోతుల కాశీస్వామి | 1965–1968 |
| 6. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ | 1969–1988 |
| 7. | శ్రీ కరెడ్ల సూర్యనారాయణ | 1989–1992 |
| 8. | శ్రీ పి. లక్ష్మయ్య ఐ.ఏ.ఎస్. | 1993 |
| 9. | శ్రీమతి పందిరి లక్ష్మి | 1994–1999(జూన్) |
| 10. | శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు | 1999/2000జూన్ |
| 11. | శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు | 2000జూలై–2003సెప్టెం |
| 12. | శ్రీ వి.హనుమంతరావు | 2003 అక్టో/2004 మార్చి |
| 13. | శ్రీ స్వామిని వినమ్రానంద | 2004 ఏప్రి/2004 నవం |
| 14. | శ్రీ ఎస్.గణపతిరావు | 2004 డిశెంబర్ / 2004జూన్ |
| 15. | శ్రీ స్వామిని వినమ్రానంద | 2006 జూలై / 2008 |
| 16. | శ్రీ కోలా సుబ్బారావు | 2009– |

## గౌరవ సహాయ కార్యదర్శి

1. శ్రీ యం.సీతారామారావు 1969–1981
2. శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ) 1989
3. శ్రీ ఎస్.వి. గోపాలకృష్ణ (ప్రజ్ఞానంద) 1990–1992
4. శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు 2002–2003

## గౌరవ కార్యదర్శి

1. శ్రీ ఎమ్.వి.వి. సత్యనారాయణ 2018–

## గౌరవ కోశాధికారి

1. శ్రీ యం. వెంకట్రామయ్య అనే యం. శ్రీనివాస్ 1950–1952
2. శ్రీ కేదారశెట్టి సుబ్బారాయుడు 1953–1954
3. శ్రీ యం. శ్రీనివాసన్ 1955
4. శ్రీ కేదారశెట్టి సుబ్బారాయుడు 1956–1976
5. శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ) 1977–1988
6. శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు 1989–1991
7. శ్రీ కరెడ్ల సూర్యనారాయణ 1992–1997 జూన్
8. శ్రీ ఎస్.వి. గోపాలకృష్ణ (ప్రజ్ఞానంద) 1993జూలై/డిశంబర్
9. శ్రీమతి పి.రజనీ 1994–1999 జూన్
10. శ్రీ పి. పుల్లంరాజు 1999జూలై/2001
11. శ్రీ రొంగల సూర్యనారాయణ 2002–2008
12. శ్రీ డి. వెంకటనారాయణ (జపానంద) 2009–2011/నవంబర్
13. శ్రీమతి పందిరి లక్ష్మి 2011/డిశంబర్–2012జూలై
14. శ్రీ డి.వెంకటనారాయణ(జపానంద) 2012 ఆగస్టు/2016జూన్
15. బ్ర.సుహిత చైతన్య 2016–

## గౌరవ సభ్యులు

1. పూజ్యశ్రీ స్వామి ఓంకార్‌జీ (మాతృఆశ్రమం)
2. శ్రీ రాజేశ్వరానంద స్వామి (చెన్నై)
3. శ్రీ సూర్యారావు బహుదూర్ (రాజ్‌కుమార్) (పిఠాపురం)
4. సోదరి సుశీలాదేవి (మాతృఆశ్రమం)
5. శ్రీ వి.ఎల్.ఎన్.మూర్తి అనే యం. శ్రీనివాస్ (విశాఖపట్నం)
6. శ్రీ సనకా రామారావు (మాతృఆశ్రమం)
7. శ్రీ తెన్నేటి విశ్వనాధం (విశాఖపట్నం)
8. శ్రీ స్వామి రామానందతీర్ధ (హైదరాబాద్)
9. కుమారి జ్ఞానేశ్వరి (మాతృ ఆశ్రమం)
10. శ్రీ కేదారిశెట్టి సుబ్బారాయుడు (పిఠాపురం)
11. శ్రీ కొత్త సచ్చిదానంద మూర్తి (వైజాగ్)
12. శ్రీ చేకూరి వెంకటరాజు (రాజాజీ) (మాతృ ఆశ్రమం)
13. శ్రీ జ్యోతుల కాశీస్వామి (ఉప్పాడ)
14. శ్రీమతి సరస్వతీదేవి (బొబ్బిలి)
15. శ్రీ యం.సీతారామారావు (గుంటూరు)
16. శ్రీ అద్దేపల్లి వివేకానందదేవి (రాజమండ్రి)
17. శ్రీమతి చిట్టూరి మాణిక్యాంబ (కాకినాడ)
18. శ్రీ రాజా వై. బెన్నయ్యదొర (వెంకటనగరం)
19. శ్రీ బి.జి.యం.ఎ. నరసింగరావు
20. శ్రీ స్వామి చిదానంద సరస్వతీ మహరాజ్ (ఋషీకేష్)
21. శ్రీమతి యం. అమ్మన్న నాయుడు (హైదరాబాద్)
22. శ్రీ పి. లక్ష్మయ్య (హైదరాబాద్)
23. శ్రీ నడింపల్లి తిరుపతిరాజు (రేలంగి)

| | | |
|---|---|---|
| 24. | శ్రీ ఐ.కె. రామలింగేశ్వరరావు | |
| 25. | శ్రీ పి.వి.నరసింహారావు | (శంఖవరం) |
| 26. | శ్రీ ఆర్. రామకృష్ణంరాజు | (తణుకు) |
| 27. | శ్రీ నల్లం శ్రీరామకృష్ణమూర్తి | (గొల్లప్రోలు) |
| 28. | శ్రీ గెడ్డం సన్యాసిరావు | (పాయకరావుపేట) |
| 29. | డా. సి.వి. రమణి | (వైజాగ్) |
| 30. | శ్రీ కరెడ్ల సూర్యనారాయణ | (రామచంద్రాపురం) |
| 31. | శ్రీ రాపర్తి రామారావు | (వైజాగ్) |
| 32. | శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు | (గొల్లప్రోలు) |
| 33. | శ్రీ పాలపర్తి అప్పారావు | (కాకినాడ) |
| 34. | శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు | (కాకినాడ) |
| 35. | శ్రీ వేగుళ్ళ రామారావు | (రామచంద్రాపురం) |
| 36. | శ్రీ ఎ.కృష్ణమూర్తి | (హైదరాబాద్) |
| 37. | శ్రీ ఎ. సోమసుందరము | (మార్కాపురం) |
| 38. | శ్రీ ఎస్.వి. గోపాలకృష్ణ (ప్రజ్ఞానంద) | (అనకాపల్లి) |
| 39. | శ్రీమతి పందిరి లక్ష్మి | (శాంతిఆశ్రమం) |
| 40. | శ్రీమతి పి. రజని | (కాకినాడ) |
| 41. | శ్రీ పి.ఎన్. వాసుదేవన్ | (కోటగిరి) |
| 42. | శ్రీ పి. వరహాలరాజు | (వైజాగ్) |
| 43. | శ్రీ యం. హనుమంతరావు | (రాజమండ్రి) |
| 44. | శ్రీ చలికి శ్రీరాములు | (కాకినాడ) |
| 45. | శ్రీ కె. వీర్రాజు | (కాకినాడ) |
| 46. | శ్రీ ముత్యాల సుబ్బారాయుడు | (కొత్తపేట) |
| 47. | శ్రీ ఎస్.వెంకటరత్నం | (పిఠాపురం) |
| 48. | డా. పి. రామకృష్ణ | (కాకినాడ) |

49. శ్రీ జి.ఎస్.రామకృష్ణ (బొంబాయి)
50. శ్రీ ఎన్.రఘునాధరావు (విజయవాడ)
51. శ్రీ దివాకర్ల రామమూర్తి (వైజాగ్)
52. ప్రొఫెసర్ బి. ప్రసాదరావు (వైజాగ్)
53. శ్రీ పి.పుల్లంరాజు (భీమవరం)
54. శ్రీ ఆర్.ఎస్. రాజు (వైజాగ్)
55. శ్రీ పి. కృష్ణప్రసాద్ (వైజాగ్)
56. శ్రీ స్వామిని వినమ్రానంద సరస్వతి (మాతృఆశ్రమం)
57. శ్రీ కె. ఓంకార్ (హైదరాబాద్)
58. శ్రీ పి. లక్ష్మణస్వామి (రాజమండ్రి)
59. శ్రీ రౌంగల సూర్యనారాయణ (రాజమండ్రి)
60. శ్రీ కక్కిరాల సాయికుమార్ (రాజమండ్రి)
61. శ్రీ ఎ. నరసింగరావు (వైజాగ్)
62. శ్రీ యం.ఎన్. ఆదిత్య (వైజాగ్)
63. శ్రీ వి. సీతారామయ్య (వైజాగ్)
64. శ్రీ ఎ. బాలకోటేశ్వరరావు (విజయవాడ)
65. శ్రీ ఎస్. గణపతిరావు (రాజమండ్రి)
66. శ్రీ అద్దేపల్లి శ్రీధర్ (రాజమండ్రి)
67. శ్రీమాన్ నారాయణ (వైజాగ్)
68. శ్రీ సి.రంగనాయకులు (వైజాగ్)
69. శ్రీ పి. సాయిబాబా (హైదరాబాద్)
70. శ్రీ ఎ. గురుస్వామి (కోటగిరి)
71. శ్రీ వి. హనుమంతరావు (కాకినాడ)
72. శ్రీ కె. పార్వతి (మాతృఆశ్రమం)
73. శ్రీ కె. ప్రకాశరావు (అంబూరు)

| | | |
|---|---|---|
| 74. | శ్రీ ఆర్. నరసింహరాజు | (హైదరాబాద్) |
| 75. | శ్రీ వి. రాధాకృష్ణ | (కాకినాడ) |
| 76. | శ్రీ జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యశర్మ | (వైజాగ్) |
| 77. | శ్రీ కోలా సుబ్బారావు | (హైదరాబాద్) |
| 78. | బ్ర. సుహిత చైతన్య | (మాతృఆశ్రమం) |
| 79. | శ్రీ డి. వెంకట నారాయణ (జపానంద) | (అమలాపురం) |
| 80. | శ్రీ సిహెచ్. రామకృష్ణరాజు | (విశాఖపట్నం) |
| 81. | శ్రీమతి పి.వి.రమణి | (వైజాగ్) |
| 82. | డా. గవరసాన సత్యనారాయణ | (గొల్లప్రోలు) |
| 83. | శ్రీ కె. రామేశ్వరరావు | (తుని) |
| 84. | శ్రీ ఆర్. వెంకట్రావు | (కాకినాడ) |
| 85. | శ్రీ గొల్లపూడి సూర్యనారాయణమూర్తి | (గొల్లప్రోలు) |
| 86. | శ్రీ రెడ్డి వెంకటరావు | (కాకినాడ) |
| 87. | శ్రీ ఐ. కేశవరావు | (హైదరాబాద్) |
| 88. | శ్రీ యం. భోజరాజన్ | (కోటగిరి) |
| 89. | శ్రీ యం.వి.వి.సత్యనారాయణ | (కాకినాడ) |

# అధ్యాయము - 2

## కాలక్రమానుసారం ఆశ్రమ సంఘటనలు

| | |
|---|---|
| 21-01-1895 | ఓంకార్ స్వామి జననం – పిఠాపురం తూ.గో.జిల్లా. ఆం.ప్ర. |
| 1910 | "అకాడమీ ఆఫ్ రెలిజియన్స్ స్థాపన" విశాఖపట్నం |
| 1911 | "శాంతిప్రార్థన" మొదటిసారిగా ఒక ప్రముఖ పత్రికలో ప్రచురించబడింది. |
| 1911 | స్వామీజీ మొదటి అమెరికా పయనము |
| 1914 | స్వామీజీ సన్యాసదీక్ష (విద్వత్ సన్యాసము) |
| 1916 | స్వామీజీ బదరీ యాత్ర |
| 21-01-1917 | ద మిషన్ ఆఫ్ పీస్–శ్రీశాంతి ఆశ్రమం స్థాపన |
| 1922 | ప్రార్థన మందిర నిర్మాణము |
| 1923 | స్వామీజీ రెండవసారి అమెరికా పయనము |
| 1923 | ఫిలడెల్ఫియాలోని మరియ ఆశ్రమం, శ్రీశాంతి ఆశ్రమంతో అనుబంధించబడినది |
| 1927 | "శాంతి" పత్రిక ప్రారంభించబడినది |
| 1928 | "పీస్" పత్రిక ప్రారంభించబడినది |
| 1928 | శ్రీ శాంతి ఆశ్రమం పోస్ట్ ఆఫీసు, తంతి తపాలాశాఖ వారిచే ప్రారంభం |
| 1928 | స్వామీజీ మూడవసారి అమెరికా ప్రయాణము |
| 1931 | ఎలెన్ సెయింట్ క్లేయర్ నోవాల్టు (సోదరి సుశీలాదేవి) శ్రీ శాంతి ఆశ్రమమునకు రాక |
| 1932 | స్వామీజీ, సోదరి సుశీలాదేవి మరియు ఇతర భక్తులతో ఉత్తరభారత దేశయాత్ర |

| | |
|---|---|
| 1934 | విశాఖపట్నం శాంతి ఆశ్రమశాఖ ప్రారంభం |
| 1937 | స్వామీజీ నాల్గవసారి అమెరికా ప్రయాణము |
| 17-02-1938 | స్వామీ ఓంకార్ పీస్ ఫౌండేషన్, న్యూయార్క్‌లో రిజిష్టర్ చేయబడినది. |
| 1940 (సుమారు) | సోదరి జ్ఞానేశ్వరి మాతృ ఆశ్రమం రాక. |
| 1946 (సుమారు) | సోదరి శాంతి మాతృ ఆశ్రమంరాక. |
| 30-08-1950 | విశాఖపట్నంలోని కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో స్వామీజీ 'బోన్ గ్రాఫ్టింగ్' ద్వారా ఐదేండ్ల, నిర్మల అనే బాలికకు తమ ఎడమకాలి ఎనిమిది అంగుళముల ఎముకను దానమిచ్చారు. |
| 21-01-1951 | స్వామీజీ కైలాసగిరిలో మౌనయజ్ఞం ప్రారంభించారు. |
| 24-06-1953 | ద మిషన్ ఆఫ్ పీస్–శాంతిఆశ్రమం, సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ XXI / 1860 క్రింద, నంబరు 8/1953–54తో రిజిస్ట్రేషన్ అయినది. |
| 1954 | మాతృఆశ్రమంలో గురుకుల ప్రాథమిక పాఠశాల ప్రారంభం |
| 21-01-1955 | "యూనివర్సల్ సింబల్" కోటి బిల్వపత్ర పూజతో ప్రతిష్ఠించబడింది. స్వామీజీ ప్రతి జన్మదినమున ఈ పూజ నిరంతరాయంగా జరిగింది. |
| 21-01-1956<br>30-01-1956 | స్వామీజీ షష్ఠిపూర్తి మహోత్సవములు |
| 21-01-1957 | స్వామీజీ కైలాసగిరిలో మౌన విరమణ |
| 1957 | కోటగిరి శాంతి ఆశ్రమశాఖ స్థాపన |
| 1958 | శాంతి ప్రచారయాత్ర (తోటపల్లి నుండి కోటగిరి వరకు) |

| | |
|---|---|
| 08-10-1959 | పశు వైద్యశాల మాతృ ఆశ్రమములో స్థాపన. ప్రభుత్వపరంగా ప్రారంభించిన తేది 29-4-1987 (పక్కా బిల్డింగ్) |
| 1960 | శాంతి ప్రచారయాత్ర(తోటపల్లి నుండి ఋషికేష్ వరకు) |
| 4-7-1960 | శ్రీ సుశీలా ఆసుపత్రి, మాతృ ఆశ్రమంలో ప్రారంభోత్సవం చేసినవారు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ |
| 21-1-1963 | శాస్త్రోక్తముగా శ్రీ విశ్వనాధేశ్వర లింగప్రతిష్ఠాపన శ్రీ తెన్నేటి విశ్వనాధము గారిచే (విశ్వనాధ మందిరం, మాతృ ఆశ్రమం) జరిగినది. |
| 21-3-1963 | శ్రీశాంతిబస్సుసర్వీసు స్వామీజీవారిచేప్రారంభించబడినది. |
| 1964 ఆగస్టు | స్త్రీలు సాధన చేసికొనుటకు అనువుగా మైత్రేయి కుటీర్, మాతృఆశ్రమంలో నిర్మించబడినది. (శ్రీ కృష్ణ ప్రతిష్ఠ 1965 మార్చిన జరిగినది.) |
| 1966 ఉగాది | కాకినాడ శ్రీ శాంతిఆశ్రమశాఖ ప్రారంభోత్సవము |
| 21-1-1967 | శ్రీ శాంతిఆశ్రమ స్వర్ణోత్సవములు |
| 21-1-1967 | శ్రీ స్వామీ రామతీర్థ శాంతిసంస్థ (ప్రశిక్షణాకేంద్రం) మాతృ ఆశ్రమంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిచే ప్రారంభించబడినది. |
| 20-6-1968 | స్వామీరామతీర్థవారి జ్ఞాపకార్థంగా టెహ్రీగర్వాల్‌లో దీప స్తంభము స్వామీజీచేత ప్రారంభోత్సవము చేయబడినది. |
| 19-12-1969 | జ్ఞానగుహ (సోహం) నిర్మాణము |
| 1972 | "రోగనివారణ శాంతి ప్రార్థన కేంద్రము" ప్రారంభంలో రామతీర్థలోనూ తర్వాత తేది 20-1-1977 నుండి సుశీలా వైద్యశాల పైభాగమున నెలకొల్పబడినది. |

| | |
|---|---|
| 14–8–1972 | ఆశ్రమంలో టెలిఫోన్ వసతి ప్రారంభం అయినది. |
| 1973 నవంబరు | ఆశ్రమానికి విద్యుశ్చక్తి, కుళాయిలు, ఆశ్రమానికి వచ్చే తారు రోడ్డు డా॥ ఎమ్. చెన్నారెడ్డి గారి కృషివలన ఏర్పడినవి. |
| 6–6–1974 | వాల్తేరు శాఖలో ఓంకార్ & లైన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ డెఫ్ ప్రారంభించబడినది. |
| 1–6–1975 | కోటగిరిశాఖ శ్రీ శాంతివినాయక ఆలయం స్వామీజీ సమక్షంలో శ్రీ పెదపావని రాణిగారిచే ప్రారంభించ బడినది. |
| 21–1–1977 | శ్రీ శాంతి ఆశ్రమ వజ్రోత్సవములు నిర్వహించబడినవి. |
| 1980 | విశ్వశాంతి మెట్రుక్యులేషన్ విద్యాలయం ప్రారంభోత్సవము |
| 14–2–1981 | పిఠాపురంలో శ్రీశాంతి ఆశ్రమశాఖ ప్రారంభము |
| 5–4–1981 | కోటగిరి శాఖలో లోకోమల్ చెల్లారామ్ ముంబాయి వారు నిర్మించిన 'అతిథి భవన్' స్వామీజీ వారిచే ప్రారంభించబడినది. |
| 10–6–1982 | స్వామీజీ మహాసమాధి |
| 21–1–1986 | శాంతి స్థూపము ప్రారంభోత్సవము పూజ్యశ్రీ నందానంద స్వామి శ్రీరామకృష్ణమఠం, రాజమండ్రి వారిచే చేయబడినది. |
| 2–9–1989 | డా॥ జయప్రకాష్ నారాయణ, వైద్యుడు, రాజకీయ సంస్కర్త, లోక్‌సత్తా పార్టీ ప్రారంభకులు, కలెక్టర్ తూ.గో.జిల్లా మాతృఆశ్రమంలో వృద్ధాశ్రమ భవన ప్రారంభోత్సవము చేసిరి. |
| 7–12–1989 | మాతాజీవారి దక్షిణాఫ్రికా యాత్ర |
| 13–10–1990 | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీవారి షష్టిపూర్తి మహోత్సవము జరుపబడినది. |

19-10-1991 మాతాజీ వారి మౌనం మండల నివాసం (క్ొడియాలలో, ఋషికేష్‌కి 38 కి.మీ. దూరం) 2003లో మరొక సారి మౌనం ఉండిరి.

1992 స్వామిని వినమ్రానంద వారు బ్రహ్మచారిణిగా ఆశ్రమ ప్రవేశము

15-12-1993 శ్రీ శాంతి గ్రంథాలయము (నూతన భవనం) మాతృ ఆశ్రమంలో గౌ॥ శ్రీ కె. రోశయ్యగారు ఆం.ప్ర. ఆర్థిక శాఖామాత్యులు వారిచే ప్రారంభించబడినది. (శ్రీ సనకా రామారావు గారి జ్ఞాపకార్థము)

21-1-1994 నుండి 21-1-1995 వరకు
పూజ్యశ్రీ ఓంకార్ స్వామీజీ శతజయంతి ఉత్సవాలు

12-1-1995 శాంతిపీఠం పూజ్యశ్రీ మాతాజీ వారి ఆధ్వర్యములో పూజ్యశ్రీ చిదానంద స్వామీజీ మహరాజ్ వారిచే ప్రారంభించబడినది.

21-1-2000 "విశ్వశాంతిక్షేత్రం" కైలాసగిరిలో పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి సమక్షములో పూజ్యశ్రీ చిదానంద స్వామి వారిచే ప్రారంభించబడినది.

23-1-2000 గురుకుల బాలుర వసతి గృహభవనం కీ.శే. రతన్‌లాల్ కీ.శే. శ్రీమతి కుమారి శశికళ జ్ఞాపకార్థంగా చిదానంద స్వామిచే ప్రారంభోత్సవము.

19-9-2001 మాతాజీ వారి మారిషస్ యాత్ర

23-3-2003 మాతృఆశ్రమ ప్రాంగణమునందు శ్రీ ఓంకార్ ప్రాథమిక చికిత్సాలయం ప్రారంభించబడింది.

12-11-2003 శ్రీమతి పర్వత బాపనమ్మగారు–శాసనసభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం ఆశ్రమదిగువ భాగంలో సిమ్మెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి మాతృఆశ్రమానికి వచ్చారు.

10-9-2004 మాతాజీ వారి కెనడా యాత్ర

4-10-2005 పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి అమృతోత్సవాలు

13-10-2005 జరుపబడినవి.

13-10-2012 పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి సహస్రపూర్ణచంద్ర దర్శన వేడుకలు జరుపబడినవి.

21-1-2016 శ్రీ శాంతి ఆశ్రమ శతజయంతోత్సవ సందర్భంగా పునర్ని ర్మిత 'శాంతిధ్యానగుహ', విశ్వనాథేశ్వర లింగమునకు గోపుర నిర్మాణం పూజ్యమాతాజీ వారి ఆధ్వర్యములో పూజ్యశ్రీ స్వామి పద్మనాభానంద వారిచే శాస్త్రోక్తముగా ప్రారంభించబడినది.

21-1-2017 www.srisantiashram.org.in ఆశ్రమ వెబ్‌సైట్ డా॥ కృష్ణ మరియు డా॥ వసంత గార్ల విశేష ప్రయత్నంతో శ్రీ W. P. వసందాని, చెల్లారామ్ ట్రస్ట్ వారిచే ప్రారంభించబడినది.

21-1-2017 సమాచార కేంద్రభవనము పూజ్యశ్రీ పద్మనాభానంద స్వామి వారిచే, శ్రీ వాసవి సదన్‌లో రెండు హాలులు పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారిచే ప్రారంభించ బడినవి.

21-1-2018 నూతన గోశాల షెడ్ సంఖ్య-1 పూజ్యశ్రీ పద్మనాభా నంద సరస్వతి వారిచే ప్రారంభించబడినది.

17-12-2019 శాంతిఆశ్రమము ఫారిన్ కాన్‌ట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) యాక్ట్ 2010 అను చట్టపరిధిలో రిజిష్టర్ చేయబడింది.

12-3-2020 నూతన గోశాల నిర్మాణం, అన్నిషెడ్లు పూర్తి అయిన సందర్భంగా "గోవులతో బాలగోపాలుడు" విగ్రహప్రతిష్ఠ పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారిచే చేయబడినది.

## కాలక్రమానుసారం ఆశ్రమం సందర్శించిన మహాత్ములు, శ్రేయోభిలాషులు, సేవించినవారు

1917 పూజ్యశ్రీ స్వామి రాజేశ్వరానందవారు శ్రీ రామకృష్ణ మఠ సాంప్రదాయకులు, ఉపనిషత్ విహార్ స్థాపకులు, "ది కాల్ డివైన్" పత్రికకు సంపాదకులు. శ్రీ శాంతి ఆశ్రమానికి ఉపాధ్యక్షులుగాను, శాంతి తెలుగు, పీస్ ఆంగ్లపత్రికలకు సంపాదకులుగాను మరియుస్వామీజీకి అన్ని కార్యకలాపాలలో చేదోడు వాదోడుగా వున్నారు. స్వామీజీ అమెరికా వెళ్ళిన సమయములో ఆశ్రమాన్ని సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నడిపారు.

1922 (సుమారు) ఆర్.ఎస్.నారాయణస్వామి, శ్రీరామతీర్థుల ప్రత్యక్ష శిష్యులు, స్వామి రామతీర్థ ప్రతిష్ఠాన్, లక్నో స్థాపకులు, మాతృఆశ్రమం రెండుసార్లు వచ్చి ఓంకార్‌స్వామిని దీవించి వెళ్ళారు.

4-9-1928 శ్రీ రావుబహదూర్ పైడా వేంకట చలపతి జమీందారు గారు, కాకినాడ, మాతృఆశ్రమం సందర్శించారు.

1928 (సుమారు) శ్రీ ఆర్.వి.కె.ఎమ్. సూర్యారావు బహదూర్ శ్రీరాజ్ కుమార్‌గారు, పిఠాపురం, మొదటిసారిగా హాలివుడ్‌లో స్వామీజీని కలసి ప్రేరితులైనారు.

1929 మే పూజ్యశ్రీ ప్రణవానందస్వామి, ప్రణవాశ్రమము, గుడివాడ, మాతృఆశ్రమంలో వేదాంతబోధ చేశారు. నేటికి వారి ఆశ్రమంతో సత్సంబంధాలు వున్నాయి. తేది 18-6-2016 ఆశ్రమ శతజయంతి సందర్భంగా వారి శిష్యులు పూజ్యశ్రీ స్థైర్యానంద సరస్వతివారు మాతృఆశ్రమంలో తమ దివ్య సందేశాన్ని ఇచ్చారు.

1929 జూలై పూజ్యశ్రీ సచ్చిదానందస్వామి, గండికోట ఆశ్రమాధిపతులు మాతృఆశ్రమ కార్యక్రమంలో యోగాభ్యాస బోధ చేశారు.

1929 జూలై పూజ్యశ్రీ సీతారామయోగి, మోక్షసదనము, వీరవల్లి, మాతృఆశ్రమ కార్యక్రమంలో బోధ చేశారు.

1929 జూలై పూజ్యశ్రీ బాలయోగి బ్రహ్మానంద నాగభూషణం, కైవల్య ఆశ్రమం, కఠీవరం, తెనాలి మాతృ ఆశ్రమ కార్యక్రమంలో బోధ చేశారు.

1933 పూజ్యశ్రీ స్వామి శివానంద మహరాజ్, దివ్యజీవన సంఘం, ఋషికేష్. వారి ఆశ్రమం ప్రారంభించక ముందే స్వర్గాశ్రమ సాధనాకాలంలో ఓంకార్ స్వామి పరిచయం వలన, మాతృఆశ్రమంలో కొన్ని నెలలపాటు వుండి చుట్టుప్రక్కల గ్రామాలలో భజనలు, సంకీర్తనలు చేయించేవారు. స్వామి శ్రీనివాసానంద సరస్వతివారు తమ వ్యాసంలో 1924లోనే శివానందుల వారు మాతృ ఆశ్రమంలో స్వామీజీని కలిశారని వ్రాశారు. వీరు మరలా 1950–51లో బోన్‌గ్రాఫ్టింగ్ అప్పుడు, వాల్తే రులో స్వామీజీని కలిశారు.

1936 మే పూజ్యశ్రీ శ్రీ పరమహంస యోగానంద, సంస్థాపకులు, ద యోగదా సత్‌సంగ్ సొసైటీ ఆఫ్ ఇండియా, మరియు వారి శిష్యుడు శ్రీ రైట్ వాల్తేరు ఆశ్రమ సందర్శన. అమెరికాలో వీరు స్వామీజీ, మొదటి పరిచయంలోనే అతి సన్నిహితులయ్యారు.

7–12–1951 శ్రీమతి రాజకుమారి బిబిజి అమ్రిత్‌కౌర్, భారతదేశ ప్రథమ ఆరోగ్యశాఖామంత్రిణి. మహాత్మాగాంధీజీకి దీర్ఘ కాలిక కార్యదర్శిని. కైలాసగిరిలో స్వామీజీని దర్శించారు. స్వామీజీతో అతి సన్నిహితంగా తమ ఆలోచనలను పంచుకొన్నారు. వారి చివరిక్షణాల వరకు (1964) స్వామీజీతో సత్సంబంధాలు కలిగివున్నారు.

20-12-1951 పూజ్యశ్రీ స్వామిరామదాస్, మాతృమూర్తి కృష్ణాబాయి మరియు స్వామి సచ్చిదానందవారు ఆనందాశ్రమం, కేరళ నుండి కైలాసగిరిలో స్వామీజీని దర్శించి రెండు రోజులు వుండి వెళ్ళారు.

1952 జనవరి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, విశాఖపట్నం. మద్రాసు నియోజకవర్గ సభ్యుడు, ఆంధ్రరాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు జాతీయవాది. బాల్యంలోనే స్వామీజీ స్థాపించిన అకాడమీ ఆఫ్ రెలిజియన్స్ సభ్యులు, ఆశ్రమ అడ్వైజరి కమిటి మెంబరు, కార్యవర్గ సభ్యులు, ఆశ్రమ అధ్యక్షులుగా వున్నారు. ఆశ్రమానికి రావడం, వుండడం స్వామీజీ లక్ష్యాన్ని వ్యాప్తిచేయడంలో ప్రముఖపాత్ర వహించారు. ఆధ్యాత్మిక బోధకుడు, అనుష్ఠానవేదాంతి.

26-1-1952 పూజ్యశ్రీ స్వామి సదానంద, ఆనందకుటీర్, ఋషికేష్. ఆశ్రమాన్ని సందర్శించి, ఓంకారం మీద తమ దివ్య సందేశాన్ని అందించారు.

27-1-1952 పూజ్యశ్రీ తపస్వి మహరాజ్, కాయకల్ప చికిత్సకులు కాకినాడ. స్వామీజీ విశ్వశాంతికోసం సల్పుతున్న సేవ లకు అచ్చెరువొంది ఆశీర్వదించడానికి మాతృఆశ్రమం వచ్చారు. వీరు 180 సం౹౹ పైబడినవారు అని చెప్పేవారు. శ్రీ బి.సిహెచ్.నారాయణమూర్తి గారు కాకినాడ జిల్లా న్యాయాధికారి మరియు శ్రీ శేషగిరిరావు గారు, విశాఖ & కాకినాడ జిల్లా ఇంజనీరుగారు కూడ వారితోపాటు వచ్చారు.

1952 ఏప్రిల్ శ్రీ ప్రభుదయాళ్ వర్మగారు బూంధీ, రాజస్థాన్ ఆస్థాన పండితులు, దివాన్, కవి, రచయిత, స్వామీజీ స్వర్గాశ్రమ సాధనాకాలంలో వారిని కలిశారు. వారి ప్రేరణతో "విశ్వకళ్యాణ్" అన్నపేరుతో శాంతి ఆశ్రమ శాఖ ప్రారంభించి 1953 ఏప్రిల్‌లో హిందీలో

"విశ్వకళ్యాణ్" అనే శాంతి పత్రికను ప్రారంభించి నడిపారు. ఆ ప్రాంతంలో స్వామీజీ సందేశాలను వ్యాప్తిచేశారు.

1952 జూన్ — శ్రీ చేకూరి వెంకటరాజుగారు (రాజాజీ) లంకల కోడేరు, ప.గో.జిల్లా వాస్తవ్యులు ఆశ్రమ ఆగమనం. గాంధేయ వాది, బ్రహ్మచారి, కర్మయోగి. సుమారు 50 సం॥లు నిరంతరాయంగా, నిర్విరామంగా మాతృఆశ్రమంతో పాటు అన్నిశాఖలను అభివృద్ధి పథంలో నడిపించారు. ఆశ్రమ నిర్వాహణకు సారధిగా నిలిచారు అని చెప్ప వచ్చు. ఆశ్రమ మేనేజర్, కోశాధిపతి, కార్యదర్శి అన్ని రకాలైన బాధ్యతలను నిర్వహించారు.

1952 ఆగస్టు — శ్రీమతి ఇ.బి.హోగన్ (జగదంబ) అమెరికా నుండి వచ్చి కైలాసగిరిలో ఒకవారం స్వామీజీ సన్నిధిలో తరించి వెళ్ళారు.

1952 అక్టోబరు — శ్రీ హరిబాబాజీ, బృందావనం మరియు శ్రీ అవధూత స్వామీజీ పంజాబు నుండి వచ్చి కైలాసగిరిలో స్వామీజీని దర్శించారు.

1952 అక్టోబరు — శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు, పాయకరావుపేట, విశాఖ జిల్లావాస్తవ్యులు, మాజీ నియోజకవర్గ సభ్యులు, పూర్వపు మద్రాసు రాష్ట్రశాసనసభ సభ్యులు, ఆంధ్ర భూదాన యజ్ఞకమిటీ సభ్యులు బాల్యం నుండే స్వామీజీ పట్ల ఆకర్షితులైనారు. స్వామీజీ సాధనాపద్ధతులను తమ నిజజీవితంలో ఆచరించారు. కైలాసగిరిలో స్వామీజీని దర్శించారు. ఆశ్రమ గౌరవ కార్యదర్శి, ఉపాధ్యక్షులు గాను, అనుష్ఠాన వేదాంతాన్ని ప్రచారం చేశారు. తమ జీవిత కాలమంతా పరోపకారంతో స్వామీజీ ఆశ్రమ కార్యానికి అంకితం చేశారు.

1953 జనవరి శ్రీ ఎమ్.వి. కృష్ణారావుగారు, విద్యాశాఖామాత్యులు మద్రాసు కైలాసగిరిలో స్వామీజీని సందర్శించిరి.

1953 జనవరి డా॥టి.ఎమ్.పి. మహదేవన్, శంకర్ విహార్ స్థాపకులు మద్రాసు విశ్వవిద్యాలయ తత్త్వశాఖామాత్యులు మాతృ ఆశ్రమాన్ని సందర్శించారు. కాని అంతకు పూర్వమే స్వామి రాజేశ్వరానంద వారు మాతృ ఆశ్రమాన్ని సేవించే కాలంలోనే వీరు మాతృ ఆశ్రమాన్ని దర్శించి నట్లు (రాజేశ్వరానంద వారికి అతి సన్నిహితులైనందు వలన) తెలుస్తోంది. ఆ తర్వాత స్వామీజీ కోటగిరి వెళ్ళేటప్పుడు వీరి జీవిత పర్యంతం పరస్పరం కలుసుకొనేవారు.

17–3–1953 శ్రీ కె.కె.నంబియారు, కేరళవాసి. భగవాన్ రమణ మహర్షి భక్తులు, ఆయన బోధలను వ్యాప్తి చేసినారు. సివిల్ ఇంజనీరు మద్రాసు హైవేస్. స్వామీజీని మొదటి సారిగా కైలాసగిరిలో కలిశారు. అప్పటినుండి తరచూ ఆశ్రమానికి వస్తూ ఎంతో సేవచేసిరి.

5–4–1953 భగవాన్ శ్రీసత్యానంద మహర్షి, ఆధ్యాత్మిక అధిపతి శ్రీ సత్యానందాశ్రమము, ఇనమడుగు–నెల్లూరుజిల్లా. "శ్రీవిశ్వమీమాంస" మాసపత్రిక సంస్థాపకులు. మాతృ ఆశ్రమముకు ప్రవచనాలు ఇవ్వడానికి తమ చివరి రోజులవరకూ వస్తూవున్నారు. వీరి శిష్యులు పూజ్యశ్రీ స్వామి శ్రీహరితీర్థ తేది 28–10–2016 మాతృఆశ్ర మానికి వచ్చి తమ సందేశాన్ని ఇచ్చారు.

7–6–1953 పూజ్యశ్రీ నిత్యానందస్వామి, స్థాపకులు శ్రీకైలాసాశ్ర మము, శ్రీకాళహస్తి. వాల్తేరు ఆశ్రమ సందర్శన తర్వాత తరచూ మాతృఆశ్రమమునకు వస్తూవుండేవారు.

| | |
|---|---|
| 1953 అక్టోబరు (సుమారు) | "FRIEDE" అను పేరుతో జర్మనీ భాషలో శాంతి పత్రికను శ్రీ కార్నీలియన్ రూటరు, జర్మనీ శాంతి ఆశ్రమశాఖ ద్వారా నడిపారు. |
| 4-10-1953 | విద్వాన్ శ్రీ దివాకర్ల రామమూర్తిగారు, విశాఖ ఎ.వి. ఎన్. కాలేజీ. వాల్తేరు శాంతిసభకు రావడంతో ఆశ్రమంలో వారి ప్రవేశం ప్రారంభం అయినది. శ్రీరామతీర్థ శాంతి సంస్థ అభివృద్ధికి శాంతిపత్రిక అభి వృద్ధికి తోడ్పడినారు. వారి జీవిత పర్యంతం ఆశ్రమ సేవలో తరించిన ధన్యజీవి. |
| 1953 అక్టోబరు | శ్రీ డా॥ పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రగవర్నరు, మాతృఆశ్రమంలో గాంధీవిగ్రహ ఆవిష్కరణకు వచ్చారు. |
| 13-12-1953 | శ్రీమతి కుసుమ త్రివేది, (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ శ్రీ త్రివేదిగారి భార్య) వాల్తేరు ఆశ్రమం సందర్శించారు. |
| 28-12-1953 | డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, భారత ఉపాధ్యక్షులు, డా. వి.యన్.కృష్ణగారు, వైస్-ఛాన్సలర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం వారితో కలసి వాల్తేరు ఆశ్రమమునకు ఏతెంచి తమ అమూల్యమైన సందేశము అందించారు. |
| 1954 | పూజ్యశ్రీ స్వామి రామకృష్ణానంద వారు, జనప్రియ గీతోపన్యాసాల రచయిత భూమానంద ఆశ్రమం, గండిక్షేత్రం, కడపజిల్లా. శాంతి సభలలోను, స్వామీజీ జన్మదిన సభలలోను పాల్గొనేవారు. వీరి శిష్యురాలు మాతా ప్రతిభానందగిరి వారు శాంతి ఆశ్రమ కార్యక్రమాలలో నాటి నుండి నేటికీ పాల్గొంటున్నారు. |
| 26-5-1954 | శ్రీ కె. చంద్రమౌళిగారు, పూర్వపు మంత్రి, ప్రస్తుత అం.ప్ర. కాంగ్రెసు కమిటి గౌరవ కార్యదర్శులు ఆశ్రమం సందర్శించారు. |

30-5-1954 శ్రీ యం.అనంతశయనం అయ్యంగారు, ఢిల్లీలోక్‌సభ ఉపాధ్యక్షులు. వాల్తేరుశాఖ శాంతి సభలో శాంతి ఆశ్రమ ఆవశ్యకతను గురించి ప్రసంగించారు.

13-6-1954 శ్రీ నిర్విషయానంద బ్రహ్మచారి వారు శ్రీ మళయాళ స్వామి శిష్యులు. భగవాన్ శ్రీ రమణ మహర్షి భక్తులు. మాతృఆశ్రమ శాంతిసభలో ప్రసంగించుటకు మాతృ ఆశ్రమం వచ్చారు. ఆ తర్వాత 1982 నుండి తమ బ్రహ్మచారిణిలతోపాటు కొన్ని సం॥రాలు మాతృ ఆశ్రమంలో నివాసం వున్నారు. రామతీర్థ శిక్షణాలయంలో వేదాంత బోధ, అర్థచాతుర్మాస్య వ్రతము మరియు స్వామీజీ గురించి మరియు ఇతర వ్యాసాంగంలో కొంతకాలం మాతృఆశ్రమంలో గడిపారు.

22-8-1954 డా॥ పూజ్యశ్రీ స్వామి జ్ఞానానందవారు హెచ్.ఓ.డి. న్యూక్లియర్ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రాయూరివర్శిటి శాంతి సభల ద్వారా వాల్తేరు ఆశ్రమం సంపర్కంలోకి వచ్చారు. కైలాసగిరిలో స్వామీజీని దర్శించారు. 1959 లో మాతృఆశ్రమం సందర్శించారు. ఆంధ్రావిశ్వవిద్యాలయము శాంతి ఆశ్రమానికి మధ్య సత్సంబంధాలను పెంపొందించారు.

17-9-1954 శ్రీ బిక్కిన వెంకటరత్నం చౌదరిగారు, ఆం.ప్ర. కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు, పూర్వపు మద్రాసు రాష్ట్ర మంత్రివర్యులు మాతృ ఆశ్రమం సందర్శించారు.

16-10-1954 శ్రీ యన్.డి.పిళ్లై, రిటైర్డు సివిల్ ఇంజనీయరు, సింగపూర్ మాతృఆశ్రమం సందర్శించారు.

17-6-1955 శ్రీ చందులాల్ మాధవ్‌లాల్ త్రివేది ఆం.ప్ర. గవర్నరు, శ్రీమతి కుసుమ త్రివేది గారు వాల్తేరు ఆశ్రమం సందర్శించారు.

| | |
|---|---|
| 26–10–1955 | ఆచార్య వినోబాభావే స్వాతంత్ర్య సమరయోధుడు, భూదాన ఉద్యమనాయకుడు వారి అనుయాయులతో వాల్తేరు ఆశ్రమం సందర్శించారు. |
| 1956 అక్టోబరు | శ్రీమతి చంద్రశేఖర్, డిప్యూటి మినిష్టర్, కేంద్ర ప్రభుత్వ శాఖ, మాతృ ఆశ్రమాన్ని సందర్శించారు. |
| 11–12–1956 | శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, అధ్యక్షులు, విశ్వవిద్యాలయ గ్రాంట్ కమీషన్, వారి సతీమణి శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, ఛైర్మన్, సెంట్రల్ సోషల్ వెల్ఫేర్‌బోర్డు మరియు శ్రీమతి కృష్ణారావు ఛైర్మన్, ఆంధ్రాస్టేట్ సోషల్ వెల్‌ఫేర్ అడ్వయిజరీ బోర్డు ఆశ్రమం సందర్శించారు. మరలా తేది 4–7–1960 శ్రీ సుశీలా ఆసుపత్రి ప్రారంభోత్సవం, (మాతృఆశ్రమం) వీరి చేతుల మీదనే జరిగినది. |
తున్నారు కదా. మరి ఈ ప్రత్యేక మౌనం విరమించుకొంటారో, లేక సాగింప
చుకుంటారో, మీ అనుభవ పూర్వక అభిప్రాయం ను తెలుప గోరుచున్నను.
ఉత్తరాదిన చలి బాగా మెండుగ ఉంటారు. మరి మీ దేహ ఆరోగ్యం
మార్పునకు సరి కాకుండా బాగున్నదని తలచెదమ్మా. మరి విశాఖయోగు
లు శ్రీ రాజుగారు క్షేమమని తలుస్తున్నాను. శ్రీ శ్రీ ఓంకారజీ మరి
దర్శించుట మీకెంత పండుగా రాజుగారి ఆ దేహంలో ఉంచి అన్ని సర్వహి
తముల శక్తిని ప్రసాదించుదురు గాక అని కోరుతూ, మీ మౌనసహోదరుడు
ఒకసారి వేలూర్పు ఆశ్రమానికి వస్తామన్నారు రాలేదేమా అని అడిగినట్లు
రాజు గారికి తెలుపండి. విశ్వకర్మ ఉదాత్త రామశాస్త్రి గారిని, అరుణాచలం
గార్ని, శర్మ గారిని, (నాగేశ్వరరావు గార్ని) గంగారాం ఫ్రెడ్, శివానంద స్వామి మొదలగు ఆశ్రమ భక్తు
లందర్ని అడిగినట్లు తెలుప గోరుతూ

ఇట్లు
మీ మౌనసహోదరుడు

## జ్ఞానేశ్వరి మాతాజీ వారికి
## శిరోమణి శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు వ్రాసిన లేఖ

*Siromani*
*Samudrala Lakshmanaiah* M.A.
*Head of the Dept. of Sahitya, S.V.O. College.*

18-1-84, K. T. Road,
TIRUPATI - 517 507

*Date* 7 - 1 - 1993

[illegible]

[illegible]

## జ్ఞానేశ్వరి మాతాజీ వారికి
## శ్రీ వ్యాసాశ్రమము శ్రీ విద్యానందస్వామి వ్రాసిన లేఖ

శ్రీ వ్యాసాశ్రమము. ఓం తత్సత్ ఓమ్ 25.2.1995

పరిశుద్ధాత్మస్వరూపిణులు, పవిత్రహృదయ
లున్ నగు పూజ్యమాతృశ్రీ జ్ఞానేశ్వరి అమ్మగారికి
[illegible] నారాయణ స్మరణలతో, వందన పురస్సరముగా
తెల్పునది! మీరు మిక్కిలి ఆదరముతో 21.2.95 న
వ్రాసిన ఉత్తరము యీనాడే అందినది. మీ పవిత్ర
సంకల్పములతో శత జయంతి కార్యక్రమము
లన్నియు నిరంతరాయముగా పరమానందముగా
సాగిపోయినవని తెలిసికొనుచున్నాము. ఈ మాటయే
అచట సభలలో చెప్పబడినది.

పూజ్యపాదులు శ్రీ విద్యానందస్వాములవారి
రచనలతోపాటు [illegible] గారి వ్రాతలున్నవి.
మా ఆశ్రమ మాతృశ్రీ వివేకానందగిరిగారు సముప
స్థితురాలైయుండుటయు మిగుల విశేషము.
ఈ దానిగములనుండి విరమించిన గొప్పగొప్ప

వారు సేవలనందుకొనుచుండుటయు
పరమసంతోషము. అన్నదానము పుష్కల
ముగా ఆనందముగా జరుగుచున్నట్టులు
జనులు చెప్పుకొనుట చెప్పుకొనదగిన
విషయము. మహాత్ముల ద్వారా జ్ఞానదాన
ము విరివిగా జరిగినదనుట అతిశయోక్తి
గాదు. ఇదంతయు పూజ్యపాదులగు
శ్రీ శ్రీ శ్రీ ఓంకారస్వాములవారి మహిమ.
మా పరమ పవిత్ర గురుభక్తి ప్రభావము.
ఏమియు తెలియని వారిచేత నిరాడంబర
ముగా నాచరించారు అంతటి మహత్కార్య
మును అనాయాసముగా సాధించగలిగిన
భవదీయ కార్యశూరత్వము మిగుల నభిను
తింపదగినది. అస్తు.

అచట మాకెట్టి కొరతయు కలుగలేదు.
మాయందలి విశేషమగు అవసరముల
విచారించుచుండుటకు సమకూర్చుటకు
శ్రీరాములుగారు అనెడి వ్యక్తిని ఉంచియుంటిరి.
ఆయన పవిత్రుడు. స్వీయ తత్వమును మించిన
సత్యమార్గము ప్రవర్తించు మనస్తత్వము కల
వారు. బహుముఖ సేవా చరుచురు.
ఈ విధముగా ... యట్టి సేవా
ములను ... వానిని ముందుగా నారా
చించి శాస్త్రముల చక్కగా నడిపించు
కలిగిన భక్తుని శక్తి విశిష్టమైనది. ఇది య
కథనము. కాని యారు ఉండరు.
మా యాత్ర స్వామి బాగుగానే యున్నది. శ్రీయు
తులు ... కుశలమే. ...
... సమముగా
... పరమ పవిత్ర భావాలతో మీ యందు ...
... సంతోష దాయకమైనది. విధేయులు
...
...

पहला मोड़ FIRST FOLD

# PEACE

May Peace Reign Supreme !

Salutations to the Sat-Chit-Ananda Santa Atma!

Where is humanity to find Peace? In Peace itself, can be the only answer. How can humanity enjoy Peace? By practising Peace is again the only answer. No amount of talk of Peace has been of any avil. Because we do not actually Practise Peace. We do not dare to find peace in Peace itself, in willing ourselves into the glorious Presence of Peace, the Atman Within.

Leaders of nations all over the world have cried themselves hoarse? We want Peace! We stand for Peace! They not only stand for peace; but they stand heavily armed to the teeth. Beacuse each one is afriad of the other man is not sincere in the desire for Peace! The slightest provocation is enough to bring on a conflagration, I stand for Peace; but it is the other man who provoked. A *Viveki* would at once exclaim. But, if you really stood for Peace, how can any one by any means provoke you to conflict?''

We should change the very idiom; we should sit for peace if we really and sincerely wish to get peace. We should dive within ourselves; we should endeavour to re-discover the Great Peace Within, in the Atman, the All - Pervading, Immortal self which is beyond *Raga* and *Dwesha.*

Except in a truly spiritual life, a life in the Spirit, a life Divine, nowhere else can man find Peace. It is time to learn this great lesson. When man shall turn away from this glittering gold-furnace that is called the world; when he shall turn his gaze within, eager to realise the self-then and then alone can Peace be established on earth. When man places before himself self-realisation (or, the practical realisation of the presence of Peace) as his foremost duty, then and then alone can peace be established on this earth.

The technique of this Great Process, called *Sadhana,* is known to Sages and Saints of all times. There are many living even in the present-day world. Infact, the world has never been without its saintly guides to God. The experiences and precepts of the Sages of the past are recorded in the Scripture of all lands. When the men at the helm of affiars in all the nations listen to the golden precepts of saintly men like our revered Sri Swami Omkarji, and put those precepts into actual practice, then and then alone can peace be established on this earth.

Peace is the powerful spiritual radiation of the great Saint and Seer, Sri Swami Omkarji Maharaj. I wish that this PEACE may be found in everyone's hand, in every home and ulimately in every heart. May Peace illumine the hearts of all, guide all and spread the message of Peace througout the globe! May God bless Sri Swami Omkarji and Sister Sushila with health and a long life service unto humanity. May their Mission be crowned with sanguine success!

Swami Sivananda,

Founder, Divine Life society, Rishikesh, Himalayas.

(Peace Jan. 1951)

రామదాసు శ్రీ శాంతిఆశ్రమములో రెండు దినములు గడిపినాడు. ఆశ్రమ మంతయు పేరుకు తగినటుల శాంతితో నిండియున్నది. ఆశ్రమ వాసులంతా సేవా, ప్రేమమూర్తులే.

**శ్రీరామదాస స్వామివారు, ఆనందాశ్రమస్థాపకులు, కాణ్హన్‌గాడ్**

ఈ యాశ్రమ పరిసరములు నాకెంతగానో నచ్చినవి. మనము వచ్చి ధ్యానము చేసికొనుటకు వీలైన ఇట్టి స్థలము ఇక్కడ ఉండుట నాకు మిక్కిలి ఆనందకరము. **శ్రీ జానకీనాథ వజీర్, కాశ్మీర్ ప్రధాన న్యాయమూర్తి**

మన తోటి మానవులపట్ల మనకున్న విద్యుక్త ధర్మమును నెరవేర్చిన తరువాత మన ప్రపంచ యాత్రలోని తదుపరి దశలో ఇక్కడకు వచ్చి స్థిర పడగలము. **శ్రీ బి.మంజునాథ్, మైసూర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు**

శాంతి ఆశ్రమము, తత్పరిసరములు అతీవ మనోజ్ఞములు. నేనుచూచి నప్పుడు ఆశ్రమవాసులు ప్రార్థన మందిరమందు భజన, ప్రార్థనాదులు సలుపుచుండిరి. హిందూ,బౌద్ధ, క్రైస్తవ, ముస్లిం మత చిహ్నములు శాంతి ఆశ్రమ చిహ్నములో నుండుట చూచి చాల ప్రభావితుడనైతిని.

**శ్రీరాజా బహదూర్, యన్.ఆరాముద అయ్యంగార్,** (ఎక్స్ అడ్వొకేట్ జనరల్)

శాంతి ఆశ్రమము చూచుట ప్రాప్తించినది. నా మనస్సు, హృదయము లలోనున్నది మాటలలో చెప్పజాలదు. శాంతి ఆశ్రమ మందు ఉన్నప్పటి నా మధురస్మృతి ఎన్నడూ మాయదు. ఈ ఆశ్రమము జీవితములో చూడ గలిగినందులకు ధన్యుడను. **శ్రీ కల్‌నల్ సి.కె.నాయుడు, సుప్రసిద్ధక్రికెటర్**

శాంతి వాతావరణముతో నిబిడీకృతమైయున్న అద్భుత ప్రదేశమిది. బుద్ధ్యతీతమైన శాంతిని ఎరుగుటకు ఇచట వీలున్నది. శ్రీస్వామి వారితో ఎంతో ఆనందకరముగా, శాంతియుతముగా కొంతకాలము గడపితిమి.

**శ్రీ రోహిత్ మెహతా, దివ్యజ్ఞాన సమాజ భారతశాఖా కార్యదర్శి**

**(శాంతి జూన్ & జూలై 1953)**

శ్రీ శాంతి ఆశ్రమములో కొలది సమయము గడపు అవకాశము లభించినందులకు చాలా ఆనందమనియు, సన్మాన పత్రమునకు కృతజ్ఞుల మనియు తెలియచేసిరి. వారి ఉపన్యాస ధోరణిలో సిద్ధాంతరీత్యా ఆస్తికుల మనుకొనువారిలో నూటికి తొంబది తొమ్మిది మంది నాస్తికులుగానే వ్యవహ రించుచున్నారనిరి. మానవసేవ చేయుచు, భాగవత జీవితము నెరపుటయే మతము. కేవలాశ్రమజీవితము, వట్టి కాషాయాంబరధారిత్వము ఎవరిని మతైకజీవిగ నొనరింపవు. మతైక జీవులమని ప్రకటన పరచుకొను ప్రతి వారున్ను భగవంతుని, భాగవత ధర్మమును ప్రబోధించుటయేగాక, తాము స్వయంగా ధార్మికజీవనము నెరపుతూ తోటివారలకు పవిత్ర జీవనమును సాగించుటలో తెలియజేయుచూ, క్రియాత్మకముగ తోడ్పడుచుండవలె ననియు సెలవిచ్చిరి.

**డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ, భారత ఉపాధ్యక్షులు**

**28–12–53, వాల్తేరు ఆశ్రమం**

"ఇయ్యది చాల మనోహరమైన ఆశ్రమము. అంతియేకాదు; చాల ప్రశాంతమైనది కూడ. అన్వర్థముగ శాంత్యాశ్రమ మని చక్కని పేరుకూడ దీనికిడబడినది. ఇందు శ్రీ స్వామివారిని దర్శించుటయు, వారి ఆశీస్సుల నొందగలుగుటయు, వారి ఆదేశముల నెరుంగుటయు నిజముగా నధికా నందము చేకూర్చినవి. శ్రీ ఓంకారస్వామివారి సాన్నిధ్యమున నొక నిమేష మున్నచో, మత వర్ణజాతి విభేదములు సమసిపోయి, ప్రతి వ్యక్తియు సామరస్య భావము ననుభవించును. ఈ దినములలో మానవ జాతికే శాంతి అధికావసరమైయున్నది. శ్రీ స్వామీజీయును, తదాశ్రమ వాసులును, శాంత్యాశ్రమము శాంతికొరకు, మానవహృదయ సౌజన్యము కొరకు, అన్యోన్యావగాహనము కొరకు చాల సహకరించుచున్నారు.

**శ్రీ జయప్రకాశనారాయణ్**

**(శాంతి జూన్ & జూలై 1957)**

నేను మొదటిసారిగా 57లో శ్రీ శాంతిఆశ్రమమునకు వచ్చి మరల మరల రాగల అవకాశ మిమ్మని ప్రార్థన చేసియుంటిని. ఆవిధంగానే పరమాత్మ అవకాశము కలిగించుచున్నాడు. కలియుగ వైకుంఠమని సాధారణ ముగా చెప్పుచుందురు. అంటే వైభవముకుగాను దైవతేజస్సుతో నిండి ప్రత్యక్ష అనుభవముగానున్న ఈ ఆశ్రమ వాతావరణము పరమ పుణ్యవంతము. అతి ప్రశాంతము. దైవ పరితాపనగల ప్రతీవారు ఈ ఆశ్రమమునకు రాగలిగినపుడు అంతా వచ్చి ఆ దివ్యానందము అనుభవించుట చేయుచుండవలెను. శ్రీ ఓంకారస్వామీజీ వారి అనుపమాన ప్రేమ బోధనలు ప్రతీ అణువునందు మిశ్రమమై యున్నవి. ఆశ్రమవాసు లందరూ చూపిన ప్రేమ ఆదరణ అభిమానము వర్ణనాతీతము. అందరికీ కృతజ్ఞతాంజలి చేస్తూ ఈ ఆశ్రమవృద్ధికి ప్రార్థించుచున్నాను.

**లక్ష్మీ సుభద్ర– బొబ్బిలి. 16–2–1959**

(శాంతి మార్చి & ఏప్రిల్ 1959)

పూజ్యశ్రీ ఓంకారస్వాములవారి దివ్య దర్శనం, శ్రీశాంత్యాశ్రమం ప్రాంగణములో నేననుభవించిన, అద్వితీయ శాంతి నిరుపమానం. ప్రపంచ మునగల రాజకీయార్థికాది విభిన్న రంగములు లోకకళ్యాణమునకయి ప్రయత్నము చేయుచున్నవని సామాన్యులు భావించెదరుగాని, అది మానవ కళ్యాణముగానే గాదు. శ్రీపూజ్యపాద ఓంకార స్వామీజీవంటి ఋషిసత్తముల సన్నిధిని ననుభవించు శాంతి సామరస్యములేగాక శ్రీవారు అఖండ ప్రేమ సానుభూతితో నొసంగు అమృతవాక్కులు మననం జేయుచునుండిన వ్యక్తి గతశాంతియే విశ్వశాంతిగా పరివర్తనం నంది జగత్కళ్యాణమేర్పడుటకు ఎట్టి సందేహములేదు. ఎందుననగా "తరతి శోకమాత్మవిత్" అని సనత్కు మార భగవంతులు శ్రీనారదులుతో చెప్పిన అద్వితీయ వాణి అనగా ఆత్మవేత్త సమస్త దుఃఖముల నుండి తరించును అని పై ప్రమాణ తాత్పర్యం. శ్రీస్వామీజీని గాంచగనే నా హృదయము ఇంద్రియాతీత అవస్థను అనుభ వించి మిక్కిలి శాంతి ననుభవించితిని. శ్రీవారి లోకాతీత ప్రేమ, శాంతి ఆశ్రమంలో బీద బాల బాలికల విద్యాభ్యాసం, వైద్యాలయం, నిర్మాణ కృషి, ఆశ్రమ ప్రాంగణంలో వివిధ జంతు సామరస్యం, పర్వత ప్రాంతంలోగల ప్రకృతీ సౌందర్యం, స్వామీజీ ధ్యానకుటీర మార్గంలో మధురవాక్కులు బోర్డు లలో వ్రాయుట యీ ఋషి వాతావరణం ప్రాచీన భారతీయ సంస్కృతికి జెందిన కాశ్యపాశ్రమం నాకు జ్ఞప్తికి వచ్చుటయేగాక "భోభో రాజన్యాశ్రమ మృగోయం, నహన్తవ్యో న హన్తవ్య" అను హృదయ సంస్కృతి సంపత్తి ఆశ్రమ వ్యక్తుల శీలంగని ఆర్యఋషి శాశ్వత శీలం నశించలేదని స్మరిస్తూ సర్వత్ర శ్రీమాన్యపాద శ్రీ ఓంకార స్వామీజీవంటి అంతర్ముఖ ఋషులు మన భారతీయంలో వెలయుటకై సర్వాంతర్యామిని ధ్యానిస్తూ, స్వామీజీ సన్నిధి నాకు సర్వత్ర లభించుగాక యని విశ్వశాంతి నిచ్చు శాంతి ఆశ్రమ పరివర్తనకయి మత్కృత నమస్కృతులు అర్పిస్తూ నా సందేశంను పూర్తిజేస్తిని.

ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీ వారి ఆత్మ సేవకుడు : **శ్రీరామతీర్థస్వామి. 21-2-1959**

(శాంతి మార్చి & ఏప్రిల్ 1959)

## DR. SWAMI JNANANANDA, D.Sc. (Prague)

Ph.D.(L'pool), F.Inst. P.Member Sigma X1

Goutami, Professor & Head of the Department

Nuclear Physics, 'The Laboratories for Nuclear Research, Andhra University. Waltair, (Visakhapatnam-3) 8th October, 1959

I have had the pleasure of visiting and spending nearly a day in the "Santi Ashram" founded by Sri Srimat Swami Omkar. The Ashram is of a vast area extending perhaps nearly to 100 acres, every inch of which is respledent with simplicity, art and beautry. At the first glance one can imagine with what depth of fervour and missionary zeal the Swami has developed this great piece of art, housing the Ashram, the abode of Peace. In all the nook and corner of the Ashram, one is bound to feel spiritual aura and sanctity with which the Swami has founded it. I may say without hesitation and exaggeration that this Ashram is indeed one of the most lovely spots wherin one feels harmony and love which are characteristic of the founder.

May this Ashram be a vehicle of training wherein both the youth and the adult can have physical, intellectual and spiritual, nay, all round development, both in art and science; in religion and philosophy.

Let this Ashram be a source of Divine Love and selfless act; psychic power and supreme wisdom, symbolising fullness "(Purnathwam)" of the cultural heritage of India.

**Dr. Swami Jnanananda**

(Peace Sep & Oct 1959)

శ్రీ స్వామిజీ శాంతి ఆశ్రమం ద్వారా ప్రపంచమునకు చేయుచున్న నిస్వార్ధసేవ ఆదర్శనీయమైనదనియు, ఇటువంటి సంస్థలే నేటి ప్రపంచ ప్రజల శాంతిసౌభాగ్యములకు తోడ్పడి, రాణించగలవనియు కొనియాడిరి. శ్రీమతి దుర్గాబాయమ్మ ఉపన్యాసము చివరలో శాంతి ఆశ్రమమునకు మా రాక సందర్భముగా శ్రీశాంతినిలయంలో స్థాపించబడిన ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవము చేయకలుగు అవకాశమును శ్రీ స్వామీజీ ఆశీర్వాదములు పొంది మమ్మల్ని మేము కృతార్థులను చేసుకొనుట భాగ్యమనియు నుడివిరి.

**శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్ (30–6–1960)**

## Summary of H.E.Sri V.V.Giri's address at kotagiri on 17th August 1966

H.E.Sri V.V. Giri, in his address, referred at the outset to his close association with Swami Omkarji since boyhood.

In a very early age Swamiji renounced the world and spent his time in spiritual pursuit. He then started the Shanti Ashram at Totapalli Hills to serve all. I have been always struck by Swamiji's inborn simplicity, love and selfless work. His life is a noble example of the ideals of renunciation and detached work as exemplified in the Bhagavat Gita. I have great love and admiration for Swamiji and whenever my mind is a little disturbed, I immediately think of my esteemed friend and that drives away all my worries. He has shown us that true renunciation lies not in running away from the world but in living among people and serving them in a selfless manner."

"Renunciation means freedom from lust, anger and greed-the three gateways to hell. For that, meditation is necessary. One has to develop a quality of indifference towards success and failure, pain and pleasure that attend one's action in the world. Sri Swami Ramatirtha,Sri Swami Vivekananda, Sri Swami Sivananda and other great men have also emphasized the importance of selfless work for one's own good and for the good of the world."

The Governor then referred to the selfless services rendered by Sri Swami Ramananda Tirthaji for the cause of freedom and social uplift, without any desire for help or power, name or fame. Here material possessions do not give us true happiness, if the spiritual foundation is not strong. In the end Sri V.V. Giri read out a Test for Character by which we can daily introspect our own lives and correct our defects. He expressed his great happiness in the construction of the New Prayer Hall and Library at Kotagiri Peace Centre and in his declaring them open for the good of all.

(Peace Sept 1966)

## అనుష్ఠాన వేదాంతము

(శ్రీరామతీర్థ వేదాంత కళాశాల యందు 1–8–76 నుండి 31–8–76 వరకు శిక్షణపొందిన విద్యార్థుల అభిప్రాయము.)

ప్రియతమ శ్రీ స్వామీజీ!

ఈ వేదాంతశిక్షణకు మేము ఆశ్రమమునకు వచ్చుట మా అదృష్టముగా భావించు చుంటిమి. అంతియేకాదు, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు శ్రీ దివాకర్ల రామమూర్తి గారు, శ్రీ సనకా రామారావు గారు శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు, వంటి అనుష్ఠాన బోధకులు మాకు లభించుట మా గొప్ప అదృష్టముగా నెంచుచుంటిమి. ప్రతిసంధ్యా సమయమున పూజ్యశ్రీ స్వామీజీ వారిచెంత సత్సంగములో పాల్గొనుటానందము. శ్రీవారి పవిత్ర సన్నిధిలో వారి ఆత్మ బోధలు వినగల్గు భాగ్యము మాకు కలిగెను. శ్రీ స్వామీజీ వేదములు మొదలగు శాస్త్రబోధలు గాక వారి నిత్యానుభవములు ఆధ్యాత్మికముగా బోధింతురు. ఒక టన్ను విజ్ఞానముకన్న ఒక్క ఔన్సు అనుభవము శ్రేష్టమని వారు పల్కుదురు. వందల కొలదిగల ఇతరుల ఆలమందలను లెక్కించుట కన్న ఒక్క ఆవును మనము కలిగియుండుట మేలుగదా! శ్రీ స్వామీజీ వట్టి వాచా వేదాంతమును గాక అనుష్ఠాన వేదాంతమునకే ఎక్కువ ప్రాధాన్యత నిత్తురు.

శ్రీ స్వామీజీ మాకందరకు కనువిప్పు కలిగించిరని చెప్పుటలో అతిశయోక్తి ఇంచుకయులేదు. మనము వెతకు దైవము ఎచ్చటనో స్వర్గమున, ఆకసమున పుణ్యక్షేత్రముల, దేవాలయములందే దూరముగా ఎచ్చటనో గాక పవిత్రవంతమగు మన హృదయములలో, సర్వాంతర్యామియై యున్నట్లు బోధింతురు.

శ్రీ స్వామీజీ నుండి మేము నేర్చుకొన్న విషయములు "దైవమే ప్రేమ, ప్రేమయే దైవము; మతము జీవితము రెండుగా గాక, ఒక్కటిగా జేసుకొని బ్రతకవలెనని; పనియే ఆరాధన; ప్రతిక్షణము అత్యంత విలువైనది, క్షణము లను వ్యర్ధము చేయువారు జీవితమునంతయు వ్యర్ధము చేయుదురు."

ఈ పవిత్రశాంతి నిలయమునకు వచ్చినప్పటి నుండియు మా మనసులు స్వాధీనములోనున్నవి. శ్రీవారి పవిత్ర సన్నిధిలో మేము శాంతి సుఖములలో ఓలలాడితిమి.

దీనజనావళికి అభ్యున్నతి కలిగించుటకు శ్రీ స్వామీజీకి ఆరోగ్య ఆయుర్ధాయము లొసంగుగాక యని దైవమును ప్రార్థించుచుంటిమి. ఈ కొలది కాలములో మేము పొందిన మధురానుభూతులను మా వెంట గొంపోవు చుంటిమి.

ఇట్లు

1. డి. రామసూర్య కాంతము
2. ఎమ్. సుబ్బాయమ్మ
3. పి. లలితకుమారి
4. ఎమ్. రామారావు
5. జి. రామారావు
6. ఎన్.వి. సుబ్బారావు
7. ఆర్. వెంకటేశ్వర్లు
8. జి. ఎల్లమంద
9. జి. లక్ష్మయ్య
10. వి. లక్ష్మీనారాయణ

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

(శాంతి అక్టోబరు 1976)

## శాంతి ఆశ్రమ సందర్శనము

మేము "శాంతి ఆశ్రమము" సందర్శించకపూర్వము, 22 సంవత్సరము లయినా నిండని ఈ విద్యార్థులకు ఆధ్యాత్మిక చింతనము ఏమిటని అనుకొంటారని మొదట సిగ్గుపడ్డాము. కాని ఆశ్రమం లోపలికి అడుగుపెట్టిన తక్షణం ఆ భయం, సిగ్గూపోయి ఏదో ఒక పవిత్రభావం కలిగింది. అసలు ఆధ్యాత్మికత అంటే ఏమిటో? మాకు తెలియదు. మనస్సు నిర్మలంగా, ప్రశాంతముగా వుంటే అదే "శాంతి" బహుశా ఇదేనేమో ఆధ్యాత్మిక తత్త్వానికి దారి. మనసుల్లో నిర్మల నివేదన, ఏ కల్మషమూ లేకుండావుంటే అదే దైవత్వం. ఎటూ తెలియని వయస్సులో, కేవలం తిని, తిరిగి, జీవితాన్ని చిత్తుగా అనుభవించమని ఉరకలువేసే మనస్సు, పరవళ్లుత్రొక్కే యీ వయస్సులో యీ వింత అనుభవం కలగడం, యీ పవిత్రభావం కలిగించిన అది ఈ (మా) శాంతి ఆశ్రమానికే దక్కుతుంది. "నేడేమనది–రేపుమనది కాదు." ఈ మాటలు మేము ఇంతకుపూర్వం ఎన్నోమార్లు విన్నాం. ఆ పదాల్లో ఎన్నో అర్థాలు వెతుక్కుని, చిలిపిగా నవ్వుకునేవాళ్లం. కాని అవే మాటలు శ్రీ స్వామీజీ నోటివెంట ఆశ్రమంలో విన్న తరువాత దాని అర్థాన్ని తెలిసికొని కొంచెం సిగ్గుపడ్డాం. అంతకుముందు ఆ పదాలకు మేము వెదకిన అర్థాలు తలచుకొని ఏ క్షణాన ఏమిజరుగుతుందో ఎవరికి తెలుసు? నిజమే. స్వామీజీ చెప్పినట్లు జీవితమే క్షణభంగురము అయినప్పుడు, రోజులో క్షణం ఎన్నోభాగం? అందుచేత యీ శాంతి ఆశ్రమ సందర్శనా నంతరము మేము తీసుకొన్న పవిత్ర నిర్ణయం "ఖచ్చితంగా ఆధ్యాత్మిక చింతనతో రోజులో కొన్ని నిముషాలైనా గడపాలని."

సంధ్యానంతరం ఓ గంట తరువాత చుట్టూ నిర్మలత్వం, ప్రశాంతత నెలకొన్న మధురక్షణాల్లో "విశ్వమానవ మత దేవాలయములో" అడుగు పెట్టిన తరువాత చుట్టూవున్న వివిధ మతాల శిల్పాలనూ, పవిత్ర భావంతో భగవత్ సంకీర్తనము చేయుచున్న ఆరాధకులనూ చూసి మా మనసుల్లో ఒకవిధమైన భావం కలిగింది. శ్రీ స్వామీజీ పవిత్రమైన వాక్కులు విన్న తరువాత మా మనస్సుల్లో ఏదో తెలియని ఆనందం ఆవరించింది. అది

ఎందుకు? మాకు తెలియదు. ఇదివరకెన్నడూ తెలియని ఆనందం, దాన్నిమాటల్లో వ్యక్తీకరించుట మా తెలివితక్కువతనమే అవుతుంది.

ఇంతకాలం జీవితమనే పాలకుండను, కోర్కెలనే వేడిలో (నేను, నా వాళ్ళనే) మరగకాచి వాటిని పొయ్యిపాలుచేసితిమి. కాని యీరోజు పోయిన కాలంగురించి ఆలోచించుటలేదు. రాబోయే కాలంలో, వ్యర్ధమయిన క్షణా లను తిరిగి ఆధ్యాత్మికంగా పూరించడానికి నిర్ణయించుకొంటిమి. ప్రాధమిక విద్యనుండి కళాశాల విద్యవరకూ కేవలం ఉదరపోషణ ఎల్లా చేసుకోవాలో, దానికి పనికివచ్చే విద్యమాత్రమే చెప్పారు. అయితే యింతకాలం విద్యార్థి జీవితంలో ఇటువంటి సూక్తులు వినలేదా? అంటే విన్నాం. కేవలం వారు చెప్పారు; చెప్పాలికాబట్టి. మేము విన్నాం, వినాలి కాబట్టి, కాని అవే మాటలు ఈ "శాంతి" ఆశ్రమంలో వింటే ఓ తియ్యదనం వచ్చింది. ఉదా:– "God is Love, Love is God" (దైవమే ప్రేమ ప్రేమయే దైవము) "Love thy neighbour as thy self" (నీ పొరుగు వానిని నీవలె ప్రేమించుము) "మానవసేవయే మాధవసేవ" ఇక్కడ వీటిని ఆచరించి చూపించుచుండిరి. కాబట్టి ఈ పదాలకు, మిగిలిన సూక్తులకు ఆ తియ్యదనం వచ్చింది.

అనేక దేవాలయాలు సందర్శించాము. కాని శివాలయం (శాంతి ఆశ్రమంలోవున్న) దర్శించిన తరువాత కూడా మా మనస్సెంతో ఆనందించింది. మొత్తంమీద యీ నిర్మల, ప్రశాంత వాతావరణంలో, అడుగడుగున మనఃస్థితిని మార్పు గలిగించుచు, మనము చేయవలసిన పనులను ఆధ్యాత్మిక దృష్టితో ఎట్లు చేయవలెనో, ఆధ్యాత్మికంలోనే పరమార్థం వుందనే సత్యాన్ని వెల్లడించే సూక్తులతోను నిండి, మనలను అనుక్షణం గుర్తుచేసే యీ వాతావరణం మమ్మల్ని మార్చిందనే చెప్పాలి. మాలో కలిగిన యీ మార్పు ఈ శాంతి ఆశ్రమాన్ని విడిచిపెట్టిన తరువాత గూడా మాతోనేవుంటే మాకెంతో ఆనందదాయకం. ఆ స్థిరత్వాన్ని మాకివ్వమని భగవంతుడ్ని వేడుకుంటున్నాము. ఆదరణలో, ఆప్యాయతతో ఆదరించిన ఆశ్రమ బృందానికి మరొకసారి కృతజ్ఞతలు తెల్పుకుంటూ

కాకినాడ విద్యార్థులు

ఎ.లక్ష్మణరావు, సి.చంద్రశేఖర్, వై. ప్రకాష్

(శాంతి నవంబరు 1977)

# అధ్యాయము - 3

## శాంతి ప్రచారంలో శాంతి, పీస్ (ఆంగ్లం), FRIEDE (జర్మని), విశ్వకళ్యాణ్ (హిందీ) పత్రికలు

1925వ సం॥లోనే శాంతి పత్రిక ప్రారంభించినట్లు తెలియవస్తోంది. కాని 1927 నుండి క్రమబద్ధంగా వెలువడినట్లు, పీస్ 1928న ప్రారంభించి నట్లు తెలుస్తోంది. రెండిటికి సంపాదకులు స్వామి రాజేశ్వరానంద వారు. ఎవరెవరు ఏమేమి చెప్పినా, ఏదైతే తన అనుభవములోనికి వచ్చినదో అది జనబాహుళ్యంలోనికి తీసుకెళ్లే నిమిత్తం స్వామీజీ పత్రికలు ప్రారంభించారు. స్వామీజీ కార్యానికి ముఖ్యసారధి వారు ప్రారంభించిన పత్రికలే అని అనుటలో అతిశయోక్తి ఏమీలేదు. ప్రారంభం నుండి నేటివరకు శాంతి పత్రికకు కృషిచేసినవారు స్వామి రాజేశ్వరానంద, బ్రహ్మచారి కె.ఎస్.చైతన్య (స్వామి బ్రహ్మానంద, శ్రీరామకృష్ణాశ్రమం, కేశవదాసుపాళెం) శ్రీ ఎమ్. జగదీసు, శ్రీ దివాకర్ల రామమూర్తి (గౌరవ సంపాదకులు), శ్రీ స్వామి నిర్వాణానంద, శ్రీ స్వామి ఉపాసానంద, స్వామి ప్రజ్ఞానంద సరస్వతి, స్వామిని వినమ్రానంద సరస్వతి మరియు శ్రీమతి పందిరి లక్ష్మీగారు.

పీస్ పత్రికకు ప్రారంభం నుండి నేటివరకు కృషిచేసిన వారు స్వామి రాజేశ్వరానంద, సోదరి సుశీల, స్వామి శివానంద (ఋషికేష్), స్వామి స్వరూపానంద, బ్రహ్మచారి కె.ఎస్. చైతన్య (స్వామి బ్రహ్మానంద, శ్రీరామ కృష్ణాశ్రమం, కేసవదాసుపాలెం), డా. డి.వి.కె. రాఘవాచారి, శ్రీ వేపా నరసింహం, సోదరి లలితాదేవి (లులువిల్డింగ్), స్వామి గురువానంద, స్వామి సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతి, శ్రీ ఎమ్. జగదీష్, స్వామి నిర్వాణా నంద, స్వామి ఉపాసానంద, శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు, సోదరి ఎలోయిస్ దివ్యప్రకాశ (కెనడా), శ్రీ జొన్నాడ అప్పన్నశాస్త్రిగారు, డా॥ శిష్టా శాంతా సుబ్బారావుగారు, స్వామిని వినమ్రానంద సరస్వతి మరియు శ్రీ గరిగిపాటి కృష్ణగారు.

పత్రికలు చాలప్రబోధాత్మకంగా వున్నాయని అవి కలకాలం సాగాలని ఎంతోమంది మహాత్ములు,ప్రముఖులు తమ ఆశీర్వాదాలతో సందేశాలను

పంపేవారు. ఋషికేష్ స్వామిశివానంద మహరాజ్, ఆనందాశ్రమం స్వామి రామ్‌దాస్‌వారు, ఉపనిషత్ విహార్ స్వామి రాజేశ్వరానంద,న్యూయార్క్ పీస్ ఫౌండేషన్ శ్రీ&శ్రీమతి హేవార్డ్, ఫిలడెల్ఫియా శ్రీ&శ్రీమతి రాల్ఫ్ ఎన్‌ట్రికన్, హాంగ్‌కాంగ్ శ్రీరామ్‌దాస్ మొదలగువారు. పత్రికల ప్రింటింగ్ పని మధ్యలో క్రొద్దిసంవత్సరాలపాటు విశాఖపట్నంశాఖలో చేశారు. ఆ సమయంలో ఒక చైనా భక్తుడు ఆధునికమైన ప్రింటింగ్ మిషను ఏర్పాటు చేశాడు.

విశ్వకళ్యాణ్ (హిందీ శాంతిపత్రిక) 1953 ఏప్రిల్ నుండి మొదటి పత్రిక శ్రీ ప్రభుదయాల్‌వర్మ, బూంది, రాజస్థాన్ వారిచే ప్రారంభించబడినది. వీరు స్వర్గాశ్రమంలో స్వామిని చూచి ప్రేరణ పొందినారు.

జర్మని శాంతి ఆశ్రమ శాఖను నెలకొల్పిన శ్రీ కార్నీలియన్ రూటరు FRIEDE (జర్మన్ శాంతిపత్రిక) జర్మని, ఆస్ట్రేలియా దేశాలకు 1953 అక్టోబరు నుండి అందించారు.

ప్రస్తుతం శాంతి, పీస్ పత్రికలు మాత్ర ఆశ్రమం నుండి వెలువడు తున్నాయి.

ఓం ఓం ఓం

## గురుకులం - మాతృ ఆశ్రమం

సుమారు 1920 ప్రాంతంలో స్వామీజీ హరిద్వార్ ఋషికేష్‌లలో చూచిన గురుకులాలలోని బాలురు, మునుల బాలురవలె వున్నారని అలాంటి గురుకుల నిర్మాణం తోటపల్లిలో కూడ జరగాలన్న సంకల్పంతో నలుగురు బాలురను తనతోపాటు తీసుకొచ్చారు స్వామీజీ. నాటిబీజం ఎన్నో ఒడిదుడుకుల మధ్య నేటికీ పుష్పించి ఫలవంతమై వున్నది.

తేది 1-10-1953 శ్రీ కక్కిరాల రామారావు దంపతులు శాంతి విద్యాలయ నూతన భవనమును తెరిచిరి. ఆనాడే శ్రీ రాజా ఎన్ముల బెన్నయ్య దొరగారి అధ్యక్షతన పేరంట్స్ అసోసియేషన్ అను సంఘము స్థాపించిరి. బిడ్డల ఆరోగ్య విద్యాదులను గురించిన శ్రద్ధను తల్లితండ్రుల యందు కలిగించుట యీ సంఘోద్దేశ్యము. ఆశ్రమ మేనేజరు శ్రీ రాజాజీగారు

చాలా వ్యయప్రయాసలకోర్చి, రేయింబవళ్ళు కృషిచేసి ఈ భవనము నిర్మించిరి. 1954 విద్యాసంవత్సరంలో శ్రీ శాంతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల ప్రారంభించబడినది.

1955వ సం॥లో అప్రయత్నంగా బాలికా గురుకులమునకు కూడ నాంది పలికినది. స్వామీజీకి అతి సన్నిహితులైన నలుగురు భక్తులు వారి అమ్మాయిలను ఇందిర, జ్యోతి, శాంతి, గాయత్రీలను ఆశ్రమంలో కుమారి జ్ఞానేశ్వరి దగ్గర వదలిరి. వారికి స్వామీజీతో సహా అందరూ ఆశ్రమంలో విద్య సలిపారు. ఆ విధంగా బాలికలు కూడ గురుకులంలో చోటు చేసు కున్నారు.

1982వ సం॥లో శ్రీ శాంతి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రారంభించ బడినది. ప్రస్తుతం ప్రాథమిక, ఉన్నతపాఠశాలలో పరిసరగ్రామాల నుండి వచ్చి 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. 125 మంది బాల బాలికలకు గురుకుల పద్ధతిలో ఆశ్రమంలోనే ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించబడ్డాయి.

**తేది 26-1-2000** ప్రొ.బి. ప్రసాద రావుగారు విద్యార్థులకు చక్కటి విషయాలు తెలిపిరి.

**తేది 1-3-2011** డా॥ ఆర్. రామకృష్ణగారు, నోబెల్ బహుమతి గ్రహీత, సర్ సి. వి. రామన్ సహాధ్యాయి. ఉన్నతపాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కొన్నిమెళుకువలు తెలిపిరి.

శాంతిఆశ్రమం గురుకులంలో చదివిన బాలబాలికల దినచర్య మరియు ఆధ్యాత్మిక వాతావరణ ప్రభావం వలన, గురుకులంలో విద్య ముగిసిన పిదప కూడ విద్యార్థులలో భక్తిభావన, శ్రామిక విలువలు సుస్పష్టంగా కనబడుతున్నాయి. వారు ఉపాధ్యాయ, సాంకేతిక, శ్రామిక రంగాలలో బాగా రాణిస్తున్నారు. విదేశాలకు కూడ ఉద్యోగరీత్యా వెళుతున్నారు. స్వామీజీ జన్మదినం రోజున వారందరూ మాతృఆశ్రమంలో ప్రతి సం॥రం కలుసుకొని ఆశ్రమంపట్ల వారికి గల భక్తిశ్రద్ధలను చాటుకొనుచున్నారు.

ఓం ఓం ఓం

## శాంతి సభలు

క్రమం తప్పకుండా శాంతి సభలను నిర్వహించుట వలన ఆశ్రమానికి ఉన్నతమైన మేధావి వర్గము యొక్క సంపర్కము కలిగినది. స్వామీజీ సాహిత్యమే కాకుండా అనేక మహాత్ముల బోధనలను ఆ సభలలో మననము చేసుకోవడంవలన, శక్తివంతమైన కార్య నిర్వాహణకు కావలసిన వ్యక్తులు, భక్తులు,ఆర్థిక వనరులు చేకూరినాయి. స్వామీజీ కలలుగన్న సర్వమత సమన్వయం, సర్వ సిద్ధాంతాల, సర్వమార్గాల మధ్య సమన్వయము అనే వాటికి ఈ శాంతి సభలు దోహదపడినాయి. ప్రతి సభలోను వందలకొలది ప్రజలు పాల్గొనేవారు.

ఈ సభలలో స్వామీజీ, సోదరి సుశీల, శ్రీ సనకా రామారావుగారు కూడా వక్తలుగా వున్నారు. విశాఖ టౌన్‌హాల్‌లో జరిగిన శాంతి సభల వార్షికోత్సవంతో శ్రీ ఎన్. నంజున్‌డయ్య, న్యాయవాది మైసూరు వారి ఉపన్యాసాన్ని ఇచ్చారు. మాతృఆశ్రమంలో తేది 5–4–1953 శ్రీ భగవాన్ సత్యానంద మహర్షి, ఇనమడుగు వారు శాంతిసభలో తమ దివ్యసందేశాన్ని ఇచ్చారు. తేది 6–9–1953 స్వామీజీ సన్నిధిలో డా॥ జి.వి.యన్.మూర్తి గారి అధ్యక్షతన శ్రీ డా॥ కె.ఆర్.శ్రీనివాస అయ్యంగారు, ఆంధ్రవిశ్వవిద్యాలయపు ఆంగ్లభాషాచార్యులు, అరవిందుని జీవిత సందేశముపై చక్కటి ఉపన్యాసమిచ్చారు.తేది 4–10–1953 విద్వాన్ శ్రీ దివాకర్ల రామమూర్తి గారు శ్రీమతి ఏ.వి.యన్.కాలేజి శాంతి సభలో చక్కగా ఉపన్యసించిరి.

మాతృఆశ్రమంలో తేది 10–10–1953న స్వామీజీ వారి సమక్షంలో జరిగిన శాంతి సభలో డా॥ జి.వి.యన్.మూర్తిగారు, కె.జి.ఆసుపత్రి, శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు, శ్రీ సనకా రామారావుగారు వంటి ప్రముఖులు ఉపన్యసించారు. కొంతమంది భక్తులు నూరుమైళ్ళదూరం నుండి కూడ వచ్చి శ్రద్ధతో పాల్గొనిరి. నవంబరులో జరిగిన సభలలో శ్రీ ఆర్.పాండు రంగారావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీ పైండా వెంకటనారాయణగారు, శ్రీ పైండా శ్రీరామకృష్ణయ్యగారు, బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు మొ॥వారు పాల్గొన్నారు. సభ జయప్రదమగునటుల ఏర్పాటులు అన్నియు శ్రీ కేదారిశెట్టి సుబ్బారాయుడుగారు చేసిరి.

తేది 30–5–1954 వాల్తేరు శాంతిసభ శ్రీ తెన్నేటి విశ్వనాధంగారి అధ్యక్షతన శ్రీ యం. అనంతశయనం అయ్యంగారు, శ్రీ యన్.వెంకట్రామయ్యగారు, ఆంధ్రశాసన సభాధ్యక్షులు, నాటి సమాజంలో శాంతిఆశ్రమం యొక్క వైశిష్ట్యాన్ని గురించి తెలిపారు. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ఎం. ఎ., బి.ఎల్ గురుకులావశ్యకత గురించిన సందేశాన్ని చదివి వినిపించారు.

తేది 13–6–1954 తోటపల్లి శాంతిసభలో శ్రీ గడ్డం సన్యాసిరావు గారి అధ్యక్షతన శ్రీనిర్విషయానంద బ్రహ్మచారి గారు కర్మ, భక్తి, జ్ఞాన సమన్వయమును గురించి, వాకపల్లి గ్రామంలో, విద్యయొక్క ఆవశ్యకత గురించి ఉపన్యసించారు. శ్రీ చైతన్య బ్రహ్మచారి గారు వయోజన విద్యయొక్క ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. సాయిభక్తులు శ్రీరాజాజీగారు కూడ ప్రసంగించిరి. శ్రీ ఆత్మారాం గారు ఆశ్రమ అవసరాలను గురించి ప్రసంగించిరి.

తేది 21–8–1954 వాల్తేరు శాంతిసభలో శ్రీ వి.ఎల్.ఎన్.మూర్తిగారు స్వామీజీ స్వాగత వాక్యాలను చదివి వినిపించారు. శ్రీ కె. సచ్చిదానంద మూర్తి, తత్త్వశాఖాధ్యక్షులు, శ్రీ కృష్ణతత్త్వము గురించి, పూజ్యశ్రీ స్వామి జ్ఞానానందవారు "ఆధునిక విజ్ఞానశాస్త్ర అభివృద్ధి మరియు పురాతన ఊహా జనిత తత్త్వశాస్త్రము" అన్న అంశముపై ప్రసంగించారు. డా॥ కె.వి.ఆర్. నరసింహంగారు గీత శరణాగతి ధర్మమును ప్రతిపాదించుచున్నదని ప్రమాణ పూర్వకంగా ఉపన్యసించారు. శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు అవతార్ మెహర్‌బాబా వారి సందేశాలను తెలియ చేశారు.

1957 మార్చిలో మాతృఆశ్రమంలో డా॥ వేపా నరసింహంగారు భగవద్గీత మీద ఉపన్యాసము ఇచ్చారు. శ్రీ జి.నరసయ్య పంతులుగారు స్వామీజీ మహత్తర జీవితాన్ని గురించి, శ్రీ త్రిపురాన తమ్మయ్యదొరవారు ఆశ్రమవాసుల అనుభవాలు గురించి మాట్లాడారు.

తేది9–9–1957 శ్రీ తెన్నేటి విశ్వనాధంగారి జన్మదిన సభలో శ్రీ నంబూరి రంగారావుగారు, డా॥ శ్రీ బెండపూడి పేర్రాజుగారు, మొదలగు వారు ప్రసంగించిరి. స్వామీజీ పంపిన సందేశమును ఆశ్రమ కార్యదర్శి అయిన శ్రీ వేపా వరాహనరసింహం పంతులుగారు చదివి వినిపించిరి.

ఓం ఓం ఓం

## స్వామీజీ జన్మదినోత్సవాలు

**తేది 21–1–1955 :** స్వామీజీవారి జన్మదినము రోజు ఉపవాసము, ప్రార్థన, ధ్యానము, మౌనములతో గడిపేవారు. ఆశ్రమవాసులు తదితర భక్తులు కూడ కొందరు పూర్తి ఉపవాసము, మరికొందరు అర్థ ఉపవాసంతో గడిపి శాంతిప్రార్థన108 సార్లు జపించేవాళ్ళు. గంటల తరబడి ధ్యాన ముద్రలోవుండి భక్తులకు దర్శనమిచ్చేవారు. వివిధ రకాలైన భగవత్కాలక్షేప ములతో ఆశ్రమమంతయు ఆధ్యాత్మిక ప్రశాంతితో నిండిపోయేది. స్వామీజీ తమ వీడ్కోలు సందేశంలో అందరు ఆత్మజ్ఞాన ప్రబోధితులు కావాలని ఆశీర్వదించి పంపేవారు. వారి జన్మదినానికి వారి పాదాలకు పూజ చేయాలని భక్తులు అడిగితే, సున్నితంగా తిరస్కరించి విశ్వమత చిహ్నామునకు పూజచేయమని చెప్పేవారు.

**తేది 20–1–1957 :** 20వ తేదీనుండి 22వ తేదీ ఆఖరువరకు మూడు దినములు ఈ ఉద్యమము జరుపబడును.

మొదటిరోజున : ఆశ్రమవాసులు, భక్తులు, అతిథులు 24 గంటలు నిరంతరంగా 'హరేరాం' నామసంకీర్తన చేయుదురు.

రెండవరోజున : మొదటి దినములోవలెనేగాని గుంపులు గుంపులచేత శాంతిప్రార్థన దినమంతయు చేయబడును.

మూడవ రోజున : ఆశ్రమవాసము వారి ఆధ్యాత్మికవృద్ధికి యెట్లుతోడ్ప డెనో అచ్చుటికి విచ్చేసినవారు వారి అనుభవములను చెప్పుదురు. ధ్యాన పరాయణులు, ప్రశాంతముగా శ్రీ స్వామివారి సమక్షములో ధ్యానము జరుపుటకు అవకాశము యివ్వబడును.

ప్రతిదినము రెండుగంటలసేపు గానసభ యుండును. భగవద్గీత, అన్నిమతముల పవిత్ర గ్రంధముల అధ్యయనము కూడా ప్రతిదినము రెండు గంటలసేపు జరుగును. వచ్చినవారు ఆశ్రమములో ఉన్న కాలములో 24 గంటలసేపు, అధమపక్షం 12 గంటలసేపు అయినను ఉపవాసముండి, నిశ్శబ్దంగా కాలమేమియు వ్యర్థపుచ్చకుండా పవిత్రగ్రంధపఠనలోనూ, ధ్యాన ములోనూ గడపుట, ప్రతివారికి కోరిన యెడల ప్రత్యేకపు కాలము నియ మించబడి వారి యెడల శ్రద్ధ చేయబడును.

**తేది 21-1-1959 :** శ్రీ సి.రాఘవేంద్రరావుగారు, హైదరాబాద్ వీరిని ఆశ్రమ అధ్యక్షులుగా ప్రకటించిరి. శ్రీ తోట రామకోటేశ్వరరావుగారు పురుషోత్తమపట్టణం, శ్రీ పైడాశ్రీరామకృష్ణయ్యగారు, కాకినాడ, శ్రీ దాసరి సుబ్బారావుగారు పిఠాపురం, శ్రీ కేదారిశెట్టి సుబ్బారాయుడుగారు, పిఠాపురం, శ్రీ సారా రామచంద్రరావుగారు, పెద్దాపురం మొ॥వారు జన్మదిన సభలో ఉపన్యసించారు.

ఓం ఓం ఓం

## స్వామీజీ దీక్షా ప్రక్రియ

**స్వామి బ్రహ్మానంద :** 1934 వ సంవత్సరంలో ఓంకారస్వామి వద్ద తమ 39వ సంవత్సరంలో బ్రహ్మోపదేశం పొందారు. తరువాత బ్రహ్మానంద ఆశ్రమం, పెరవలి, తెనాలితాలూకా, గుంటూరు జిల్లాలో నెలకొల్పారు. 1953లో స్వామీజీ దగ్గరకు వచ్చి మౌనవ్రతం స్వీకరించి 1956లో విరమణ సమయంలో మరలా స్వామీజీని వారి ఆశ్రమానికి రప్పించి 3 రోజులు గొప్పగా కార్యక్రమం ఏర్పాటుచేసి సన్మానించి పంపిరి.

**తేది 19-3-1957 :** ఆశ్రమంలో అనేక సంవత్సరాలుగా సేవచేస్తున్న శ్రీ అవంత్స వెంకటరత్నం, గొల్లప్రోలు స్వగ్రామం, స్వామి నిర్వాణానందగా సన్యాస నామాన్ని స్వామీజీనుండి పొందారు.

**స్వామీజీ దీక్షా ప్రక్రియ :** 19-3-57 తేదీని శ్రీ స్వామీజీ తోటపల్లిలో నన్ను 24 గంటలు ఉపసవాసము చేయమనిరి. లోకశాంతిప్రార్థనను 108 సారులు జపము నాచే చేయించిరి. గుహలో కొంతసేపు ధ్యానం చేయించిరి. "సోహం" జపమును గురించి యీసరికి వారు ప్రచురించిన పుస్తకము ఒకటిన్ని, అచ్చుపేపరు ఒకటిన్ని వారి నిర్వాణాశ్రమములో నాకిచ్చి వాటిని బాగుగా చదువుమనిరి. ఆశ్రమవాసులున్ను,పైగా నీలగిరినుండి వచ్చిఆశ్రమంలో నుంటున్న యిద్దరు యూరోపియను దొరసానులున్ను అప్పుడచ్చట గలరు. నిర్వాణ మందిరమున స్వామీజీ నన్ను ధ్యానము చేయుమనిరి. పిమ్మట శ్రీవారు కూడ నాతో కలసి ధ్యానము చేసిరి. ఆ విధముగా వారిలోని ఆధ్యాత్మిక శక్తికొంత నాకు ప్రసరింప చేసినట్టుగా భావించుకున్నాను.

ఉన్నట్లుయుండి, వారికుడిచేతి అరచేయి, అకస్మాత్తుగా నా నడినెత్తిమీద పెట్టి గట్టిగా అణిచివేసిరి. అప్పుడు నాలోని ఊర్ధ్వ కుండలినిశక్తి (అడవిలోని పెద్దపులి రాకను జూచి, లేళ్ళు నలువైపుల పారిపోవువిధమున) హఠాత్తుగా ఒకేసారి నలుదిక్కుల చెలరేగి నాపెదిమల చుట్టును నా చెవుల చుట్టును, నాతలచుట్టును, పట్టుకుని, వేళ్ళాడి అనేకవిధముల నాలో అద్భుత సంచలనము కలుగజేసినది. ఈ విధముగా కొంతసేపు జరిగిన పిమ్మట దానంతటదే తగ్గిపోయినది. వెంటనే సమాధి ఏర్పడి నా శరీరము నేను మరచిపోవు స్థితికి తెచ్చినది. ధ్యానము ముగియగానే, నేను తెచ్చిన నూతన కాషాయ వస్త్రములు స్వామీజీ నానుండి పుచ్చుకొనిరి. ప్రతి వస్త్రము పైన "ఓం" అను మంత్రమును వారి పవిత్ర హస్తముతో వ్రాసి వాటిని నాకిచ్చిన పిమ్మట, నేను వాటిని ధరించి, జంధ్యములు తీసి పారవైచి వచ్చి శ్రీ స్వామీజీకి పాదాక్రాంతుడనై నమస్కరించితిని. శ్రీ స్వామీజీ ఆజ్ఞానుసార ముగా ఇచ్చిన ఫలహారమును నేను సేవించి, శలవుతీసికొని వెళ్లుచుండగా యీ దిగువ వ్రాసిన మాటలుగల కాగితమును స్వామీజీ నాకందిచ్చిరి. దానిలో యిట్లని గలదు. "Your Spiritual Name is Swami Nirvanananda from this moment. You should be seeking and testing only Nirvana. All should be Brahma for you within and without.

(Sd.) OMKAR
Santi Ashram,
Nirvana Mandir 19-3-1957

✦ **తేది 19–3–1957 :** ఇంగ్లండు నుండి వచ్చిన లలిత, డెన్మార్క్ నుండి వచ్చిన అన్న కూడ స్వామీజీ దగ్గర మంత్రదీక్ష తీసుకున్నారు.

✦ **తేది 19–7–1959 :** శ్రీ మోతే నారాయణరావు గారు గృహస్థులు స్వామీజీ యొద్ద శాంతిమంత్ర పఠనము, గీతాపారాయణములతో స్వామి నారాయణ తీర్థ అనెడి నామధేయము స్వామీజీ నుండి స్వీకరించిరి.

✦ శ్రీ కొక్కొండ కుమార నరసింహంగారు, వినుకొండ, గుంటూరు వాస్తవ్యులు గృహస్థులు. ప్రభుత్వోద్యోగం చేశారు. న్యాయవాదిగా కూడ వున్నారు. ప్రౌఢ వయస్సులోనే వీరు సంసారం రోసి ఏకాకిగా దివ్యతీర్థాలు చేస్తూ, భిక్షాటనం గావిస్తూ అనేక మహాత్ములను దర్శిస్తూ వున్నప్పుడు

ఓంకార స్వామిని గురించి తెలుసుకొని తోటపల్లిలోని శాంతి ఆశ్రమానికి వచ్చి ఓంకార స్వామి దగ్గర సన్యాసం స్వీకరించి శాంతానంద స్వామి అయ్యారు. ఇక్కడ కొంతకాలం తపస్సు చేసిబ్రహ్మానుభవం పొందారు. తరువాత మద్రాసు పొలిమేరలలో మాదరబాకం ఆశ్రమంలో చేరారు. ఆ తర్వాత మాదరబాకం శాంతానంద స్వామిగా ప్రసిద్ధికెక్కారు. వీరు 16–1–1950 దైవసాయుజ్యం పొందారు.

(సేకరణ : ఆంధ్రయోగులు, బి.రామరాజు)

✧ **సుమారు 1975 :** శ్రీ నేరెళ్ళ రఘునాధరావుగారు, శ్రీ శాంతి సత్సంగ మండలి విజయవాడ, స్వామీజీ దగ్గర బ్రహ్మోపదేశం పొందారు. నేటికి అత్యంత భక్తి శ్రద్ధలతో వారు సాధన చేసుకొంటున్నారు.

✧ **1977 మార్చి :** ఆశ్రమంలో చాలాకాలము నుండి నివసిస్తున్న శ్రీకోటయ్యగారికి స్వామీజీ సన్యాసదీక్ష ఇచ్చి స్వామి చిదానంద అన్న నామధేయము ప్రసాదించిరి.

✧ **తేది 10–5–1978 :** శ్రీ ఎ.గురుస్వామి కోటగిరి శ్రీమతి సరస్వతి గారికి మంత్రదీక్ష ఇచ్చారు. రామ మంత్రమును ఉపదేశించారు. ఒక పుస్తకంలో భగవంతుని శుద్ధమైన, విలువైన ఆశీర్వాదము మీకు లభించు గాక! అని స్వహస్తాలతో వ్రాసి ఇచ్చారు. మరియు బ్రహ్మానందం 'పరమ సుఖదం', 'దేహో దేవాలయో ప్రోక్తః' శ్లోకాలను మననం చేసుకోమని బోధించారు.

✧ **1984 :** 1984వ సం॥లో స్వామి రామానందతీర్థ (ఉప్పాడ స్వామి) వారికి సన్యాసదీక్ష ఇచ్చారు.

ఓం ఓం ఓం

## ఆశ్రమాన్ని సేవించిన సన్యాసులు, సాధువులు

శ్రీ శాంతిఆశ్రమ సేవలో తరించిన వారు కోకొల్లలు. అందులో మచ్చుకకు కొందరి వివరాలు అందిన వరకు ఇక్కడ పొందుపరుస్తున్నాం. 1940 సం॥ నుండి స్వామి ధర్మతీర్థ, స్వామి హరిదాస్, సోదరుడు సుబ్రహ్మణ్యం, స్వామి పరమ శివానంద, స్వామి సత్యానంద సరస్వతి, బ్రహ్మచారి కె.ఎస్.చైతన్య వీరు సుమారు 25 సం॥లకు పైగా మాతృఆశ్రమం మేనేజరుగా సమస్త రంగాలలో సర్వవిధాల సేవచేసి ఆ తర్వాత సన్యాస ఆశ్రమం స్వీకరించి స్వామి బ్రహ్మానందగా శ్రీ రామకృష్ణ ఆశ్రమం, కేశవదాసుపాలెంలో వుండేవారు. చివరిగా 1992 స్వామీజీ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. స్వామి నిర్వాణానంద, గొల్లప్రోలు స్వామీజీ చెంతనే సన్యాసాశ్రమం స్వీకరించి సుమారు 1952 నుండి 1978 వరకు అన్నివిధాలైన ఆశ్రమ సేవలుచేసి, ఇక్కడే దైవసాయుజ్యం పొందారు. బాల బ్రహ్మచారి సత్యానందం, నిర్వాణానందగారితో పాటే వున్నారు. బ్రహ్మచారి శ్రీ రమణ మార్కండేయ జాఫ్నా, శ్రీలంక నుండి వచ్చి శ్రీరామతీర్థ సంస్థలో శిక్షణపొంది ఆశ్రమ సేవచేశారు. సుమారు 1972లో కోటగిరిలో తమిళంలో అనుష్ఠాన వేదాంత శిబిరము (ఒకనెల) నిర్వహించారు. చివరికి 1976లో వారి ఊరిలోనే పరమపదించారు.

అదేసమయంలో వాల్తేరు శాఖ అభివృద్ధికొరకు స్వామి రామనాథ్ పరమహంస (1974) అవిరళ కృషి సల్పారు. కోటగిరి శాఖలో స్వామి అనామానంద (ఋషికేష్), శ్రీభగవాన్‌దాసు ఆ శాఖ అభివృద్ధికి తోడ్పడినారు. పూజ్యశ్రీ బ్రహ్మానంద, మాతా ప్రేమానందగిరి చాల సం॥పాటు స్వామీజీ సన్నిధిలో ఆశ్రమ సేవచేసిరి. 1984లో స్వామి చిన్మాత్రానందవారు ఆశ్రమభక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడుచుండిరి. స్వామి అగస్త్యగారు 1985లో వాల్తేరుశాఖ అభివృద్ధి కోసం కృషిచేశారు. 1986లో స్వామి త్రివిక్రమానంద సరస్వతి యతీంద్రులు ఆశ్రమంలో వుంటూ అనుష్ఠాన వేదాంత తరగతులుతీసుకొనేవారు. స్వామి సర్వేశ్వరానంద, స్వామి చిదానంద, స్వామి దేవానంద ఆశ్రమంకు వచ్చారు. స్వామి ప్రణవానంద

గుడివాడ,శాంతి ఆశ్రమంలో కొంతకాలం వుండి గుడివాడలో ఆశ్రమం స్థాపించారు.

1989 సాధు అరుణాచలంగారు ఆశ్రమంలోనే ఉండి సాధన చేసుకుంటూ ఆశ్రమాన్ని అనేక సంవత్సరాలు సేవించారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో కుటీరం ఏర్పరచుకొన్నారు. మాతాచిదానంద గిరివారు 1991 నుండి సుమారు 10 సంవత్సరాలు మాతృ ఆశ్రమంలో వుండి ఆధ్యాత్మిక సేవలందించారు. నేటికి ఆశ్రమ విశేషకార్యక్రమాలలో పాలుపంచుకుంటూ వున్నారు. 1982లో స్వామి అభయానంద, నిర్విషయా నందస్వామి వారి శిష్యులు బ్రహ్మచారిణిలు తులసమ్మ, పరిపూర్ణ, పూర్ణ మొదలగువారు కొన్ని సం॥ ఇచట ఆధ్యాత్మిక సేవచేసిరి. 1990లో స్వామి ప్రజ్ఞానంద, స్వామి శివానంద ఆశ్రమానికి వచ్చారు. స్వామి బోధానందపురి శ్రీ విశ్వనాధ ఆశ్రమస్థాపకులు. వారి ఆశ్రమ స్థాపనకు పూర్వం శాంతి ఆశ్రమంలో కొంతకాలము వున్నారు. వీరి శిష్యురాలు శ్రీ యోగినీ మాతాజీ వారు శాంతి ఆశ్రమం శ్రేయోభిలాషులు. 1997లో స్వామి రామానంద, స్వామి ప్రజ్ఞానంద ఆశ్రమాన్ని సేవించిరి.

స్వామిని యోగానందగిరి మాతాజీ ఆశ్రమంలో 15 సం॥ వున్నారు. ఇక్కడనే 2006లో దైవసాయుజ్యం పొందిరి. డా॥ లోకేష్ గారు, స్వామిశివానంద భక్తులు మాతృ ఆశ్రమంలో సేవచేశారు. తరువాత చిదానంద స్వామివారివద్ద సన్యాసం స్వీకరించి చిత్ శివానందగా వారి స్వగ్రామంలో ఆశ్రమం నిర్మించుకుని 2011లో దైవ సాయుజ్యం పొందారు. స్వామి సర్వేశ్వరానంద వారు అనేక సం॥ విశాఖ శాఖలో 2002వరకు తమ సేవలందించిరి. వారి శిష్యురాలు శ్రీ రమణానందగిరి మాతాజీ నేటికి విశాఖ శాఖలో సేవలందిస్తున్నారు. స్వామిశుద్ధానంద సరస్వతి (2010) ఆశ్రమంలో వున్నారు. స్వామీ ఆత్మారాం సాధనా శిబిరములలో ప్రవచనాలు సల్పేవారు. స్వామిని విచార స్వరూపానంద సరస్వతి సుమారు 30 సంవత్సరాలు ఆశ్రమంలో వుండి దైవసాయుజ్యం పొందారు.

బ్రహ్మచారి హరిహర సుబ్రహ్మణ్యంగారు చెన్నై వాసులు. ఋషికేష్ శివానంద ఆశ్రమంలో యోగ ఫారెస్టు అకాడమీలో ప్రవచనాలు చెప్పేవారు.

1998 నుండి మాతృఆశ్రమంలో సాధనా సప్తాహాలలో ఇతర ముఖ్యకార్య క్రమాలలో ప్రవచనాలు చేస్తూ ఆశ్రమాన్ని సేవిస్తున్నారు. బ్రహ్మచారి శాంతానందగారు చిన్మయారణ్యం త్రికూట్‌లో ధర్మవీర శిక్షణపొంది సుమారు 15 సంవత్సరాలు శివాలయంలో పూజ, యాగశాలలో నిత్య హెూమం అనే సేవలను అత్యంత భక్తి శ్రద్ధలతో మాతృఆశ్రమంలో నిర్వహించారు.

ఓం ఓం ఓం

## జ్ఞానేశ్వరి మాతాజీ

**తేది 13-10-1954** మాతాజీవారి జన్మదినము స్వామీజీ సమక్షంలో జరుపబడినది. ఏకాహము, అన్నదానము, వస్త్రదానము, లోకశాంతిప్రార్థన 108 సార్లు మరియు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, శ్రీ వి.ఎల్.ఎన్.మూర్తి గారు, శ్రీ ప్రభాకరుజీ (బాపూజీ ప్రియశిష్యులు) శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు, సాయిభక్త శ్రీరాజాజీ వంటి వారి దివ్యాశీస్సులతో నాటి కార్యక్రమం ముగిసినది. నాటి నుండి నేటి వరకు వారి జన్మదినోత్సవం భక్తులందరు భక్తి శ్రద్ధలతో అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.

**తేది 1956 :** చెన్నపట్టణంలో స్త్రీ వెల్ఫేరుబోర్డు డైరెక్టరుగారగు జమునాబాయి అమ్మగారి కోరికపైన మన సోదరి జ్ఞానేశ్వరి అమ్మగారిని, కమలాదేవి తొంబేట్ అమ్మగారు చెన్నపట్నం తీసికొని వెళ్ళిరి. అచ్చట జమునాబాయిగారి అతిథిగా 40 దినములుండి దక్షిణదేశములోని ఆశ్రమ ములయొక్కయు, మహాత్ములయొక్కయు, దర్శనలాభము పొందగలిగిరి. ఆమె యెచ్చటికి వెళ్ళితే అచ్చట శాంతిఆశ్రమ రాయిబారిగా యుండి, శాంతిని, ప్రేమను వెదజల్లుచుండెను. కమలాబాయమ్మ గారు సోదరి జ్ఞానేశ్వరిని మంగుళూరు తీసికొనివెళ్ళగా అచ్చట మనోరమాదేవిగారి యొక్కయు, సబ్‌జడ్జీ యు.ఎన్.రావుగారి ఆతిథ్యమునుపొంది ఉడిపి మఠంకు, శ్రీ ఆనందాశ్రమముకు వెళ్ళగలిగెను. ఆనందాశ్రమంలో శ్రీరామ దాసు స్వామీజీ మహరాజ్ గారియొక్కయు, శ్రీకృష్ణాబాయమ్మ గారియొక్కయు అనేక ఆశీర్వాదములను పొందెను. కృష్ణాబాయమ్మగారి జన్మదినోత్సవము నాడు జ్ఞానేశ్వరి సోదరి అచ్చటనే యుండగలిగే భాగ్యముకూడా పొందెను.

అంత పనితొందరలోను, జమునాబాయిగారు జ్ఞానేశ్వరి సోదరిని దయతో ఆదరించి రామకృష్ణ అవ్వై శరణాలయమునకు, అరవింద ఆశ్రమమునకు, వ్యాసాశ్రమమునకు, తిరపతికి అనేక ఆశ్రమములకు వేర్వేరు నిలయములకు వెళ్లి అచ్చటయున్న మహాత్ముల ఆశీర్వచనములను పొందెను. శ్రీరాజేశ్వరానంద స్వామి, ప్రణవానందస్వామి, మళయాళస్వామిగార్ల యొక్కయు, జగదంబగారు, శ్రీ బొబ్బిలి మహారాణిగారు, శ్రీదుర్గాబాయి దేశముఖ్‌గారి యొక్కయు, ఆచార్య మహదేవన్‌గారియొక్కయు, పిఠాపురం కుమారరాజుగారు, తులసీదాస్ నాయుడుగారు, శ్రీ దురిశేటి అప్పారావు గారు, పి.నారాయణరావుగారు ఎం.ఏ., కుమారి ఝాన్సీ లక్ష్మీబాయిగారు, శ్రీమతి హనుమాయమ్మగారు, అడయారులోని శ్రీ గోవిందరాజుగారు, ఆశ్రమ యితర స్నేహితులయొక్కయు ఆశీర్వాదములను పొందగలిగి యుండెను.

జ్ఞానేశ్వరిగారి జన్మదినోత్సవము (13–10–56) అడయారులో మర్రి చెట్టుక్రింద లలితాదేవిసోదరి (Miss Lulu Winding) గారి సమక్షమున ప్రార్థన, ధ్యానములతోను జరిగెను. పిఠాపురం కుమారరాజుగారు, వారికుమార్తె చిన్నమాంబగారు, ఇతర పిల్లలు వేడుకతో ఆ జన్మదినోత్సవమును జరిపిరి. జ్ఞానేశ్వరమ్మగారు కూడను ఆమె కృతజ్ఞతాపూర్వక వందనములను వారందరికి అర్పించెను.

ఓం ఓం ఓం

## స్వామీజీ శాంతిప్రచార యాత్రలు

✦ **తేది 24–3–1956 :** శ్రీకాకుళం జిల్లా వీరఘట్టమందు శ్రీ మళయాళ స్వామి ఆధ్వర్యంలో అఖిలభారత సాధు సమ్మేళనములో మహోపన్యాసము కావించారు.

✦ **తేది 28–3–1956 :** పూజ్యశ్రీ స్వామి బ్రహ్మానందులవారు, ఆశ్రమ పురాతన భక్తులు, వారు మాతృఆశ్రమంలో స్వామీజీ నుండి మౌనవ్రతం దీక్ష తీసుకొని, 3 సం॥ల తర్వాత స్వామీజీని తమ బ్రహ్మానంద ఆశ్రమానికి, పెరవలి, గుంటూరుకు రప్పించి దీక్ష విరమించిరి. ఆ సందర్భంగా జరిగిన బహిరంగసభలో స్వామీజీ ఉపన్యసించారు. మరియు అచటి శ్రీ అంకయ్య

నాయుడు, శ్రీ వెంకట్రావుగారు, శ్రీ ముదిగొండ జ్వాలాపతి లింగశాస్త్రి అయ్యవారు, ఈమని, తెనాలి మొ॥వారు ఆశ్రమ శ్రేయోభిలాషులు, సేవకులు.

✦ గుంటూరుజిల్లా, పురుషోత్తపట్నం వాస్తవ్యులు శ్రీ టి.రామకోటేశ్వర రావుగారు శాంతి శాఖను నెలకొల్పారు. ఆ పరిసర ప్రాంతాలలో రెండువారములు స్వామీజీ పర్యటించారు.

✦ **1957 సెప్టెంబరు :** గౌతమీ గ్రంథాలయమున రాజమహేంద్ర వరంలో ప్రసంగించారు.

✦ **13-7-1959 :** సహజంగా స్వామీజీ వేన్నిండా గురుకుల బాల బాలికలు, భక్తులను తీసికొని యాత్ర చేసేవారు. శ్రీ రాగం ఆంజనేయులు గారు, సెక్రటరీ శ్రీ సీతారామనామ క్షేత్రము, గుంటూరులో పెద్ద బహిరంగ సభలో వేలకొలది భక్తులు సమావేశమైరి. అధ్యక్షులు శ్రీ సోమ సుందరం గారు కూడా మంచి భక్తులు. ఆశ్రమంలో వుండి సేవచేస్తున్న బ్రహ్మచారి శ్రీచైతన్యగారి తల్లితండ్రులు, బంధుపరివారం అంతా స్వామీజీని సేవించిరి. మట్టపల్లి అనసూయమ్మగారి భక్తి ప్రపత్తులు ప్రశంసనీయము.

✦ **తేది 15-7-1959 :** చీరాలలో శ్రీ శ్రద్ధానందస్వామి వారి ఆశ్రమ దర్శనం తర్వాత వేటపాలెంలో ప్రసిద్ధ సరస్వతీ నికేతన లైబ్రరీలో సెక్రటరీ శ్రీనివాసరావుగారు, స్వామీజీ సాహిత్యాన్ని చూపారు. స్వామీజీ ప్రారంభ దశలో వ్రాసిన సాహిత్యం (నేడు ఆశ్రమంలో కూడ లభ్యంలేదు) అచట గాంచి ఆశ్చర్యానికి లోనయ్యారు. మోపర్రు, శ్రీచక్రపాణిగారు, శ్రీ కంచర్ల రామకృష్ణయ్యగారు మొదలగు ఆశ్రమ భక్తులను కలిశారు.

✦ **తేది 17-7-1959 :** శ్రీ మోతే నారాయణరావుగారు, ఏలూరు ఆశ్రమానికి 30 సం॥ల పురాతన భక్తులు. కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గొప్ప సభను ఏర్పాటుచేశారు. శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు, శ్రీ వెంకట్రావు గారు ఆశ్రమ భక్తులలో ముఖ్యులు.

✦ **తేది 20-7-1959 :** శ్రీ ముత్తంగి అయ్యన్నగారు రాజమండ్రి, స్వామి భక్తులు. రాజమహేంద్రవరంలో శ్రీ మలయాళ స్వాములవారి

చాతుర్మాస దీక్ష సభలో స్వామీజీ ప్రసంగించారు. తర్వాత ఆర్ట్సుకాలేజీ, మునిసిపల్ భవనములో శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావుగారు, శ్రీమతి వివేకానంద దేవిగారు, శ్రీరామకృష్ణ సేవాసమితి రాజమండ్రి, వారి నిర్వహణలో సభలు జయప్రదంగా జరిగాయి. శ్రీ భీమరాజు గారు కూడ ఆశ్రమభక్తులు. తేది 11–2–1960లో కోటిలింగేశ్వరాలయంలో సభ జరిగినది.

✦ **తేది 8–12–1959 :** స్వామీజీ ఉత్తరదేశయాత్రలో ఝాన్సీ వెళ్ళారు. ఆ ప్రేరణతో ఝాన్సీలక్ష్మీబాయి అని ఒక అద్భుతమైన వ్యాసం వ్రాశారు.

✦ **తేది 10–3–1960 :** బొబ్బిలి రాజుగారి ఆహ్వానం మీద జర్మనీ దేశపు బౌద్ధబిక్షు వజ్రబోధిగారు, పార్సీ సోదరీమణులు, సంగీతోపాధ్యాయిని, గురుకుల బాల బాలికలతో బొబ్బిలికి శాంతియాత్ర చేశారు. పంచదార ఫ్యాక్టరీలో శ్రీ కుమార్‌రాజా గోపాలకృష్ణ రంగారావు బహదూర్ వారు సభఏర్పాటుచేసిరి. శ్రీయమ్.ఆర్.అప్పారావు శ్రీ రాజమునుస్వామి నాయుడు గారు, ప్రధానోపాధ్యాయులు మిక్కిలి సేవచేసిరి.

✦ **1960 అక్టోబరు మైసూరుశాంతియాత్ర :** శ్రీ సాయిబాబా భక్తులైన శ్రీ నరసింహ స్వామిగారు, శ్రీసాయి శాంతి ఆశ్రమంలో అక్షరములు వ్రాసిన బంగారు ఉంగరమొకటి మైసూరు మహారాజా వారికి బహుమతిగా అర్పించిరి. బెంగుళూరులో శ్రీ పరమహంస హరిహరానందస్వామి, శ్రీ శ్రీనివాసానందస్వామి, (శివానందాశ్రమం), శ్రీరామస్వామి, శ్రీ వెంకటేశా నందస్వామి, (శివానందాశ్రమం) మహావల్లావాసి మిస్‌డోర్క్లీ డీన్, ఆశ్రమ బాలుడు హనుమంతప్ప తండ్రిగారు, డా॥ ఇందిరమ్మ మొ॥వారు ఆశ్రమానికి గొప్పభక్తులయ్యిరి. అక్కడ పెద్ద బహిరంగసభ 10గం॥ల పాటు నిరంతరాయంగా జరగడం వలన అలా ఒకే ఆసనముమీద స్థిరంగా కూర్చొని వుండుట ఆసనసిద్ధియే అని స్వామీజీ భావించిరి.

✦ **తేది 18–6–1962 :** కోటగిరి నుండి బయలుదేరి కోయంబత్తూర్ భక్తులు శ్రీకృష్ణయ్యశెట్టిగారి ఆతిథ్యము తర్వాత, శ్రీ సిద్దేశ్వర పీఠాధిపతులు జగద్గురు శ్రీ త్రివిక్రమరామానంద భారతీ స్వామి సాన్నిధ్యములో వారి

శిష్యులైన శ్రీ గుంటక నరసయ్య పంతులుగారితోను కలసి నాలుగు దినము లుండిరి. అచటి నుండి కేరళ గవర్నరు శ్రీ వి.వి.గిరిగారి రాజభవనము నందు వారి కుటుంబంతో ఒకరోజుగడిపి, అక్కడి నుండి కన్యాకుమారి క్షేత్రమందు ఒకరోజు ఏకాంతంగా, ధ్యానమునందు గడిపిరి. వీరితోపాటు శ్రీ రాజాజీ, శ్రీ సుబ్బారాయుడుగారు, జ్ఞానేశ్వరి,శాంతి, గురుకుల బాల బాలికలు కూడ కలరు. అచటినుండి చెన్నైలో డా॥ టి.ఎమ్.పి. మహదేవన్ గారి శంకరవిహార్‌లో రెండు దినములువుండి, నెల్లూరు శ్రీ సుబ్బరామిశెట్టి దంపతుల ఆదరాభిమానాలతో, చీరాల శ్రీ సుబ్బరామగుప్తగారి ఆతిథ్యము స్వీకరించి అచట జరిగినపెద్ద బహిరంగసభలో వేలాది జనులు ఆశీను లయ్యిరి. వారికి తమ దివ్యసందేశము ఇచ్చిరి. అచట నుండి కారంచేడు భక్తులు శ్రీ అన్నపూర్ణమ్మగారు, ఆదెమ్మగారు,చెంచెలమ్మగారు, సీతమ్మగారు, కృష్ణవేణమ్మగారులను కలసి, బాపట్ల శ్రీ భావన్నారాయణస్వామి దేవా లయంలో జరిగిన సమావేశంలో సుమారు రెండువేలకు పైగా భక్తులు హాజరయ్యారు. స్వామీజీ సందేశములతోపాటు శ్రీ స్వామీజీ శ్రీశాంతి ఆశ్రమము గురించి శ్రీ అనుభవానంద స్వాములు వారు అధ్యక్ష ఉపన్యాసం కావించిరి. అచటి నుండి తెనాలి భక్తులు శ్రీ వెంకటనారాయణగారు, గుంటూరు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, శ్రీ గాది అంకయ్యనాయుడుగారు మొ॥వారు సభలను ఏర్పాటుచేసి ఎంతయో తోడ్పడిరి.

✦ **1962 నవంబరు :** డాక్టరు శ్రీ ఎ.వి.శంకరరావుగారి ఆహ్వానముపై అనపర్తి, మామిడాడలో గొప్పసభ ఏర్పాటుచేసిరి. స్వామీజీతోపాటు అనేక మంది భక్తులు ప్రసంగించిరి.

✦ **తేది 15-11-1964 :** విజయవిల్లా మఱ్ఱిచెన్నారెడ్డి గారి హైదరా బాద్ గృహంలో శాంతిసభలో స్వయంగా ఆయనే స్వామీజీ ఉపన్యాసాన్ని తెలుగులో అనువాదంచేశారు. మరలా డిసెంబరు 1965లో కూడ శాంతి సభలు జరిగాయి.

✦ **1968 మార్చి :** హైదరాబాదు–సికింద్రాబాదు నగరముల యందు శాంత్యాశ్రమశాఖ కోసం స్వామి రామానందతీర్థులు, శ్రీ పి. వెంకటేశ్వర్లు గారు (యజమానులు స్టాండర్డ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్), శ్రీ తోటరామ స్వామిగారు, శ్రీ గుంటక నరసయ్య పంతులుగారు (శాంతి ఆశ్రమ విద్యా లయానికి విశేషంగా కృషిచేశారు), శ్రీ రాఘవేంద్రరావుగారు (ఐ.పి.ఎస్),

డాక్టరు రాజేశ్వరిగారు, (మాతృఆశ్రమంలో రాజేశ్వరీ కుటీర్ నిర్మించారు) కృషి చేశారు. శాంతిఆశ్రమంలో సబ్బులు, అగరవత్తులు కుటీరపరిశ్రమకు హైదరాబాద్ భక్తులు కృషిచేశారు.

✢ **తేది 29-3-1971 :** ఈ శాంతి ప్రచార యాత్రలో స్వామీజీతో పాటు కుమారి జ్ఞానేశ్వరి, శాంతి, శ్రీ శేషమ్మగారు, సోదరి సుసేనా, శ్రీరామా రావు, గురుకుల బాలబాలికలు మరియు వ్యాను నడుపు బాధ్యత చి॥చంటి తీసుకున్నారు. గోష్పాదక్షేత్రం, కొవ్వూరు శ్రీ స్వామి బాలబ్రహ్మానందవారు స్వాగతించారు. అక్కడి నుండి నిడదవోలు శ్రీ వెంకన్నగారి ఇంట శాంతి కేంద్ర స్థాపన, ఉండ్రాజవరం శ్రీ శివానంద సుబ్బారావు, చౌదరిగారి గృహము, చివటం, పెనుగొండ జవ్వాది లక్ష్మయ్యగారి పుత్రుడు, విజయవాడ, గుంటూరు, చీరాల, వేట్లపాలెం, కారంచేడు, జిల్లెలమూడి, ఒంగోలు చిరుకూరుపాడు, బొమ్మినంపాడు, మార్కాపురమువాసి శ్రీ అన్నంరాజు సోమ సుందరం, అడ్వకేటు, దైవిక కేంద్రం వారు (వీరు తరువాతి కాలంలో స్వామీజీ సందేశాలను ఆంధ్రరాష్ట్రం నలుదిశలా వ్యాపింపజేశారు) అక్కడి నుండి శ్రీశైలం, ఆదోని, కర్నూలు, గుంతకల్, అనంతపురం, బెంగుళూరు, మైసూరు భక్తులు రమాబాయిగారు, శ్రీ నంజుండయ్యగారు, దివ్యజీవన సంఘం శ్రీ వెంకటేశ్వరానంద స్వామీజీ అక్కడి నుండి నీలగిరి. యాత్రంతా అనేక సభలతో, దేవాలయాలు, మహాత్ముల దర్శనములతో సంపూర్ణం అయినది.

✢ **తేది 8-7-1971 :** స్వామీజీ తమ భక్త పరివారంతో కొచ్చిన్, తిరువేంద్రం భేదానంద ఆశ్రమం తర్వాత, వివేకానంద శిలాస్మారకం, కన్యాకుమారి కమిటీకి చెందిన స్వామి రఘునాథానందగారు దర్శనానికి తీసు కెళ్ళారు. అక్కడినుండి కుర్తాళం, మధురై, పాండిచ్చేరి, రామ్‌నాడ్, చిదంబరం, పాండిచ్చేరిలో ఆనందాశ్రమం స్వామి గీతానందవారి ఆతిధ్యం, తిరువన్నామలై, రమణాశ్రమంలో శ్రీ గణేషన్‌గారు, మద్రాసు టి.ఎమ్.పి. మహాదేవన్‌గారిని కలసి నెల్లూరు మీదుగా మాతృఆశ్రమం రావడంతో ఈ యాత్ర ముగిసింది.

స్వామీజీ భారతదేశమంతా అనేకసార్లు అనేకయాత్రలు చేశారు. వాటిలో కొన్నింటిని మాత్రమే ఇందులో పొందుపరిచాము.

ఓం ఓం ఓం

## శ్రీ స్వామి రామతీర్థ శాంతి సంస్థ (శిక్షణాకేంద్రం)

✦ **21-1-1967 :** స్వామి ఓంకార్ సన్నిధిలో మాతృఆశ్రమంలో స్వామి రామానందతీర్థవారి మార్గదర్శనంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిచే (సామ్యవాద పక్షనాయకులు, శ్రీ వినోబాభావేగారి అనుంగ శిష్యులు) ప్రారంభించబడినది. 3 మాసములు, 6 మాసములు, 12మాసములు శిక్షణా కార్యక్రమములు జరుపబడుచుండెను. ప్రొఫెసర్ శ్రీ కొత్త సచ్చిదా నందమూర్తిగారి పర్యవేక్షణలో రీసర్చ్‌స్కాలర్స్, లెక్చెరర్స్ వివిధ విషయము లపై ప్రసంగించిరి. మధ్యలో తరగతులు వాల్తేరుకు మార్చబడేవి. అచట శ్రీ దివాకర్ల రామమూర్తిగారు ఆ తరగతులు పర్యవేక్షించేవారు. అనుష్టాన వేదాంతము, యోగ ముఖ్యాంశాలుగా ఉండేవి. శిక్షార్ధులు దేశం నలుమూలల నుండే కాకుండా, సిలోన్ నుండి కూడ వచ్చేవారు.

**ఉపన్యసించినవారు :**

ప్రొఫెసర్ దివాకర్ల రామమూర్తిగారు–విషయము – విద్యావిధానములు

శ్రీ డా॥టి.ఎమ్.పి.మహాదేవన్–హిందూ సంస్కృతి యందు ఉపనిషత్తులపాత్ర

శ్రీ డా॥ జి.యస్.మేల్‌కోటి; ఎమ్.పి–ఆధ్యాత్మిక, వైజ్ఞానిక సమన్వయము

శ్రీ టి. ప్రకాశరాయుడు గారు – ఈశావాశ్యోపనిషత్

శ్రీ స్వామి ఆనందజీ మహరాజ్,ఢిల్లీ–భారతీయ సంస్కృతి

శ్రీ పరమాత్మ ప్రకాష్ ఎమ్.ఎ. – జర్మన్, రష్యాలందలి హిందీబోధనము

శ్రీ వి. కేశవరావు బి.ఎ., బి.ఎల్ – గాంధీ & వినోబాజీ

శ్రీ సుబ్రహ్మణ్యం ఎమ్.ఎ,ఎల్.టి.–రామకృష్ణపరమహంస, శారదాదేవి, వివేకానంద

శ్రీ ఎమ్.జగ్గన్నశాస్త్రి బి.ఎ. – స్వామిరామతీర్థ, గాంధీమహాత్మ

శ్రీ విమలానందస్వామి, వ్యాసాశ్రమ పీఠాధిపతి – ధ్యానము

శ్రీ టి. క్రిష్ణబ్రహ్మశాస్త్రి, బి.ఎ,బి.ఎల్. – థీయాసఫీ

శ్రీ సోమదత్త దీక్షిత్ ఎమ్.ఎ, బి.యస్.సి, ఎల్.టి.
– లకాడ్వీ (లక్షద్వీప్) ద్వీపములందలి హిందూ సంస్కృతి

శ్రీ సోమసుందరము బి.ఎ.బి.యల్. – ఆధ్యాత్మిక తత్త్వము

శ్రీ గెడ్డం సన్యాసిరావు – భూదానము & గ్రామదానము

శ్రీ సనకా రామారావుగారు – భగవద్గీత

శ్రీ స్వామి రామానందతీర్థజీ – స్వామి రామతీర్థ

తరువాత కాలంలో (1974 నుండి) తెలుగు భాషలోకూడ శిక్షణా తరగతులు జరిగాయి. కాలపరిమితి ఒకటి లేదా రెండు నెలలు. అనివార్యమగు కారణాల వలన కొన్నాళ్ళపాటు ఈ శిక్షణా తరగతులు నిలిపివేయబడ్డాయి. శ్రీ సనకా రామారావుగారి ప్రోత్సాహంతో మాతాజీ వారు ఈ శిక్షణా తరగతులను పునఃప్రారంభించారు. అది సెప్టెంబరు 1983 ఒకనెల శిబిరము. శ్రీ రాపర్తిరామారావుగారు (రిటైర్డు, ప్రిన్సిపాల్), స్వామీజీ ఓం తత్సానంద (దివ్యజీవన సంఘం ఋషీకేశము), శ్రీ జూటూరి వేమయ్యగారు (చిన్మయామిషన్, ప్రొద్దుటూరు), శ్రీచైతన్యస్వామి మొదలగు వారు ఈ శిక్షణాతరగతులను నిర్వహించిరి. ఈ శిబిరము వాల్తేరు, మాతృ ఆశ్రమము నందు మార్చి మార్చి నడుపబడినవి. సుమారు 1992వ సంవత్సరం వరకు ఇవి కొనసాగినాయి. ఆ తర్వాత వివిధ సంస్థలు, ఆశ్రమాల వాళ్ళు తమ తమ శిక్షణా శిబిరములను, మాతృ ఆశ్రమం తమ సాధనా సప్తాహములను నేటివరకు శ్రీరామతీర్థ శాంతి సంస్థ శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తూ వున్నారు.

ఓం ఓం ఓం

# అధ్యాయము - 4

## శ్రీ శాంతి ఆశ్రమ శాఖ - విశాఖపట్నం

లాసన్స్‌బే కాలనీలో పెదవాల్తేరు దరిన ఉన్న ఈ శాఖ, ఆ చుట్టుప్రక్కల వున్న మత్స్యకార సమూహంలో సామాజిక, ఆధ్యాత్మిక చైతన్యం నింపి వారి జీవన స్థితిగతులను మెరుగు పర్చాలనే సంకల్పంతో 1934వ సం॥లో 5 ఎకరాల విస్తీర్ణంలో సుందర సాగర తీరంలో ప్రారంభించబడినది.

ఆశ్రమ ప్రారంభదశలో స్వామీజీ, సోదరి సుశీల కలసి తాత్కాలికంగా నిర్మించిన పాకలలో పిల్లలకు పాఠశాల, రాత్రి వయోజన విద్యాపాఠశాల, గ్రంథాలయము, దినసరి ప్రార్థనలు, శాంతిసభలు, చుట్టుప్రక్కల జాతర సమయములో మూగ జంతువులను బలి ఇవ్వకుండా, జాలరులను సంస్కరించుట మొదలగు సేవలు చేశారు. స్వామీజీ తన ప్రధాన కార్యాలయముగా కొన్నాళ్ళు వాల్తేరులో ఉన్నారు.

విశాఖపట్నంలో ప్రభుత్వ ఆహ్వానంపైన జైలులోని ఖైదీలకు శాంతి ప్రార్థన, సందేశాలు అందించేవారు. ఖైదీలు ఎంత ప్రభావితులు అయ్యారంటే చివరికి కొందరు తమ నంబరుతోపాటు శాంతిప్రార్థన మెడలో తగిలించు కోవడం, మరి కొందరు గదిలో గోడకు అంటించుకోవడం చేసేవారు. వాల్తేరు ఆశ్రమంలో సోదరి సుశీల వైద్యసహాయము చేయుట చూచి డా॥ ఎమ్.జి. కిన్నీ, డా॥ దినకర్‌గారు, డా॥కె. ప్రసాద్‌రావు, డా॥ రామమూర్తి గారు వంటి గొప్పవైద్యులు ముందుకువచ్చి ఆశ్రమంలో వైద్యకేంద్రం ప్రారంభించారు. మిగిలిన మిత్రులు, భక్తులు ఇతర సేవాకార్యక్రమాలు చేపట్టారు. ఋషికొండ దేవాలయం పునరుద్ధరణ చేశారు. దసరాకు జాలరుల గ్రామాలకు వెళ్ళి వారికి నచ్చ చెప్పి జంతు బలిని నిలిపి వారిచేత యజ్ఞం చేయించారు.

1951 నాటికి తీవ్రమైన ఆర్థిక మాంద్యము, ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం యొక్క ప్రభావము వలన పైన పేర్కొన్న కార్యక్రమాలన్నీ తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. ప్రారంభం నుండి ఈ ఆశ్రమ కార్యక్రమాలన్నీ స్వామీజీ యొక్క నిరంతరకృషి, మరియు వారియొక్క సహచరులు,

భక్తులు ముఖ్యంగా విదేశీభక్తుల యొక్క కృషి, ఆర్థిక సహకారము వలననే జరిగాయి. నిర్వాణ ఆశ్రమము అని 8 ఎకరాల తోట కూడ వాల్తేరు ఆశ్రమానికి అనుబంధంగా ఉండినది.

తేది 24–4–1955 శాంతి వైద్యాలయం రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో రోటరీ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్.డి.మాల్యాగారు, ఆశ్రమ ఉపాధ్యక్షులు శ్రీ వేదుల లక్ష్మీనరసింహమూర్తిగారి సమక్షంలో ప్రారంభించబడినది. ఎ.వి. యన్.కాలేజీ యువజన సేవాసమితి ఒకనెలరోజులు సుమారు నలుబది మంది ఆశ్రమంలో మకాంవేసి విద్యాలయ భవనాన్ని నిర్మించి ఇచ్చిరి. వికలాంగులకు వసతి గృహము ఒకటి వాల్తేరు ఆశ్రమంలో నిర్మింపబడినది.

ఈ శాఖ మేనేజరు శ్రీ బి.వి.రమణనాయుడు గారు (రిటైర్డ్ సెంట్రల్ ఎక్సైజ్ డిప్యూటి సూపరిన్‌డెంట్) శ్రీమతి లక్ష్మీదేవిగారు అన్ని కష్టనష్టములకు ఎదురొడ్డి ఆశ్రమాభివృద్ధికి తోడ్పడినారు.

1966లో ప్రారంభమైన ప్రాథమిక పాఠశాల, తేది 15–8–1972 బాల్వాడీ (శ్రీ బి.వి.రమణనాయుడు స్మారక భవనం)లో ప్రారంభించిరి. తర్వాత ప్రాథమికోన్నత పాఠశాలగా, నేడు ఉన్నత పాఠశాలగా పరిణితిచెంది ఆశ్రమ పరిసరాలలోని పెదవాల్తేరు, ఎం.వి.పి.కాలనీ, వాసవాని పాలెం, పెదజాలరిపేట వంటి ప్రాంతాల నుండి 500ల మంది బాలబాలికలు చదువుకొనుచున్నారు. శ్రీ ఎం.వి.వరహాలరాజుగారి కృషి వలన 1974వ సం॥లో ఓంకార్ & లయన్స్ ఎడ్యుకేషనల్ సొసైటి ఫర్ డెఫ్ ప్రారంభించ బడినది. ప్రస్తుతం 120 మంది మూగ, చెవిటి బాలబాలికలకు చదువుతో పాటు వృత్తివిద్యలలో జీవనోపాధి కల్పించడానికి శిక్షణ ఇవ్వబడుచున్నది.

1985వ సంవత్సరం నుండి శ్రీ చర్ల గణపతిశాస్త్రిగారు ఆశ్రమ మేనేజరుగా సేవచేశారు. 1986 నుండి శ్రీ పెద కోదండ రామానుజా చార్యులు, 2002 నుండి శ్రీ వెంకటతాతాచార్యులు వారు (మారుతి భక్త బృందం) ఆశ్రమ కార్యక్రమాలలో వారి వంతు సేవగా స్వామీజీ మీద నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, ఏకాహాలు, సంకీర్తన, శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవము, శ్రీరామచరితమానస్ పారాయణము

మొదలగునవి వాల్తేరు నందే కాకుండా మాతృఆశ్రమం, కోటగిరి శాఖలలో కూడ నిర్వహించారు. నాటి నుండి నేటివరకు నిర్విఘ్నంగా కొనసాగుతున్న వారి సేవ స్వామీజీపట్ల, ఆశ్రమంపట్ల వారికున్న శ్రద్ధాభక్తులకు నిదర్శనము.

1993 ఫిబ్రవరిలో అధ్యక్షులు శ్రీవిద్వాన్ దివాకర్ల రామమూర్తిగారు, ఉపాధ్యక్షులు శ్రీ ఎ.వి.వరహాలరాజుగారు (ప్రభుత్వ రక్షకభట శాఖోన్నతాధికారిగా పదవీ విరమణ), కార్యదర్శులు శ్రీ కళాప్రపూర్ణ చర్ల గణపతిశాస్త్రి గారు, సభ్యులు కొండలరావుగారు, సి.హెచ్.వి. రాజుగారు, కె.వి.రమణ గారు, ఎం.ఎ. కన్నారావుగారు, శ్రీమతి లక్ష్మమ్మగారు, శ్రీ కె. గంగిరెడ్డి గారు తదితరులు ఆశ్రమాభివృద్ధికి ఎనలేని సేవచేశారు. తేది 16–9–1994 నుండి 30–6–1994 వరకు శ్రీ యోగినీ మాతాజీ, విశ్వనాథ ఆశ్రమం, చింతలపూడి మరియు శ్రీకృష్ణానంద స్వామి ప్రవచనాలు నిర్వహించ బడినాయి.

✦ **తేది 26–1–2000 :** శ్రీ కె. అప్పలస్వామి మాజీ యం.పి. మరియు కందుల సుదర్శనరావుగారు, గణతంత్ర దినోత్సవము సందర్భంగా విద్యార్థులకు చక్కటి విషయాలు బోధించిరి.

✦ **2000 జూన్ :** బదిరుల పాఠశాల యందు ఎస్.సి.ఎఫ్. ద్వారా ఏర్పరచిన వృత్తి విద్యాకేంద్ర భవనము సాంఘిక సంక్షేమశాఖ కమీషనర్ శ్రీ వర్దన్‌గారు ప్రారంభించిరి. ప్రొ. కె.వి.రమణగారు, పాఠశాల ఛైర్మన్ శ్రీ యం. వరహాల రాజుగారు, శ్రీ కాసిం మెహదీగారు పాల్గొనిరి.

✦ **తేది 22–7–2000 :** శ్రీ మణికుమారి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి పాఠశాలను శ్రద్ధతో నడుపుట చూచి మిక్కిలి సంతోషించిరి.

✦ **తేది 2–11–2000 :** పూజ్యశ్రీ స్వామిరామ్ ప్యారాజీ మహరాజ్, యోగసాధన్ ఆశ్రమం, అమృత్‌సర్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో ఉచిత యోగా శిబిరములో 300 మంది సాధకులు ప్రయోజనమును పొందిరి. కీ.శే. సరస్వతి దేవిగారు (బొబ్బిలిరాణి) వీరి శిష్యులు ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు నిర్వహించిరి.

✦ **తేది 26-3-2001 :** "అన్నపూర్ణాలయం" ప్రారంభించబడినది. శ్రీ డి.ఎస్.శాస్త్రిగారు ప్రశాంతి నిలయం, పుట్టపర్తి వారి ఆర్థిక సహాయంతో నిర్మించబడినది.

✦ **తేది 1-5-2002 - 30-5-2002 :** శ్రీమతి సుధారాణి భాగవ తారిణి గారిచే సంపూర్ణ రామాయణం కడురమ్యంగా హరికథాగానంతో నిర్వహించారు.

✦ **తేది 18-8-2002 :** శ్రీ యు.ఎ.ఎస్. రాజు భవనం (విద్యార్థులకు వసతిగృహం) పూజ్యశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వాములవారి దివ్య హస్తములచే ప్రారంభించబడినది. ముఖ్యఅతిథిగా శ్రీమతి రాజాన రమణిగారు, నగర మేయరు విచ్చేసిరి.

✦ **తేది 25-8-2002 :** శ్రీమతి వనజ మెమోరియల్ ఉచిత వైద్యశాల పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్యహస్తాలచే ప్రారంభించబడినది.

✦ **తేది 22-2-2003 :** శ్రీమద్రామాయణ సప్త సప్తాహం (49 రోజులు) నిర్వహించబడినది.

✦ **తేది 12-2-2005 :** శ్రీ శ్రీధర చైతన్యస్వామి, గురుకులాశ్రమము, చైతన్య మఠము వారి దివ్య హస్తములచే శ్రీరామ నామ స్థూపము (లిఖిత జపము నిక్షిప్తము కొరకు) ప్రారంభించబడెను.

✦ **తేది 5-8-2016 :** శాంతి గురుకుల ప్రాథమికోన్నత పాఠశాల స్వర్ణోత్సవాలు మాతాజీవారి సమక్షంలో వినమ్రానంద వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులుగారు నిర్వహించారు. పిల్లల వివిధ ప్రాజెక్టులు, చార్టులు, వివిధ వైజ్ఞానిక నమూనాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శించిరి.

✦ **తేది 5-8-2016 - 7-8-2016 :** శాంత్యాశ్రమ శతాబ్ది ఉత్సవాలు పూజ్యశ్రీ మాతాజీ వారి సమక్షంలో, స్వామిని వినమ్రానంద వారిచే నిర్వహించబడినవి. యోగ ధ్యాన తరగతులు, సంకీర్తన, సంగీతం, పారాయణము, మహాత్ముల ప్రవచనాలు నిర్వహించబడినవి. ఆశ్రమ ఆవరణలో వివిధ రకముల జాతులకు చెందిన 100 మొక్కలు నాటడమైంది.

✧ **తేది 14-10-2019 :** శ్రీ శాంతి గురుకుల మాధ్యమిక పాఠశాల ఉన్నత పాఠశాలగా ఉన్నతిగాంచినది. స్వామిని వినమ్రానంద సరస్వతి వారు దీప ప్రజ్వలనచేయగా, నాటి ముఖ్య అతిథి శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు, (ఛైర్మన్, వి.ఎమ్.ఆర్.డి.ఎ. విశాఖపట్నం) తరగతుల ప్రారంభోత్సవం చేశారు. జిల్లా విద్యాధికారి, ఆశ్రమ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్.ఎన్. ఆదిత్యగారు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

✧ **తేది 14-12-2019 :** ఓంకార్ & లయన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ద డెఫ్ 45వ వార్షికోత్సవంతోపాటు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కూడ జరిగినది. సుమారు 750 మంది పూర్వ విద్యార్థులు కలసి ఈ కార్యక్రమాన్ని మిక్కిలి వైభవంగా జరిపారు. స్వామిని వినమ్రానందవారిని, శ్రీ ఎ. ఎన్. ఎన్. ప్రసాద్‌గారిని, శ్రీ ఎమ్. ఎన్. ఆదిత్య గారిని మరియు ఉపాధ్యాయులందరిని సత్కరించారు. వారి జీవితాలను తీర్చిదిద్దిన వారి పాఠశాలకు కృతజ్ఞత తెలుపుకొంటూ వారు ఈ కార్యక్రమాన్ని ముగించారు.

శ్రీ శాంతి పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నత పాఠశాల విద్య తర్వాత, ఇంటర్మీడియట్ మరియు పాలిటెక్నిక్ వంటి వృత్తి విద్యాకోర్సులలో చేర్పించుట, ఆపైన కూడ ఉన్నత విద్యలకు, ప్రోత్సహించుట ఆర్థిక, నివాస, భోజన సౌకర్యములు కలిగించబడుచున్నవి. వీరితోపాటు, బదిరులను కలిపి ప్రతిరోజు 120 మంది విద్యార్థులకు భోజనం అందించబడుతోంది. ఆధ్యాత్మిక సాధనలో భాగంగా సత్సంగములు, ఆధ్యాత్మిక సందేశాలు నిర్వహించబడుతున్నాయి. వైద్య సేవలో భాగంగా ఆంగ్ల, హోమియో వైద్య శిబిరముల, హోమియో క్లీనిక్ నడుపబడుతోంది.

ఓం ఓం ఓం

## విశ్వశాంతి క్షేత్రం-కైలాసగిరి

స్వామీజీ తేది 30-8-1950 న 'బోన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్స' తర్వాత 1951వ సంవత్సరంలో మౌనం ప్రారంభించారు కైలాసగిరిలో. దేశవిదేశాల నుండి అనేక మంది సాధువులు, సన్యాసులు, భక్తులు,ప్రముఖులు స్వామీజీని దర్శించడానికి కైలాసగిరికి వెళ్ళారు. 6ఏండ్ల వారి మౌన యజ్ఞంయొక్క శక్తితో మాతృఆశ్రమం, వాల్తేరు ఆశ్రమంలో సేవలు యధావిధిగా జరిగాయి. సోదరి

జ్ఞానేశ్వరి మాతృఆశ్రమం, వాల్తేరు ఆశ్రమంతో పాటు కైలాసగిరికి ఒంటరిగా నడచుకుంటూ వెళ్ళి వారికి సేవచేసి వారితోపాటు ధ్యానంచేసి మిక్కిలి శ్రమించేవారు. అదే సమయంలో సోదరి సుశీల స్వామీజీ కార్యాన్ని అమెరికాలో వ్యాప్తి చేశారు. డా॥ మర్రిచెన్నారెడ్డి గారు అక్కడకు కుటుంబ సమేతంగావెళ్ళి, నాలుగు రోజులువుండి నీటి వసతికి 40,000 రూపాయలు ఏర్పాటుచేసి వెళ్ళారు. తేది 21-1-1957న స్వామీజీ 6 ఏండ్ల తమ మౌన యజ్ఞం పూర్తిచేసు కొని మాతృఆశ్రమానికి తిరిగి వచ్చారు.

విశాఖపట్నంలో నేడు ప్రముఖ పర్యాటక కేంద్రమైన కైలాసగిరి మీదొక అత్యంత సుందర నిర్మాణం, సర్వమత ప్రార్ధన మందిరం, విశ్వశాంతి క్షేత్రం. శ్రీ స్వామి ఓంకార్ 1951-57 మధ్యకాలంలో ఆరేళ్ళు కైలాసగిరి మీద మౌనవ్రతంలో గడిపారు. ఆ కొండమీద యుద్ధకాలంలో నిర్మించిన కట్టడాలను యుద్ధానంతరం పడగొట్టాలని ప్రభుత్వం తలపెట్టింది. స్వామీజీ అడ్డుపడి ఆ కట్టడాలను వేలంలోకొని ఆ "యుద్ధస్థావరాన్ని శాంతి స్థావరంగా" మార్చాలని సంకల్పించారు. ఈ ప్రదేశం ప్రకృతిరమణీయతకు ప్రశాంతతకు నిలయం, నిర్మానుష్యమై నిశ్శబ్దత ఘనీభవించిన కొండ, ఉత్తరాన పర్వత పంక్తులు, తూర్పున గంభీరసాగరం. చుట్టూతా విశాలంగా పరుచుకున్న విశాఖ నగరంలో కైలాసగిరి మీద విశ్వశాంతి క్షేత్రము ప్రారంభోత్సవము జరిగినది.

✧ **తేది 21-1-2000 :** స్వామీజీ 106వ జన్మదినోత్సవము వాల్తేరు శాఖయందు జరుపబడినది. మాతాజీవారు, శ్రీ చిదానంద స్వామీజీవారు వాల్తేరు ఆశ్రమం చేరుకున్నారు. తేది 21-1-2000నాడు ఉ॥ 10గం॥లకు విశ్వశాంతి క్షేత్రము ప్రారంభించి, సా॥ 5గం॥లకు జన్మదిన ప్రత్యేక సభలో మాతాజీవారు, చిదానందస్వామి వారు, మాజీ మంత్రివర్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు, ఉడా అధ్యక్షులు శ్రీ కె.గంగిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ జె.యన్.వి. ప్రసాద్, పోలీస్ కమీషనర్ శ్రీ కె.దుర్గాప్రసాద్‌రావు మరియు మతాధిపతులు రెవరెండ్ ఫాదర్ జోసఫ్ అనిలోత్తమ్, శ్రీ మౌలానా సయ్యద్ మస్తాన్, శ్రీ పి.యస్.ఆనంద్‌సింగ్, విద్వాన్ శ్రీ దివాకర్ల రామమూర్తి తదితరులు హాజరై వారి దివ్యసందేశాలను, ప్రార్థనలను, ఆశీస్సులను అందించిరి. ఆశ్రమ పురాతన భక్తులు, స్వామీజీకి అత్యంత ప్రీతిపాత్రులైన అనేకమంది పాల్గొనిరి. కైలాసగిరికి ఈ విశ్వశాంతి క్షేత్రం ఒక మణిపూస. అచట స్వామీజీ జీవిత విశేషాలు తెలుపు చిత్రపటములు, వివిధ మత గ్రంథాలతోను, స్వామీజీ రచనలతోటి ఒక గ్రంథాలయము, ధ్యాన మందిరము ఏర్పాటు చేయబడెను.

✦ **తేది 14-8-2000 :** శ్రీ కంభంపాటి పార్వతీ కుమార్‌గారు అధ్యక్షులు, జగద్గురు పీఠం వారి ఆధ్వర్యంలో శ్రావణపూర్ణిమ ప్రవచనాలు, ధ్యానం, సుమారు 200మంది భక్తులు పాల్గొన్నారు. మాతాజీ వారు శ్రీ బి. ప్రసాదరావుగారు ఆశ్రమ సహకార్యదర్శి ఆర్.ఎస్. రాజుగారు కూడ పాల్గొనిరి.

✦ **తేది 13-9-2000 :** పౌర్ణమి ధ్యానం శ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్య శాస్త్రిగారి ఆధ్వర్యమున జరిగినది.

✦ **తేది 1-10-2001 :** ప్రజాపతి బ్రహ్మకుమారి ఈశ్వరీయ సంఘం వారిచే పౌర్ణమి ధ్యానం జరిగినది.

✦ **తేది 30-11-2001 :** రేకీ ధ్యానము జరిగినది.

✦ **తేది 1-12-2001 :** ప్రాణిక్ హీలింగ్ ధ్యానము జరిగినది.

✦ **తేది 28-3-2002 :** పౌర్ణమి ధ్యానంలో పతంజలి యోగకేంద్ర డైరెక్టర్ శ్రీ వేదభాస్కరం గారు పాల్గొనిరి.

✦ **తేది 24-6-2002 :** పూజ్యశ్రీశ్రీశ్రీ త్రిదండి రంగరామానుజ జీయర్‌స్వామి వారు పూర్ణిమ ధ్యానములో తమ మంగళాశాసనములు అందించిరి.

✦ **తేది 21-9-2002 :** పూజ్యశ్రీ స్వామి రామస్వరూపానంద సరస్వతి, శివానందాశ్రమం, ఋషికేష్ పౌర్ణమి ధ్యానం నిర్వహించారు. మరియు మాతృ ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించారు.

✦ **తేది 15-10-2005 :** విశాఖ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ వారిచే సామూహిక ధ్యానము నిర్వహించబడినది.

✦ **తేది 11-3-2009 :** పౌర్ణమి ధ్యానము శ్రీ యోగాచార్య తాతాజీ వారిచే నిర్వహింపబడినది.

ప్రాక్పశ్చిమ దేశాలలోని అన్ని మతాలవారికి ఈ ఆలయం ఓంకార స్వామివారి వీడ్కోలు కానుక, పర్యాటకులకు నేత్రపర్వమై, ముముక్షువులకు ధ్యానకేంద్రముగా భాసిల్లుతున్నది. శాంతి కాముకులైన అన్నిసాంప్రదాయ ములవారికి, మతములవారికి ఇది కేంద్రబిందువుగా వర్ధిల్లాలని మా ఆశ.

ఓం ఓం ఓం

## శ్రీ శాంతి ఆశ్రమశాఖ - కోటగిరి

తమిళనాడులోని నీలగిరికొండల్లో ఊటీకి 30 కి.మీ. దూరంలో నెలకొల్పబడింది ఈ కోటగిరి శాఖ. ఇచ్చటి మనోహరమైన ప్రకృతిసౌందర్యం అందరికీ సుపరిచితమే. అంతేగాక నీలగిరికొండలలో రోగనివారణ ప్రాణశక్తి అపారంగా నిండి ఉండడం వల్ల ఈ ప్రాంతం ప్రపంచలోనే అతిముఖ్యమైన ఆరోగ్యకేంద్రంగా గుర్తించబడింది. 1957లో 5ఎకరాల విస్తీర్ణం కల తేయాకు తోటల్లో ఈ శాఖను స్థాపించారు స్వామీజీ.

ఇంగ్లాండ్ సోదరి లులు విల్డింగ్, లలితాదేవి గారి అభ్యర్థనమీద స్వామీజీ కోటగిరి వెళ్ళారు. దారిలో చెన్నైలో శ్రీ స్వామి రాజేశ్వరానందవారు, బొబ్బిలి మహారాణిగారు, కోయంబత్తూరు ది స్పిరిచ్యువల్ హీలింగ్ సెంటరువారి ఆతిధ్యం పూర్తిచేసుకొని కోటగిరికి చేరారు. లలితాదేవిగారే మొదటి అధ్యక్షులుగా కోటగిరిశాఖ అభివృద్ధికి కృషిచేశారు. శ్రీ దాసపల్లి రాజా, రాణీ సాహేబాగార్లు అతి తక్కువ ధరకు తమ లక్ష్మీవిల్లాను ఆశ్రమానికి ఇచ్చారు.

“నీలగిరీస్ ఆరోగ్యవంతులకును, అనారోగ్యవంతులకును గూడ చాల ఆరోగ్యకరమైన ప్రదేశము కనుక కోటగిరి తూర్పుదేశము యొక్క కాలిఫోర్నియాగా భావింపబడుచున్నది.” అని శ్రీ స్వామీజీ తరచుగా చెప్పు చుండెడివారు.

తేది 14–5–1969 శ్రీ శాంతి ఉచిత వైద్యాలయం స్వామి రామతీర్థ వారిచే ప్రారంభించబడినది. 1970వ సం॥లో వి.వి.గిరిగారు ప్రార్థన హాలు ప్రారంభోత్సవం, (ఆశ్రమ అధ్యక్షులు సోదరి ఫిరోజాగాంధీ) స్వామీజీ సమక్షంలో జరిగినది. కోటగిరిలో నెలరోజులు అనుష్ఠాన వేదాంత ప్రశిక్షణా శిబిరాలు జరిగాయి. తేది 1–6–1975 శాంతి గణపతి గుడి స్వామీజీ సమక్షంలో శ్రీ పెదపావని రాణిగారిచే ప్రారంభించబడినది. అపుడు కోటగిరి ఆశ్రమ మేనేజరు శ్రీమార్కండేయులుగారు. తేది 18–6–1977 అనాధ బాలలకు ఒక గురుకులము శ్రీ తెన్నేటి విశ్వనాధంగారిచే ప్రారంభించ బడినది. ఈ సందర్భంగా అఖండ నామసంకీర్తనలో కోటగిరి భక్తులు పలువురు పాల్గొన్నారు.

1979వ సంవత్సరములో ఆశ్రమ కార్యదర్శిగా శ్రీ ఎ. గురుస్వామి గారిని, కోశాధికారిగా శ్రీ పి.ఎమ్. వాసుదేవన్ గారిని నియమించారు స్వామీజీ. శ్రీ జె.కె.కె. మూరిరాజ, కొమర్‌పాలయం, శ్రీ ఎక్‌నాథ్ ఈశ్వరన్, లిటిల్‌లామ్ప్ ఫేమ్, డా॥ ఎమ్. ఎస్.రావు, శ్రీ చిదంబరం పిళ్ళై, తుట్టప్పూలం ఎస్టేట్స్ మరియు శ్రీ బెల్లి గౌడర్, అరవేను టీ ప్లాన్‌టేషన్స్ & టీ ఫేక్టరీ, డా॥ బెల్లిరాజ్ మరియ శ్రీమతి లక్ష్మి మొ॥గు వారు ఆశ్రమభక్తులు నాడు ఎనలేని సేవ ఆశ్రమానికి చేసిరి.

పూజ్యశ్రీ స్వామి సదాశివానంద, కరూర్, 15 రోజులపాటు తమిళంలో ప్రవచనాలు చెప్పారు. పూజ్యశ్రీ స్వామి స్వరూపానంద (శివానంద శాంతివనం) ప్రతి సం॥ పెద్ద సంఖ్యలో భక్తులతోపాటు కోటగిరి వచ్చేవారు. స్వామి సహజానందవారు (పూజ్యశ్రీ చిన్మయానందులవారి శిష్యులు), వారానికి ఒకరోజు సుమారు 5 సంవత్సరములపాటు భగవద్గీత బోధించారు ఆశ్రమంలో. శ్రీ సుబ్రహ్మణ్య దీక్షితర్ చెంగల్పట్టు భాగవత సప్తాహం జరిపారు. విశ్వశాంతి విద్యాలయం ప్రారంభించడానికి ముందు నిధికోసం శ్రీ స్వామి కృపానంద వారియర్ భాగవత సప్తాహము చేశారు ఆశ్రమంలో. మరియు స్వామి సహజానందవారు చుట్టుప్రక్కల గ్రామాలంతా పాదయాత్ర చేశారు. ఆ నిధినంతా ఇద్దరు ఆశ్రమానికే ఇచ్చేశారు. పాఠశాల భూమి పూజ, పూజ్యశ్రీ స్వామి ఏకాత్మానంద, అధ్యక్షులు ఊటీ రామకృష్ణమఠం, వారు చేశారు.

తేది 10-5-1978 శ్రీ లోకోమల్ చెల్లారామ్ (ప్రసిద్ధ వర్తకులు, బొంబాయి) సతీ సమేతంగా కోటగిరిలో స్వామీజీని దర్శించారు. అంతకు ముందు నుండే ఆశ్రమానికి ఎంతో ఆర్థిక సహాయం చేస్తూ వున్నారు. వారి పేరుతో ఆశ్రమంలో అతిథిగృహం నిర్మించారు. పాఠశాల భవన నిర్మాణం చేశారు. స్వామీజీ ప్రయాణానికి సౌకర్యంగా వేను కొనిచ్చారు. నాటి నుండి నేటి వరకు ప్రతి సం॥ అత్యధిక మొత్తం, స్కాలర్‌షిప్‌లు, నిర్మాణాలకు వారు దానం చేస్తూనే వున్నారు. ఏ విధమైన కీర్తి ప్రతిష్టలు గుర్తింపు ఆశించకుండా గుప్త దానము చేయుట వీరి యొక్క విశేషత.

1980వ సం॥లో విశ్వశాంతి మెట్రిక్యులేషన్ విద్యాలయం, స్థానిక నీలగిరి వాసులైన బడుగుజాతి వారి యొక్క విద్యా, ఆధ్యాత్మిక వికాసం కోసం ప్రారంభించబడినది. పాఠశాల ప్రారంభం నుండి శ్రీ ఎ.గురుస్వామి గారు, శ్రీ సత్యనారాయణన్‌గారు, శ్రీమతి గురుదేవిగారు, శ్రీ రామకృష్ణన్ గారు, శ్రీ హెచ్.ఆర్.ఎమ్.భోజరాజ్ గారు ప్రస్తుతం శ్రీ పి. సాయిబాబా గారు కరస్పాండెంట్‌గా వున్నారు.

21–1–1999 స్వామీజీ జన్మదినం సందర్భంగా శ్రీ శారద విద్యాకన్యా గురుకులం, బండిశోల నుండి పూజ్యశ్రీ గురుప్రియానంద మాతాజీ; శ్రీహరిహరానంద స్వామి శివానంద శాంతివనం జగదల నుండి, కోటగిరి శాఖలో తమ దివ్యసందేశాన్ని ఇచ్చారు. ఈ రెండు ఆశ్రమాలూ నాటి నుండి నేటివరకు కోటగిరి ఆశ్రమంతో సత్సంబంధాలు కలిగివున్నాయి.

✣ కోటగిరి శాంతి కేంద్రము నుండి 2000 సం॥ నుండి నేటివరకు ఆధ్యాత్మిక జిజ్ఞాసుల కొరకు రెండు సాధనా శిబిరములు మే నెలలో నిర్విహించబడుచున్నవి.

✣ **తేది 15–6–2000 :** విశ్వశాంతి విద్యాలయానికి 8,9,10 తరగతులకు భవన నిర్మాణం మాతాజీ వారిచే ప్రారంభించబడినది. యోగ వేదాంత శిక్షణా తరగతులు బ్రహ్మశ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్యశర్మగారు, యోగరత్న శ్రీమతి కె.పద్మగారు, (మధురై) కలసి నిర్వహించారు.

✣ **తేది 13–10–2000 :** "పూజ్య మాతాజీ జన్మదినకప్". వాలీబాల్ టోర్నమెంట్ (రోలింగి ట్రోఫి) ప్రారంభించిరి.

✣ **తేది 16–2–2005 :** వి.యస్.వి.ఎమ్‌లో చెల్లారామ్ ట్రస్ట్ తరఫున నాలుగు పాఠశాల గదుల ప్రారంభోత్సవం శ్రీ డబ్ల్యు.పి. వసందాని గారిచే జరిగినది.

✣ వేసవి శిబిరాలు, స్వామిని వినమ్రానందవారు, శ్రీ జి.వి.యస్. సుబ్రహ్మణ్య శర్మగారిచే నిర్వహించుట ప్రారంభమైనది.

✣ **తేది 13–5–2005 :** అన్నపూర్ణక్షేత్రం ప్రారంభోత్సవం ముఖ్యదాత శ్రీ డి.ఎల్. శాస్త్రిగారు.

✦ **తేది 10-6-2005 :** ఓంకారస్వామి ఆరాధనకు పూజ్యశ్రీ కైవల్యానందస్వామి చిన్మయామిషన్ వారు రమణ ఉపదేశములను బోధించారు.

✦ **తేది 9-2-2007 :** వి.ఎస్.వి.ఎమ్. స్కూలు వార్షికోత్సవమునకు శ్రీ సౌందర పాండ్యన్, శాసనసభ సభ్యులు కూనూరు, ముఖ్య అతిధిగా వున్నారు.

✦ **2007 :** శ్రీ రమేష్ షినాయిగారు 2007 నుండి కోటగిరి ఆశ్రమ బాధ్యత స్వీకరించారు. సుమారు 2016 వరకు కోటగిరి ఆశ్రమశాఖకు తమ సేవలను అందించారు. ఆ తర్వాత కోటగిరి కేంద్రంలోనే దైవ సాయుజ్యం పొందారు.

✦ **తేది 30-1-2012 :** ది ఇంటర్‌నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ టెక్నాలజీ వారు నిర్వహించిన భారతదేశ స్థాయిలో కంప్యూటర్ విజ్ఞాన పోటీలలో వి.ఎస్.వి.ఎమ్.స్కూలు 9వ తరగతి విద్యార్థిని కుమారి కె.కె. హరిణి బంగారు పతకము సాధించినది.

✦ **2013 :** శ్రీ రంగా గౌడ్‌గారు, కోటగిరి శాంతిఆశ్రమ కమిటీ మెంబరు వీరు గత 50 సం॥ ఆశ్రమానికి సేవచేశారు. ఓంకారస్వామి శిష్యులు శ్రీ భాష్యంగారు, అరవన్‌గాడు, తమిళనాడు వాస్తవ్యులు విద్యాలయ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు.

✦ **తేది 22-5-2016 :** శ్రీ భీష్మాజీ (అన్‌బిన్‌కుడిల్, ఈరోడు,తమిళ నాడు) స్వామిని యోగేశ్వరీదేవి (హంసవిహార్ ఆశ్రమం, పైకరా నీలగిరి హిల్స్) శాంతి ఆశ్రమ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వచ్చి తమ దివ్య సందేశాన్ని ఇచ్చారు.

✦ **2015-2016 :** విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో కుమారి వి. రాధిక జిల్లా స్థాయిలో మొదటిస్థానము మరియు రాష్ట్రస్థాయిలో నాల్గవ స్థానము పొందిరి. కుమారి బి. మనస్విని జిల్లాస్థాయిలో మూడవ స్థానము పొందిరి.

✧ **తేది 1-6-2016 :** మాతాజీ వారి సమక్షంలో విద్యాసంవత్సరము ప్రారంభోత్సవంలో పూజ్యశ్రీ రాఘవేశానందవారు, అధ్యక్షులు, శ్రీరామకృష్ణ మఠం, ఊటీ ముఖ్య అతిధిగా వున్నారు.

1980 సం॥లో ప్రారంభించబడిన విశ్వశాంతి మెట్రిక్యులేషన్ విద్యాలయం, స్థానిక నీలగిరి వాసులైన బడుగుజాతి వారి యొక్క విద్యా, ఆధ్యాత్మిక వికాసం కోసం ప్రారంభించబడినది. ప్రస్తుతం 1500 మంది విద్యార్థినీ విద్యార్థులు అతి తక్కువ ఫీజులతో విద్యనభ్యసిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉచితవిద్య కూడ అందిస్తున్నారు. గత 6 సం॥లనుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సంపాదించుట ఈ పాఠశాల యొక్క విశేష కృషికి తార్కాణము.

అదేవిధంగా నేటి వరకు చెల్లారామ్ ట్రస్టుయొక్క సహకారం అమోఘ మైనది. చెల్లారామ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా కె.సి.ఇ.టి. స్కాలర్‌షిప్ ప్రతి సం॥విద్యార్థులు అందుకుంటున్నారు. మరియు 'మాతాజీ వారి జన్మదిన కప్' వాలీబాల్ టోర్నమెంట్ (రోలింగ్ ట్రోఫీ), టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర, జాతీయస్థాయిలో బంగారు, వెండి, బ్రాంజ్ పతకాలను గెలుచుకోవడం స్వామీజీ శాంతి ప్రార్థన విద్యార్థులచేత వ్రాయించడము, ఇంకా విద్యార్థుల యొక్క సర్వాంగ వికాసము కోసం కృషి జరుగుతోంది. శ్రీ పి. సాయిబాబా గారి కృషితో విద్యాలయము, ఆశ్రమము వడివడిగా అభివృద్ధిచెందుతోంది. తేది 12-2-2020 ప్రార్థనా మందిరము పునర్నిర్మింపబడినది. ఉత్తరాధి కారిణి స్వామిని వినమ్రానంద సరస్వతి వారు విఘ్నేశ్వరపూజ చేసి ప్రార్థన మందిరం పునః ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మే నెలలో పూర్తిగా రెండు సాధనా శిబిరములు ఆధ్యాత్మిక జిజ్ఞాసుల కొరకు నిర్వహించబడు చున్నవి. వైద్య సేవలో భాగంగా వైద్య శిబిరములు నడుపబడుచున్నవి.

ఓం ఓం ఓం

## శ్రీ శాంతి ఆశ్రమ శాఖ - కాకినాడ

కాకినాడలో శ్రీ దురిశేటి అప్పారావుగారు, వారి సోదరులు శ్రీ గోపాల రావు గారు ఆశ్రమమునకు చిరకాల భక్తులు. 1957 అక్టోబరు వారు నిర్మించిన భజన మందిర ప్రారంభోత్సవానికి స్వామీజీని, శ్రీ జ్ఞానానంద స్వామీజీని ఆహ్వానించిరి. అచట కార్యక్రమం పూర్తి అయిన తర్వాత స్వామీజీ తమ పరివారముతో శ్రీ పైడా శ్రీరామకృష్ణయ్యగారి, శ్రీ వి.ఎల్.ఎన్. మూర్తి గారి మరియు శ్రీ చిట్టూరి స్వామిగారి గృహాలలోను, శ్రీ ఉపాసనా బాబాగారి ఆశ్రమములోను సత్సంగము నెరపిరి.

1966 ఉగాది రోజున కాకినాడలో శాంతిఆశ్రమశాఖ ప్రారంభించ బడినది. (శ్రీ చిట్టూరి స్వామిగారు శ్రీమతి మాణిక్యాంబ గారి భవనములో) ప్రతిసం॥ ఎంతో ఉత్సాహంగా వార్షికోత్సవం జరుపుచూ స్వామీజీని ఆహ్వానించేవారు. శ్రీ సి.వి.ఎస్. సూర్యనారాయణగారు (ఎయిర్ కమాండర్, న్యూఢిల్లీ), వీరు కాకినాడలో చదువుకొనేటప్పుడే స్వామీజీని చూసి వున్నారు. ఇక్కడచెప్పే శాంతిమంత్రాలను ఎప్పుడూ వల్లె వేసుకుంటూ వుండేవారు. 1978 ఏప్రిల్, కాకినాడ శాఖకు స్థలాన్నిదానంచేశారు. తేది 5–4–1981 కాకినాడ అశోక్‌నగర్‌లో కమిటీఏర్పడి, కాకినాడ శాఖ కార్యక్రమాలు పై చిరునామాలో జరుగుట ప్రారంభం అయ్యెను. 2000 శరన్నవరాత్రులు పురాణ వాచస్పతి బ్రహ్మశ్రీ పులపర్తి నూకాలరావుగారిచే దేవీ భాగవతము ప్రవచనము జరిగినది. ప్రతిసంవత్సరము ఆధ్యాత్మిక అంశాలపైన ప్రవచనాలు నిరంతరాయంగా కొనసాగుతూ వున్నాయి. మాతాజీవారు, స్వామిని వినమ్రానంద వారు అనేక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించారు. తమ దివ్య సందేశాలను అందజేశారు.

ప్రస్తుతం యోగదా సత్సంగ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, రామచంద్ర మిషన్, పతంజలి యోగమండలి, సత్యసాయి జ్ఞానమండలి, స్వచ్ఛభారత్ యోగ మండలివాళ్ళు క్రమం తప్పకుండా ఉచిత యోగాతరగతులు ఆశ్రమ శాఖలో నడుపుచున్నారు. ఆశ్రమభక్తులు సీతారామ కళ్యాణోత్సవము, శరన్నవ రాత్రులు అనేక సంవత్సరాలుగా మిక్కిలి భక్తి శ్రద్ధలతో నడుపు చున్నారు. ప్రస్తుతం 2012వ సం॥ నుండి శ్రీ నల్లం సత్యనారాయణగారు ఈ శాఖ బాధ్యత వహిస్తున్నారు.

## శ్రీ శాంతి ఆశ్రమశాఖ – పిఠాపురం

తేది 2–2–1962న పిఠాపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలోను, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోను సభలు జరిగినవి. ఆలయంలో సభలో 2000వేల మంది హాజరైనారు. పాఠశాలలో ఆ పాఠశాల ప్రథమ ప్రధానోపాధ్యాయులైన శ్రీ కూచి నరసింహం పంతులు గారి ఛాయాచిత్రమునుచూస్తూ తన బాల్యంలో వారు నేర్పిన భగవద్గీత వలన తాను జీవితంలో అభివృద్ధి చెందానని, ఈ పాఠశాల కూడ ఇంత ఉన్నతిని పొందినదని స్వామీజీ తెలియజేశారు. డా. తనికెళ్ళ సత్యనారాయణ గారు ఆ సభకు అధ్యక్షత వహించగా, శ్రీ కేదారశెట్టి సుబ్బారాయుడుగారు ఆహ్వానం పలికిరి.తేది 31–1–1971లో కూడ శ్రీ సీతారామాంజనేయులు గారు శ్రీ ఎ.ఎస్.ఆర్.గారు కలసి స్వామీజీని ఆహ్వానించి బ్రహ్మాండమైన సభను విజయవంతము చేశారు.

తేది 14–2–1981 స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ సోమసుందరం గారిచే పిఠాపురం శాఖ ప్రారంభించబడినది. శ్రీమతి మలిశెట్టి శేషమ్మగారు భవన దాతలు. తేది 20–1–1994 స్వామి భూమానంద భారతి వారి అధ్యక్షతలో శాంతి సభ జరిగెను. 2002 ఆగస్టు పిఠాపురం శాఖ నూతన భవనం శ్రీ అచ్చిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీమతి త్రివేణి గార్లచే ప్రారంభించబడినది. శ్రీ శాంతిఆశ్రమశతాబ్ది ఉత్సవాలల్లో భాగంగా పూజ్య మాతాజీ వారు తమ భక్త పరివారంతో నవంబరు 2016న పిఠాపురం శాఖకు వెళ్ళారు. దంపతులు శ్రీ అచ్చిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు శ్రీమతి త్రివేణి గార్ల కృషిని కొనియాడిరి. శ్రీరామచంద్రా మిషన్‌వారు ఈ శాఖలో తమ తరగతులు నిర్వహిస్తున్నారు.

ఓం ఓం ఓం

# అధ్యాయం - 5

## Swamiji's English Hand writing



Desai Prime Minister

CONGRATULATION

(Truth alone triumphs finally in the long run)

Dear Narayan

You may feel that I am a stranger to you, but my Religion have no Strangers or outsiders for my LOVE [illegible]

I am one of them who believe that the world is my Home & its citizens are my Sisters & Brothers & to serve them is my Religion

Sri Jaya Prakash Narayan was [illegible] for [illegible] the mission of peace [illegible] [illegible] and giving us his Prayers & Blessings for our [illegible]

[illegible]

Here is a copy of my letter
to Shri Jaya Prakash Narayan.
In case he is in Delhi may I request
you kindly to send it to him with my
Greetings of Peace & Love

By the way Shri Jeevan Viswanathan
the gifted Pilot of Motherland is the
President of the Gandhi Ashram
the Mission of Peace
when you come to these parts
a Hearty welcome awaits you in our
Abode of Peace to spend a day
in real Peace & also to bless
my life-work of 60 years
from the deepest of all the artistic children
of God in all the world
May Mahatma Gandhi's Blessings
from be upon us all to give us
strength to follow in his Blessed
foot-prints

With my silent prayer for your
long life of Service, Health & Peace
for the Good of Motherland
as well as Humanity

With God's Richest Blessings
Ever Yours in the Lord
Guruji
Swami Omkar

# స్వామీజీ స్వదస్తూరి


THE PEACE CENTRE,
LAXMI VILLA
KOTAGIRI - Nilgiris.
24-5-73
7 AM
My dear K S R

[illegible] K S-R [illegible]

Music [illegible]

1 [illegible]

2 [illegible]

3 [illegible]

4 [illegible]

5 [illegible] Good Hope.

6 [illegible]

# Swamiji's Message in Kannada Language

ॐ

ಓಂಕಾರಂಚ ಪರಬ್ರಹ್ಮ
ಯಾವ ದೋಂಕಾರ ಸಂಬವಃ
ಅಕಾರೋಕಾರ ಮಾಕಾರಾ, ಏತೇಸಂಗೀತ ಸಂಭವಃ
ಅಕಾರೋ ವಿಷ್ಣು ರೂಪಂಚ
ಉಕಾರೋ ಬ್ರಹ್ಮ ರೂಪಕಂ
ಮಕಾರೋ ಭರ್ಗ ರೂಪಂಚ
ಸರ್ವಂ ಓಂಕಾರ ರೂಪಕಂ
ತ್ರಿವರ್ಗ ಫಲಧಾ ಸರ್ವೆ
ಧಾನಯುಗ್ನ ಜಪಾದಯಂ
ಕೇವಲಂ ಸಂಗೀಶ ವಿಜ್ಞಾನಂ
ಚತುರ್ವರ್ಗ ಫಲಪ್ರದಂ
ಹರೀಶಾದಿಸ್ತುತೇ ಧರ್ಮೋ
ಧನ ಕಾಮೋ ನೃಪಾಧಿತಃ
ನಿಶ್ಕಾಮಸ್ತ್ರದೆಃ ನುಷ್ಠಾನಾತ್
ಮೋಕ್ಷ ಮಾಮ್ನೋತಿ, ನಸಂಶಯಂ

---

ಶ್ರೀ ಶಾಂತಿ ಆಶ್ರಮ ಪೋಸ್ಟ್ : ಶಾಂತಿ ಆಶ್ರಮ
ವೈ. ಶಂಕವರಂ, ಈಸ್ಟ್ ಗೋದಾವರಿ
ಆಂಧ್ರಪ್ರದೇಶ – 533 446

ವಿವರ್ಸ್ ಕಾಲೋನಿ ಶ್ರೀ ಅಯ್ಯಪ್ಪ ಸೇವಾ ಸಮಾಜ
632 ವಿವರ್ಸ್ ಕಾಲೋನಿ ಬೆಂಗಳೂರು–560 083.

## ‘Meditation about our Omkar’ in Polish Language

# MEDYTACJA
# O
# SOBIE

## OMKAR

**Biblioteka Polsko-Indyjska**
BOMBAY
1 9 7 3

## A D V A I T A - B E Z D W Ó J N I A

Motto:
... I w każdej wołasz "Ja",
a prócz Ciebie nigdzie nic
nie ma i nic nie powstanie.
/Z.Krasiński: Syn Cieniów/

Przegnano Ciebie poza galaktyki,
Poza wszechświata widomego krąg,
Odgraniczono przestrzenią zawrotną
Od życia, śmierci, rozkoszy i mąk.

I pouczają, że jesteś "Osobą",
Żeś niedostępny, gdzieś jakoby król.
To kłam... Tu wewnątrz - to ja jestem Tobą.
Tyś mą radością i Tyżeś mój ból...

Cokolwiek czynię i Ty czynisz wespół,
Cokolwiek myślę - to li Twoja myśl.
Choć nieuchwytny, jesteś wszechobecny
Wszędzie i nigdzie, i kiedyś, i dziś.

W pyłku, w robaczku, w kwiatach blask Twój płonie.
W każdym Tyś jeden o milionach lic.
Jakże więc nie chcieć przebaczać, miłować,
Skoro prócz Ciebie nie ma nigdzie nic.

Oliwa - 12.III.1948. Roman Rostworowski

O m k a r
ur. 21.I.1885

## I S T O T A M E D Y T A C J I I J E J P R A K T Y K O W A N I E

O cichej godzinie północy, kiedy nikogo nie ma wokół mnie i tylko pióro usłużnie oczekuje dotknięcia ręką, głos wewnętrzny wzywa mnie do pisania o istocie prawdziwej medytacji - na pożytek innym moim Ja - braciom i siostrom, bliskim i dalekim, do których być może dotrze kiedyś to pismo.

Oto prawdy, krótko i prosto wyłożone, tak jak układają się o nich słowa w mej świadomości.

M e d y t a c j a w istocie swej jest wzniesieniem się do dziedziny Ponadświadomości. Jest ona stanem, w którym nasza zdolność poznawcza wydostaje się poza ograniczenie przez zmysły. Nie ma doznań wewnetrznych i postrzegania wewnętrznego innych jak tylko za pomocą nadzmysłów duchowych. Skończone nie może postrzegać ani pojmować Nieskonczonego.

## Swamiji’s Message in French Language



# EST CE QUE VOUS VOULEZ DIEU’I

**Swami Omkar**

Est ce que vous voulez DIEU reellemeni? Est ce que vous voulez DIEU seulement avec les levres ou, est ce quele voulez avec toute la force de votre esprit de votre coeur, et de votre ame ? Est ce que vous voulez DIEU avec chaque respiration ? Si c’est cela, votre vie est une benediction pour vous meme mais aussi pour le monde.

Les gens veulent DIEU, sans en payer le prix approprie pour le realiser : Il est triste de voir que le monde est rempli de gens qui ont de fortes envies d’avoir des choses sans en payer le prix adequat pour ces choses qu’ils ont voulus avoir.

“Meritez, nul besoin de desir”, est un vital et profond message pour tous les chercheurs aspirant a la Verite. Quelle est l’utilite d’avoir tant de desir, sans le meriter: Premierement meritez, soyez digne et vos voeux seront accomplis, meme sans votre desir. Comme une lecon pratique, gentillement allez une fois chez l’epicier ou au marche et demandez un paquet de riz ou une bouteille d’huile en disant “Je ne vais pas vous payer, mais donner moi la marchandise”. Qu’est ce que va vous repondre le marchand a votre deraisonable demande ? Il va penser que vous etes fou. Le cas est similair, avec la plupart de nos prieres et suppliques envers DIEU quand nous ne sommes pas pret d’en payer le prix.

# Swamiji's Instructions in Hindi Language

ॐ

## । आत्मसाक्षात्कार के लिए कुछ सूचनायें ।

### ।। श्री स्वामी ओमकार ।।

तुम जितना हो सके उतना सभी की भलाई करो। यथाशक्ति से पूरे दिल से सभी तरह की भलाई करो। तुम हर एक तरह की राहों से भलाई करो। हो सके तो सभी जगह करो। सारे समय करो। सभी लोगों की भलाई करो। जब तक और जहाँ तक हो सके भलाई करो। —जे. डब्ल्यू.

**शान्ति संदेश : प्रेम, सेवा और शान्ति का निवास है।**

**शान्तिसंदेश** – शान्ति आश्रम विश्व का सब से बड़ा पूजनीय मन्दिर है, जहाँ सब जाति के लोग बिना भेदभाव से मिलजुल कर अपनी बौद्धिक संस्कृति के अनुसार विश्वप्रार्थना कर सकते हैं और यात्रियों के लिए शान्ति पाने की श्रेष्ठ जगह है। लोग अलौकिक शान्ति ज्ञान के लिए ही यहाँ आते हैं।

### ।। ईश्वर-ज्ञान पाने के लिए अभ्यासात्मक सूचनायें ।।

१. रोज रात को सोकर सुबह तडके चार बजे ब्राह्म मुहूर्त में उठने की कोशिश करो। यह समय आत्मज्ञान के अभ्यास के लिए अति उत्तम है।

२. बिस्तर से उठते समय भगवान के चिन्तन के साथ ही उठो और उससे प्रार्थना करो की उसके स्वरूप में सब की सेवा करने के लिए जीता रहूँ।

३. शौचादि कार्य के बाद बहते हुये पानी में स्नान करना उचित होता है, उस समय भी सिर्फ ईश्वर को ही याद करें तो हृदय की पवित्रता ज्यादा होती है और हृदय साफ रहता है।

४. उगते सूर्य को रोजाना कमसे कम आधे घंटे तक ताकना चाहिये। प्रति दिन आठ गिलास साफ पानी पीना चाहिये। तांबे के बर्तन में रखा हुआ पानी अधिक उचित होता है। उस से पेट साफ रहेगा। तन्दुरुस्ती ही सच्ची दौलत है। आध्यात्मिक अभ्यास के लिये अच्छी तन्दुरुस्ती लाभदायक है और आवश्यक भी है।

# About Omkar Swamiji in Daily Tej Jan 22, 1985 Urdu News Paper (Regularly Published)

## سوامی رام تیرتھ کے دیہانت کے بعد ان کی تحریر پڑھ کر زندگی ان پر قربان کردی

## آتم بل سے مایوسی اور شکست کا مقابلہ، امریکہ جاکر ویدانت کا پرچار کرنے لگے

### آندھر پردیش چھوڑ کر ہمالیہ میں بھرمن، چھ برس تک سورگ آشرم میں تپ

### نیند اور بھوک تیاگ کر اوم اور سوہنگ کا جاپ - سوامی اونکاری کی سادھنا رنگ لائی

وشو وکھیات شانتی آشرم طوطا پلی ہلز کے بانی پوجیہ پاد شری اونکار سوامی کا جنم اوار جنوری دنیا بھر میں منایا جارہا ہے شانتی آشرم میں اس روز دنیا بھر سے شری اونکار سوامی کے شردھالو اور ششیہ شامل ہوں گے اور اس مہاپرشی کو شردھانجلی اور پشپانجلی ارپن کریں گے جن کے جیون پر پنجاب کے فقیر اور درویش سوامی رام تیرتھ کی گہری چھاپ پڑی اور اونکار سوامی ان کے جیون سے اس قدر پربھاوت ہوئے کہ انہوں نے اپنی زندگی کو سوامی رام تیرتھ کے سانچے میں ڈھال لیا اور بھارت بھر میں دوسرے سوامی رام تیرتھ کے نام سے مشہور ہوگئے، شانتی آشرم کے دروازے دنیا بھر کی سب قوموں، ملکوں، نسلوں، دھرموں، مذہبوں اور سب فرقوں کے لوگوں کے لئے کھلے ہیں اور پانچ شہرہ آفاق سچائیاں سب کو خوش آمدید کہتی ہیں "پربھو پریم ہیں پریم پربھو ہے" "سوانس کو شانتی سے سانس چھوڑو شانتی ہے" "مذہب اور زندگی الگ الگ نہیں ایک ہیں" "زندگی پربھو پریم میں گزارو اور دوسروں کی زندگی پربھو پریم میں جینا سکھاؤ" "سب پربھو ایک ہیں اسی ایک پربھو کی پوجا دنیا بھر میں الگ الگ ناموں اور طریقوں سے کی جاتی ہے"

#### ونکٹیشور یتیم ہوگیا

ان کے والدین سنتان ہین تھے اس لئے مندروں اور تیرتھوں پر پرارتھنا کرکے

سر پر امریکہ جانے کا بھوت سوار ہوگیا اور اس نے سکول میں پڑھنا بند کردیا۔ ان ہی دنوں ان کو سوامی تیرتھ کی سوانح حیات اور تعلیمات کے پڑھنے کا موقعہ ملا اور ان پر اس قدر گہرا اثر پڑا کہ انہوں نے سوامی رام تیرتھ جیسی زندگی کو اپنانے کا فیصلہ کرلیا لیکن امریکہ جانے کی دھن میں اس متبرک ارادہ پر عمل نہ کرسکے اور ایک مال کے جہاز پر بیٹھ کر امریکہ جا پہنچے لیکن ان کو نیو یارک میں ہی روک لیا گیا اور برطانیہ کے راستہ واپس ہندوستان بھیجدیا۔

#### واپس آنے کا حلف

نیو یارک کے سامنے ایلیس کے جزیرہ پر اخباری نامہ نگار انہیں ملنے کے لئے آئے۔ انہوں نے پوچھا کہ کیا آپ راجکمار ہیں۔ انہوں نے جواب دیا "جی ہاں۔ میں ایشور کے شاہی گھرانے سے تعلق رکھتا ہوں" یہ پوچھا گیا کہ امریکہ کس لئے آئے ہو۔ یہ بولے میں روشنی کا پیغمبر ہوں اور بنی نوع انسان کی بھلائی کے لئے آیا ہوں انہوں نے ابراہم لنکن کے لاثانی اور تاریخی الفاظ سامنے رکھے "میں نے ایشور سے پرارتھنا کی ہے کہ میں یہ کام کرکے رہوں گا" ونکٹیشور نے حلف اٹھایا کہ بھلائی کا کام کروں گا۔

ہندوستان آکر انہوں نے اپنے اہنکار کو مارنے کے لئے بڑی کٹھن تپسیا کی یہ راتوں کو ریلوے سٹیشن پر جاکر قلی بن کر لوگوں کے



دور افتادہ کونے میں ٹوٹی پھوٹی کٹیا تپ کرنے کے لئے مل گئی۔ جہاں بچھو اور دوسرے جانور رہتے تھے لیکن یہ تیاگ اور تپ کا آدرش جیون کا عہد کرکے آئے تھے دن رات سوہنگ اور اوم منتر کا جاپ کرتے رہتے تھے اور پھر ایک دن سورگ آشرم کے سامنے برہم پورہ

# About Omkar Swami in Finnish Language

Kirsti Taavitsainen

## SWAMI OMKAR

Keväällä 1980 olivat Tamil Nadun tasangot käymässä todella tulisiksi. Tapasin tuttavan, joka sanoi Shantiashramin Swami Omkarin olevan parhaillaan viettämässä kesää Nilgiris-vuorilla ja totesi, että hän oli yksi varteenotettavista Intian viisaista. Niinpä suunnistin sinivuorille.



Swami Omkar.

## శ్రీ శాంతి ఆశ్రమ ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | శాంతిప్రదాత శ్రీస్వామి ఓంకార్ ఆత్మకథ | 100/- |
| 2. | ఓంకార సద్బోధామృతము | 70/- |
| 3. | సోహం | 10/- |
| 4. | ఓం జపం | 10/- |
| 5. | మౌనపు ఘడియలు | 30/- |
| 6. | ప్రేమయే దైవము | 10/- |
| 7. | భగవత్సాక్షాత్కారము ఇప్పుడు ఇక్కడే | 10/- |
| 8. | శాంతిదళములు | 10/- |
| 9. | ఆధ్యాత్మిక మెరుపులు | 10/- |
| 10. | సత్సంగ సందేశములు | 30/- |
| 11. | ఓంకార సూక్తులు | 10/- |
| 12. | ఓంకార స్తోత్ర కదంబం | 10/- |
| 13. | శాంతి సూక్తులు | 10/- |
| 14. | శాంతిప్రార్థన; వ్యాఖ్య : స్వామిని వినమ్రానంద | 20/- |
| 15. | శ్రీ శాంతి స్తోత్రమాల | 30/- |
| 16. | స్వామి ఓంకార్ ఆత్మదర్శిని | 20/- |
| 17. | సందేశ తరంగిణి | 40/- |
| 18. | నా చెల్లి పునర్జన్మ | 10/- |
| 19. | నేను ఆంగ్లభాష ఎలా నేర్చుకొన్నాను | 20/- |
| 20. | శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి స్తోత్రము | 20/- |
| 21. | శాంతిదూత స్వామిఓంకార్ | 30/- |
| 22. | స్వామిఓంకార్ జీవిత విశేషాలు | 10/- |
| 23. | దమిషన్ ఆఫ్ పీస్–శ్రీశాంతిఆశ్రమం చరిత్ర (1917–2020) | 100/- |
| 24. | ధ్యానము | 30/- |
| 25. | పూజ్యశ్రీ జ్ఞానేశ్వరిమాతాజీవారి దివ్యసందేశములు దేశవిదేశీయపర్యటనలు | 50/- |
| 26. | ప్రార్థనలు–ధ్యానములు | 20/- |
| 27. | విశ్వప్రార్థన | 20/- |
| 28. | శ్రీశాంతిఆశ్రమం శతాబ్ది సంచిక | 120/- |
| 29. | నిత్యసందేశములు | 20/- |
| 30. | ఆంతర్యభావనలు | 20/- |
| 31. | శ్రీ ఓంకార బోధామృతం | 20/- |
| 32. | నాల్గుదశలలో ఉపదేశము | 10/- |
| 33. | శాంతిప్రార్థన–స్వామిఓంకార్ | 20/- |

**గమనిక : శ్రీశాంతిఆశ్రమ సాహిత్యం www.srisantiashram.org.in లో లభ్యమగును.**

# SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | | |
|---|---|---|
| 1. | Auto Biography of Swami Omkar (2 Volumes) | Rs.150/- |
| 2. | Life and Teachings of Swami Omkar | Rs.10/- |
| 3. | Soham | Rs.10/- |
| 4. | Cosmic Fast | Rs.20/- |
| 5. | Meditation | Rs.10/- |
| 6. | Om Japa | Rs.10/- |
| 7. | Control of Mind | Rs.30/- |
| 8. | Cosmic Flashes | Rs.10/- |
| 9. | In the Hours of Silence | Rs.30/- |
| 10. | The Soul of Omkar | Rs.10/- |
| 11. | How I learned English | Rs.10/- |
| 12. | Reincarnation of my Little Sister | Rs.10/- |
| 13. | God Realization Now and Here | Rs.10/- |
| 14. | Mystic Prayers and Poems | Rs.20/- |
| 15. | The Divine Voice of Omkar | Rs.40/- |
| 16. | Auto Biography of Omkar (Revised Edition) | Rs.100/- |
| 17. | Petals of Peace | Rs.20/- |
| 18. | The story of my life and work | Rs.10/- |
| 19. | Priceless legacy of Swami Omkar | Rs.10/- |
| 20. | The Four Initiations | Rs.10/- |
| 21. | Musings | Rs.20/- |
| 22. | Peace Prayer | Rs.20/- |

**NOTE : Ashram Literature is available in www.srisantiashram.org.in**



నర్సు-మదర్ మరియు - స్వామీజి



శ్రీ కక్కిరాల రామారావు
శ్రీమతి రత్నమ్మ



శ్రీ ఆనందరావు కుటుంబ సభ్యులతో స్వామి ఓంకార్



సోదరి సుశీలాదేవి - స్వామి ఓంకార్ రంగూన్ భక్తులతో..



కృష్ణాబాయి మాతాజీ
పప్పా రామ్‌దాస్‌జీ



స్వామి చిదానంద
స్వామిఓంకార్



స్వామి ఓంకార్
మళయాళ స్వామి



స్వామి శివానంద



స్వామి పరమహంస యోగానంద



స్వామి చిన్మయానంద



యోగాచార్య
డా॥ రాపర్తి రామారావు



భక్తులతో శ్రీ స్వామీజీ - సోదరి సుశీల



State of New York

Department of State
Albany

IT IS HEREBY CERTIFIED THAT THE
CERTIFICATE OF INCORPORATION
of
Swami Omkar Peace Foundation, Inc.




యూనివర్‌సల్ పీస్ ఇన్స్టిట్యూట్ (6-6-1937) భక్తుల సభలో
మదర్ మరియ - స్వామీజీ - సోదరి సుశీల



డా॥ దేశ్‌ముఖ్-శ్రీమతి దుర్గాబాయ్
స్వామీజీ



శ్రీ తెన్నేటి విశ్వనాథం
శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్



స్వామీజీ - శ్రీ వి.వి.గిరి



గవర్నర్ భీమ్‌సేన్ సచార్
స్వామీజీ



గవర్నర్ భీమ్‌సేన్ సచార్ ఆశ్రమరాక



మొదటి గురుకుల బాలికలు




శ్రీ ఐసర్ హాలండ్ భక్తుడు



కుమారి జ్ఞానేశ్వరి, శ్రీ సరస్వతిదేవి
కుమారి శాంతి



వీణావాయిద్యంతో బొబ్బిలిరాణి
శ్రీ సరస్వతిదేవి



ఎమ్. చెన్నారెడ్డి, శ్రీమతి సావిత్రి



ప్రభుదయాళ్ వర్మ-స్వామీజీ - బూంది (రాజస్థాన్)భక్తులతో



సీతాదేవి-సోదరి జ్ఞానేశ్వరి - సనకా రామారావు
రాజాజీ - శ్రీ తెన్నేటి విశ్వనాథం



శ్రీ కార్నీలియన్ రూటరు
FRiEDE సంపాదకుడు




విజయవాడ భక్తులతో
స్వామీజీ



విశ్వమత చిహ్నము వద్ద
కోటిబిల్వ పత్ర పూజ



క్రింద నుండి రాజాజీ, గెడ్డం సన్యాసిరావు, సనకారామారావు, స్వామిచిదానంద, మాతాజీ అద్దేపల్లి వివేకానందదేవి, గురుస్వామి, నేరెళ్ళ రఘునాథరావు, బెన్నయ్యదొర, ఆత్మారాం, స్వామిదేవానంద, అద్దేపల్లి నాగేశ్వరరావు



స్వామీజీ నివసించిన నిర్వాణ మందిరము



పిఠాపురం రాజకుమారుడు తమ్ము స్వామీజీ వెనుక



స్వామీజీ - స్వామి రామకృష్ణానంద - ఆర్.ఆర్. నాథమ్



శాంతి సభలలో భక్తులు





స్వామిని శారదా ప్రియానంద - స్వామీజీ భక్త పరివారంతో



హవాయ్ దేశస్థులు - చాలాకాలం ఆశ్రమములో నివసించినారు



స్వామీజీ - స్వామి బ్రహ్మానంద యు.ఎస్.ఎ.



మదర్ నారాయణి - స్వామి సహజానంద (సౌత్ ఆఫ్రికా)


స్వామి ఓంకార్ శతజయంతి ఉత్సవాలు


మాతా జ్ఞానేశ్వరి - స్వామి మాధవానంద





చింతలూరు భక్తులతో శ్రీ రాజాజీ - స్వామి చిదానంద



దేవానంద స్వామి-శివానందాశ్రమము




స్వామిని శారదా ప్రియానంద - చిదానంద స్వామి



శ్రీ త్రిదండి రంగరామానుజ జీయర్ స్వామివారు










స్వామిని వినమ్రానంద, శ్రీ సుబ్రహ్మణ్య శర్మ, స్వామి ఓంకారానంద,
స్వామి పద్మనాభానంద, శ్రీ ఆర్. నరసింహరాజు



సౌత్ ఆఫ్రికాలో మాతాజీవారు



వివేకానందదేవి - మాతాజీ - స్వామి సహజానంద



## వివిధ కార్యక్రమాలలో - మాతాజీవారు









మాతాజీ - స్వామి ముక్తానంద

# శ్రీ శాంతి ఆశ్రమ శత జయంతి ఉత్సవాలు








01/20/2016


స్వామి పద్మనాభానంద - మాతాజీ - బ్ర. సుహిత చైతన్య


స్వామి పద్మనాభానంద - స్వామి తత్త్వవిదానంద
స్వామి మేధానందపురి
21/01/2016




స్వామి స్మరణానంద






# పునర్ నిర్మిత శాంతి గుహ ప్రారంభోత్సవం





# మాతృ ఆశ్రమం- పునర్ నిర్మిత గోశాల






శ్రీ ఎమ్.ఎన్. ఆదిత్య-స్వామి పద్మనాభానంద-
శ్రీ కోలా సత్యనారాయణ - శ్రీ బి. శ్రీనివాస్ - శ్రీ పి. సాయిబాబా


SHOT ON REDMI 7
AI DUAL CAMERA


SHOT ON REDMI 7
AI DUAL CAMERA


SHOT ON REDMI 7
AI DUAL CAMERA


గోశాలలో గోపాలుడు
SHOT ON REDMI 7
AI DUAL CAMERA




శ్రీశాంతి ఆశ్రమ పాత మెయిన్ గేట్



సుశీలా మందిరము




విశ్వమత చిహ్నము



జ్ఞాన గుహ



మాతృ ఆశ్రమంలో ప్రింటింగ్ ప్రెస్



మాతృ ఆశ్రమంలో ప్రింటింగ్ ప్రెస్




సుశీలా శాంతి శకటము


పూజ్యశ్రీ ఓంకారస్వామి తపస్సు చేసినస్థలం




శాంతి పీఠం




**శ్రీ శాంతి ఎయిడెడ్**
**ప్రాథమిక పాఠశాల**








బాలుర వసతి గృహం


శాంతి స్తూపం



శ్రీ స్వామి విద్యాస్వరూపానందగిరి రాజాజీ సమాధివద్ద






మాతృ ఆశ్రమం- అన్నపూర్ణ సదన్






శ్రీ స్వామి రామతీర్థ శాంతి సంస్థ





## శ్రీ శాంతి ఆశ్రమం -విశాఖపట్నం శాఖ



స్వామి ఓంకార్ -సోదరి సుశీల - డా॥ ఎమ్.జి. కిని




డా॥ రమణి మరియు ఇతర వైద్యబృందం


THE MISSION OF PEACE
SRI SAMVHI ASHRAM
శ్రీ శాంతి ఆశ్రమం
SCHOOL FOR THE DE


ఓంకార్ మందిరం


శ్రీ సీతారామ మందిరము

శ్రీ అన్నపూర్ణ సదన్








బదిరుల పాఠశాల
OMKAR & LIONS EDUCATIONAL SOCIETY FOR THE DEAF


వృత్తి విద్య





ఆశ్రమ భక్తులతో స్వామిని వినమ్రానంద



శ్రీ సీతారాముల కళ్యాణం



స్వామిని వినమ్రానంద - శ్రీ యమ్. ఎన్.ఆదిత్య - మరియు భక్తులు



కైలాసగిరి పంచాయితి రాజ్ సభ్యులతో
స్వామీజీ-డా.ఎమ్. చెన్నారెడ్డి



డా॥ ఎమ్..చెన్నారెడ్డిగారి కుటుంబ సభ్యులతో స్వామీజి



# విశ్వ శాంతి క్షేత్రము - ప్రారంభోత్సవము









శ్రీ శాంతి ఆశ్రమం - కోటగిరి శాఖ



డా॥బెల్లిరాజు -గురుస్వామి- స్వామిఓంకార్-ఉప్పాడ స్వామి





శ్రీ బెల్లిగౌడర్ కుటుంబ సభ్యులతో సోదరి శాంతి-
స్వామీజీ - సోదరి జ్ఞానేశ్వరి



"సేలం" శ్రీ సంజీవి చెట్టియార్
కుటుంబ సభ్యులతో స్వామీజీ





శ్రీరామానందతీర్థ -శ్రీ వి.వి.గిరి -స్వామీజీ



శ్రీ లక్ష్మీ విల్లా



శ్రీ కంభంపాటి పార్వతికుమార్, శ్రీ పి.సాయిబాబా





శ్రీ వసందాని చెల్లారామ్ ట్రస్ట్



శ్రీ కంభంపాటి పార్వతికుమార్, శ్రీ పి.సాయిబాబా

# శ్రీ శాంతి ఆశ్రమం - కాకినాడ శాఖ











బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



డా॥ పి.టి.జి.వి. రంగాచార్యులు, శతావధాని

# శ్రీ శాంతి ఆశ్రమం-పిఠాపురం శాఖ








# గురుకులం - మాతృ ఆశ్రమం











